# ముందుమాట

1969 నుండి 2013 వరకు 44 సం॥లలో శివపరమాత్మ తెలియజేసిన మహావాక్యాల సారాంశం ఈ పుస్తకంలో పొందుపరచటం జరిగింది, మీరు బాగా చదువుకుని అర్థం చేసుకుని మస్తకంలో పొందుపరుచుకోండి. సుమారు 1100 సార్లు జ్యోతి స్వరూప పరమాత్మ శివుడు, పరంధామం నుండి గుల్జార్ దాదీ గారి శరీరంలోకి వచ్చి తెలియపరచిన అవ్యక్తమురళీలసారం. విస్తారంలో సారం దాగి ఉంటుంది. సారంలో శక్తి ఉంటుంది. ఏదైనా పండులో రసమే కదా శక్తి ! అదేవిధంగా శక్తిశాలి మురళీల రసమే ఈ పుస్తకం. 1100 అవ్యక్తవాణీలు పూర్తిగా చదవాలంటే చాలా సమయం పడుతుంది. తక్కువ సమయంలో ముఖ్య విషయాలను క్షుణ్ణంగా తెలుసుకునే వీలుగా బాబా మీకు అందిస్తున్న కానుక.


**శివపరమాత్మ జ్ఞాన యోగ మందిరం**
శ్రీరామ్ నగర్
**తాడేపల్లిగూడెం - 534 102**
ప॥గో॥జిల్లా
ఫోన్ : 94902 91992, 90320 66744


**గమనిక - ప్రశ్నలు నెంబరువారీగా ముందు పేజీల్లో ఉంటాయి వాటి జవాబులు ఆయా పేజీల్లో నెంబరువారీగా ఉంటాయి. ఏ నెంబరు ప్రశ్నకి ఆ నెంబరున ఉన్న వాక్యాలే జవాబు.**

Created by Universal Document Converter

# ప్రశ్నలు

## 1969

1. ఎవరికి యోగంలో గుహ్య రహస్యాలు అనుభవం అవుతాయి?
2. సేవలో అభిప్రాయ భేదాలు ఎప్పుడు వస్తాయి?
3. ప్రేతాత్మలు మనలో ప్రవేశించకూడదు అంటే ఏమి చేయాలి?
4. సేవా సఫలతకు కావలసిన గుణం ఏది?
5. ఇప్పుడు ఏ కోర్స్ నడుస్తుంది?
6. అన్నింటికంటే ముఖ్య శ్రీమతం ఏమిటి?
7. శ్రీకృష్ణునితో పాటు జన్మించాలంటే ఏమి చేయాలి?
8. ఇప్పుడు ఎలాంటి చదువు చెప్తున్నారు బాబా?
9. బాబాకు ఏ టోలీ అంటే ఇష్టం?
10. మాతలకు మాయ ఏ రూపంలో వస్తుంది?
11. బాబా పిల్లల్లో అందరికంటే భయంకరమైనవారు ఎవరు?
12. జ్ఞానంలో సంశయం వస్తే నష్టం ఏమిటి?
13. ఈర్ష్య పోవాలంటే ఏమి చేయాలి?
14. ప్రపంచం వారి నుండి నింద ఎందుకు వస్తుంది?
15. వారసులు ఎలా తయారవుతారు?
16. ఏది మురళీ కాదు?
17. సహనం ఎలా పెరుగుతుంది?

## 1970

18. ఏది అద్భుతం?
19. ఇప్పుడు ఏ గంట మ్రోగనున్నది? దాని ఫలితం ఏమిటి?
20. కర్మ పరిశీలన ఎలా ఉండాలి?



Created by Universal Document Converter

21. బాబాకి బలిహారం అయ్యే వారి క్యూ ఎప్పుడు ఉంటుంది?
22. ఇతరులను మన సమానంగా చేయకూడదు, ఎందువలన?
23. ఎవరు విశ్వమహారాజు అవుతారు?
24. ప్రేతాత్మ లేదా చెడు సంస్కారాలు యుద్ధం చేయకుండా ఉండాలంటే ఏమి చేయాలి?
25. మధువనం అనగానేమి?
26. పాస్‌విత్‌ఆనర్ అనగానేమి?
27. ఏది స్వచ్ఛతను సమాప్తి చేసేస్తుంది?

**1971**

28. జ్ఞానం ఎలా చెప్తే ఒక్క ఆత్మ అయినా బాబా బిడ్డ అవుతుంది?
29. బంధనాలు తొలగిపోవాలంటే ఏమి చేయాలి?
30. మహావీరులు ఎవరు?
31. సత్యం అని దేనిని అంటారు?
32. ధర్మాత్మలకు ధర్మశక్తిని నింపేది ఎవరు?
33. వారసులు ఎవరు?
34. సేవలో ఏ చింత ఉండకూడదు? ఏ తప్పు చేయకూడదు?
35. అవ్యక్తస్థితి రావాలంటే ఏ స్మృతి ఉండాలి?
36. అపకారికి ఉపకారి అంటే ఏమిటి?
37. సంగమయుగంలోనే పూజ్యనీయులుగా అవ్వటం ఎలా?
38. ఎవరైనా మనకి సమస్యగా అయితే వారు దోషియా? నిర్దోషియా?
39. ఆత్మకు శరీరం దేని ఆధారంగా లభిస్తుంది?
40. వృత్తి చంచలతను పోగొట్టుకునేది ఎలా?

**1972**

41. సత్యయుగంలో మీ కుటుంబంలోకి వచ్చేవారికి మీరు ఎలా సాక్షాత్కారం అవుతారు?



Created by Universal Document Converter

42. ప్రీతిబుద్ధి - విపరీతబుద్ధి ఆత్మల లక్షణాలు ఏవి?
43. ఏది గొప్ప త్యాగం?
44. సంగమయుగి ఖజానాలు ఏవి?
45. ఎవరికి బాబా ఆయుష్షు పెంచుతారు?
46. శిక్షలు ఎన్ని రకాలు? మాయ ఎంత నష్టం తీసుకువస్తుంది?
47. దేనిని వర్ణన చేయకూడదు?
48. దుర్గతి మాల అంటే ఏమిటి?
49. అద్భుతం అనగానేమి?
50. అవ్యక్తమిలనం ఎవరు చేసుకోగలరు?

## 1973

51. దు:ఖానికి ఒక కారణం చెప్పండి?
52. ప్రాప్తి దేని ఆధారంగా తయారవుతుంది?
53. భాగ్యానికి ఆధారం ఏమిటి?
54. ఎవరు ప్రజలుగా అవుతారు?
55. ఎవరు అష్టరత్నాల్లోకి వస్తారు?

## 1974

56. జీవితం ఎలా ఉండాలి? పురుషార్థం ఎలా ఉండాలి?
57. మహారథీలను మాయ ఏవిధంగా ఎదుర్కొంటుంది?
58. రాయల్ పురుషార్థి అని ఎవరిని అంటారు?
59. బాబా దినచర్య ఏవిధంగా ఉంటుంది?
60. మనం సృష్టిపైకి ఏ కారణాల వలన వచ్చాం?
61. పిల్లలు చేసే పొరపాట్లు ఏవి?
62. తనువు-మనస్సు-ధనాలను బాబా ఎందుకిచ్చారు?
63. ఎవరికి అంతిమం వరకు సహయోగాన్ని ఇస్తారు బాబా?



Created by Universal Document Converter

## 1975

**64.** రాజర్షి అనగానేమి?
**65.** పాపఖాతా మిగిలి ఉంది అనే దానికి పరిశీలన ఏమిటి?
**66.** ఎవరు అదృష్టవంతులు?
**67.** ఎలాంటి భట్టీలు పెట్టుకోవాలి?
**68.** విదేశాలలో సేవ ఎందుకు చేయాలి?
**69.** నలువైపుల అలజడులు ఎలా పెరిగిపోతాయి?
**70.** అంతిమ పరీక్ష ఎప్పుడు?
**71.** ఎవరు ఎప్పటికీ ప్రసిద్ధి అవ్వలేరు?
**72.** నాలుగు రకాల పరీక్షలు ఏవి? నాలుగు స్మృతులు ఏవి?
**73.** అన్నింటికంటే మహాపాపం ఏది?
**74.** బాబా ఎవరి మహిమ చేస్తారు?
**75.** సేవలో బేహద్ ప్లాన్ అంటే ఏమిటి?
**76.** సర్వస్వత్యాగి గుర్తులు ఏవి?
**77.** బాబాతో అలిగితే ఏమవుతుంది?
**78.** యోగం ఎందుకు కుదరదు?
**79.** తపస్సు ఎప్పుడు ఖండితం అయిపోతుంది? తపస్సుకి ఆధారం ఏమిటి?
**80.** అష్టరత్నాల్లోకి ఎవరు వస్తారు? 108 మాలలోకి ఎవరు వస్తారు?
**81.** తప్పు చేసి కప్పిపుచ్చుకుంటే ఏమి జరుగుతుంది?
**82.** ఏ విషంతో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి?

## 1976

**83.** బాబా యొక్క విశేష దృష్టి ఎవరిపై ఉంటుంది?
**84.** విల్‌పవర్ అంటే ఏమిటి?
**85.** ఏది లౌకికత? ఏది అలౌకికత?
**86.** ఎవరు రాజులు? ఎవరు ప్రజలు?



Created by Universal Document Converter

87. వాచా ద్వారా సేవ చేయలేకపోతే ఏమి చేయాలి?
88. మహారథీలు ఎవరు? గుఱ్ఱపు సవారీలు ఎవరు?
89. మీరు పవిత్రులా లేక భూతమా?
90. మనల్ని చూసి అందరూ ఏమనుకోవాలి?
91. మాతలు ఎంత గొప్పవారు?
92. ఇప్పుడే అనేవారు ఎక్కడ వస్తారు? ఎప్పుడో అనేవారు ఎక్కడ వస్తారు?
93. టీచర్‌లు ఏ పాపం నుండి రక్షణగా ఉండాలి?
94. దేవి అని ఎవరిని అంటారు?
95. రోగం అనే భోగానికి ఔషధం ఏమిటి?
96. సంపూర్ణ అహింస అనగానేమి?
97. ఏది జరిగినా మనం ఎలా ఉండాలి?
98. మహారథీ లక్షణాలు వివరింపుము?
99. పరివార సంబంధాలు ఎలా ఉండాలి?
100. సంగమయుగం విశేష యుగం ఎలా?
101. మల్లయుద్ధం అంటే ఏమిటి?

**1977**

102. ఏ బలి బాబా స్వీకరించరు?
103. యజ్ఞ సమాప్తి ఎవరి ద్వారా జరుగుతుంది?
104. ఎవరు బాబాతో సంబంధం జోడించలేరు?
105. అలౌకిక సౌభాగ్యం ఏది?
106. ఎవరితో స్నేహం చేయాలి?
107. అనాది సంగమయుగి నియమం ఏమిటి?
108. బాబాకి విడాకులు ఇవ్వటం అంటే ఏమిటి?
109. ఏ శిక్ష చాలా కఠినం?
110. ఎవరికి బాబా సంపూర్ణంగా బలిహారం అయిపోతారు?



Created by Universal Document Converter

111. కౌరవులు ఎవరు?
112. ప్రతీ కర్మ ఎంత జాగ్రత్తగా చేయాలి?
113. పందరెట్లు పాపం ఏది?
114. ఏ ఆధారం సదాకాలికం?

**1978**

115. మున్ముందు ఏ అద్భుతాలు జరుగుతాయి?
116. సేవలో సగం ఫలం ఎందుకు వస్తుంది?
117. వ్యర్థం ఏ ఖాతాలోకి జమ అవుతుంది?
118. పరోపకారి స్థితి వివరింపుము?

**1979**

119. జ్ఞానాన్ని అగౌరవపరచటం అంటే ఏమిటి?
120. సంగమయుగంలో బాబా యొక్క లెక్క ఏమిటి?
121. అంతిమంలో ఎవరి వద్ద క్యూ ఉంటుంది?
122. వికారాల పరివర్తనా రూపం వివరింపుము?

**1980**

123. స్వార్థం అంటే ఏమిటి? విశ్వకళ్యాణార్థం అంటే ఏమిటి?
124. బాబా పిల్లల్లో ఏ విషయంలో తేడా ఉంటుంది?
125. నదులకు పూజ ఎందుకు జరుగుతుంది?
126. ప్రవృత్తిలో ఉంటూ ఎలా ఉండాలి?
127. పవిత్రత ఎవరికి సహజం అనిపిస్తుంది?
128. ఏ దయ పనికిరాదు?



Created by Universal Document Converter

## 1981

129. 2వ లక్ష్మీనారాయణులకు మరియు 8వ లక్ష్మీనారాయణులకు గల తేడా ఏమిటి?
130. అందరినీ సంతుష్టం చేయాలంటే ఏ స్వరూపంలో ఉండాలి?
131. నిరాకారుడు సాకారంగా ఎవరికి అనుభవం అవుతారు?
132. పురుషార్థం ఎన్ని సం॥లు? ప్రాప్తి ఎన్ని సం॥లు?
133. ఆనంద ఊయలకి రెండు త్రాళ్ళు ఏవి?
134. ఏది మహానత?
135. పిల్లలు ఏ పొరపాటు చేస్తున్నారు?
136. ప్రకృతి ఆపదలు మనల్ని తాకకుండా ఉండాలంటే ఏమి చేయాలి?
137. తనువు, మనస్సు, ధనాలను సేవలో ఉపయోగించటం ద్వారా వచ్చే ప్రాప్తి ఏమిటి?
138. బాబాకి సుపుత్రులు ఎవరు? సత్యమైన గోపగోపికలు ఎవరు?
139. ఇతరుల భాగ్య సంపాదనను స్వయం తినేసేవారు ఏ నెంబర్?
140. వైద్యుల గురించి – రోగాల గురించి బాబా ఏం చెప్పారు?

## 1982

141. పంచవికారాల సూక్ష్మ రూపం వివరింపుము?
142. సేవ కోసం ధనాన్ని ఎందుకు ఉపయోగించాలి?
143. బాబా టచింగ్‌ని ఎలా తెలుసుకోగలం?
144. జ్ఞానం నుండి కొందరు వెళ్ళిపోవడానికి కారణం ఏమిటి?
145. ఆత్మలను అంచనా వేసేది ఎలా?
146. ధర్మశక్తి అనగానేమి?
147. దాసి ఆత్మల లక్షణాలు వివరింపుము?



Created by Universal Document Converter

## 1983

148. అనారోగ్య సమయంలో ఏమనుకోవాలి?
149. బాబా పిల్లల మధ్య గొడవలు ఎందుకు వస్తున్నాయి?
150. వి.ఐ.పిల ద్వారా ఎటువంటి సేవ జరుగుతుంది?
151. సెంటర్‌కి సెంటర్‌కి ఎంత దూరం ఉండాలి?
152. బంగారు సంకెళ్ళు అంటే ఏమిటి?
153. ఏది మహా మహా పాపం?
154. ఏది గొప్ప పుణ్యం?
155. సేవ ఎందుకు చేయాలి?
156. ఇప్పుడు ప్రపంచానికి ఏమి తెలియజేయాలి?
157. మురళీ గురించి బాబా ఏమి చెప్పారు?

## 1984

158. ఏది విఘ్నాలకు మూలం?
159. పవిత్రతాశక్తి ఎంత గొప్పది? ఎంత లోతైనది?
160. సత్యయుగి మహల్ కంటే గొప్పది ఏది?
161. సర్వ ధర్మాత్మలకి పూర్వీకులు ఎవరు?
162. వేలమంది అకాలంగా ఎందుకు చనిపోతున్నారు?

## 1985

163. సత్యయుగంలో దుర్ఘటనలు ఎందుకు జరగవు?
164. ఎక్కువ ధనం వస్తే నష్టం ఏమిటి?
165. సాక్షాత్కారాలు ఎప్పుడు జరుగుతాయి?
166. సేవ చేస్తూ ఏ జాగ్రత్త వహించాలి?



Created by Universal Document Converter

## 1986

167. బాబాకి నచ్చునిది ఏది?
168. రాయల్ బికారి స్థితి అనగానేమి?
169. బహుమతి ఎలా ఇవ్వాలి?
170. బ్రహ్మాబాబా అంతిమంలో ఏ స్థితిలో ఉండేవారు?
171. ఏ రెండు జ్ఞానాలు ప్రతీ ఒక్కరికీ అవసరం?

## 1987

172. సంపూర్ణ పవిత్రత అనగానేమి?
173. సేవలో స్వచ్ఛత అనగానేమి?
174. జ్ఞానధనం ఎంత గొప్పది?
175. ఆత్మహత్య అంటే ఏమిటి?
176. మున్ముందు క్రొత్త క్రొత్త రోగాలు వస్తాయి, ఎందువలన?
177. సిద్ధులు చూపించే బాబాలు, మాతాజీలకు ఆ శక్తి ఎలా వచ్చింది?
178. జ్ఞానం విషయంలో ఎవరైనా వాదిస్తుంటే ఏమి చేయాలి?
179. నెంబర్ దేని ఆధారంగా తయారవుతుంది?
180. అన్నీ తెలిసి ఉండి కూడా బాబా భోళానాథునిగా ఎందుకు ఉంటారు?

## 1988

181. కర్మతో చెప్పే ఉపన్యాసం ఏది?
182. సహనశీలత అనగానేమి?
183. సేవలో మాయ ఎందుకు వస్తుంది?
184. భోజనం స్మృతిలో తినకపోతే నష్టం ఏమిటి?
185. సేవ బాబాది అయినప్పుడు మనం ఎందుకు చేయాలి?
186. ప్రపంచం ఎప్పుడు అంతం అయిపోతుంది?



Created by Universal Document Converter

187. అందరి నోటి నుండి ఏ మాట రావాలి?
188. ఉపన్యాసంలో ఏమి చెప్పాలి?
189. బ్రాహ్మణాత్మలు సాధారణ కర్మలు చేయకూడదు, ఎందువలన?
190. ఎవరికి బాబా నుండి ప్రేరణ వస్తుంది?
191. ఎవరంటే బాబాకి చాలా ఇష్టం?
192. మనసాసేవకి విఘ్నం ఏమిటి?
193. టీచర్‌కి విలువ దేని ఆధారంగా ఉంటుంది?
194. సంగమయుగంలో మనకి ఏ అవకాశం ఉంది?
195. అంతిమంలో మన స్థితి ఎలా ఉండాలి?
196. నెంబర్‌వన్ ప్రజలు ఎవరు?

**1990**

197. తనువు మనస్సుల స్వచ్ఛత అంటే ఏమిటి?
198. ఎవరి భండారా సదా నిండుగా ఉంటుంది?
199. తప్పొప్పులు మనకి అర్థం కాకపోతే ఏమి చేయాలి?
200. వ్యర్థం ఎన్ని రకాలు?
201. మన జీవన విధానం సేవావిధానం ఎలా ఉండాలి?
202. సేవ ఎన్ని రకాలు?

**1991**

203. పుణ్యాత్మ లక్షణాలు ఏవి?
204. మన అన్ని అవసరాలు ఎప్పుడు పూర్తవుతాయి?
205. సంతృప్తిగా ఉండేవారు ఎలా ఉంటారు?
206. నిజాయితీగా ఉండేవారు ఎలా ఉంటారు?

**1992**

207. అసత్యం గెలిచి సత్యం ఓడిపోతే ఏమనుకోవాలి?



Created by Universal Document Converter

208. జ్ఞానం నుండి వెళ్ళిపోయిన వారి గురించి బాబా ఏమనుకుంటారు?
209. మున్ముందు బాబా ఎవరిని మాత్రమే కలుసుకుంటారు?
210. ఎవరి గురించి అయినా చెడుగా అందరికీ చెప్తే ఏ గతి ప్రాప్తిస్తుంది?

## 1993

211. రాజు ఎవరు, బికారి ఎవరు?
212. జ్ఞాన స్వరూపం అంటే ఏమిటి?
213. యోగప్రయోగం వేటిపై చేయాలి?
214. ప్రతీచోట ఏ మూడు పెరిగిపోతున్నాయి?
215. బాబాతో సగం స్నేహం ఉందని ఎలా తెలుస్తుంది?
216. బాబా నిరాకారుడు కనుక సాకారంలో ఎవరైనా తోడు కావాలా? వద్దా?
217. వ్రతం అనగానేమి? ఏ వ్రతం తీసుకోవాలి?
218. బాబా సమానంగా అవ్వటంలో విఘ్నం వేసేది ఏది?
219. మారటం అనే పదానికి ఆధ్యాత్మిక అర్థం ఏమిటి?

## 1994

220. స్థితి శక్తివంతంగా చేసుకునేటందుకు ఏ అభ్యాసం అవసరం?
221. కర్మ ఎప్పుడు శ్రేష్టంగా అవుతుంది?
222. యదార్థ వైరాగ్య వృత్తి అంటే ఏమిటి?
223. ధృడత ఎంత గొప్పది?
224. శివలింగానికి కిరీటం పెట్టినట్లు చూపిస్తారు ఎందుకు?
225. వ్యర్థ సంకల్పాల క్యూని పెంచే ప్రశ్నలు ఏవి?
226. శివరాత్రిని సూక్ష్మ పద్ధతిలో జరుపుకోవటం ఎలా?
227. మనలో దివ్యత ఎప్పుడు ఇతరులకు అనుభవం అవుతుంది?
228. బలహీన సంకల్పాల వలన ఎంత నష్టం?
229. బాబాపై స్నేహం కోసం తలతీసి ఇవ్వాలా?



Created by Universal Document Converter

## 1995

230. ఎవరిని అనుసరించకూడదు?

231. చేసినా పేరు లేదు అప్పుడు ఏమనుకోవాలి?

232. ఎక్కువమందిని పడవేసేది ఏది?

234. కుటుంబంలో వారిని జ్ఞానంలోకి తీసుకురావాలంటే ఏమి చేయాలి?

235. సేవకి అడిగి అవకాశం తీసుకోవచ్చా?

236. పరివారం యొక్క స్నేహం ఆధారంగా జ్ఞానంలో ఉన్నవారు ఏ నెంబర్?

237. బాబా పిల్లలకు లోభం సూక్ష్మ రూపంలో ఎలా వస్తుంది?

238. టీచర్స్ సహయోగం విషయంలో ఏది బాగా గుర్తుంచుకోవాలి?

239. ఎన్ని ఉపన్యాసాలు చెప్తే అంత గొప్ప పదవి లభిస్తుందా?

240. యదార్థ నిశ్చయం అంటే ఏమిటి?

241. బాబా పిల్లల మధ్య గొడవలు, ఇది ఏ స్థితి?

242. అనారోగ్యానికి మందు వేసుకునేటప్పుడు ఏ స్మృతిలో ఉండాలి?

243. ధనం సాధనాలు అన్నీ ఉన్నా కానీ మన జీవన విధానం ఎలా ఉండాలి?

## 1996

244. కలలో కూడా అనుకోని విషయాలు జీవితంలో జరుగుతాయి, ఎందువలన?

245. సదాకాలికంగా సత్యంగా సేవ చేయాలంటే ఏ శక్తి బాగా అవసరం?

## 1997

246. స్వర్గ వారసత్వం కొంచెమైనా పొందాలంటే ఏ విషయం గ్రహించాలి?

247. ఉద్యోగం చేస్తూ బాబాకి సమర్పణ అవ్వటం ఎలా?

248. కోపం యొక్క సూక్ష్మ రూపం చెప్పండి?

259. బాబా పిల్లలు మాయతో ఎలా మోసపోతున్నారు?

250. ఏ సేవ ద్వారా వాయుమండలం శుద్ధి అవుతుంది?



Created by Universal Document Converter

251. మనలో ఒకప్పుడు లేని కొత్త చెడు సంస్కారాలు బయటకి వస్తుంటే ఏం చేయాలి?

252. మన దగ్గర ఉన్నవి బాబాకి ఎందుకు ఇవ్వాలి?

## 1998

253. గీతాపాఠశాల నడిపించే కుటుంబీకులు ఏ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి?

254. ఏ రెండు మౌనాలు పాటించాలి?

255. ప్రపంచంలో అందరికీ ప్రియమవ్వాలంటే ఏమి చేయాలి?

256. ఎప్పుడు సహయోగం చేస్తే కోటానుకోట్ల భాగ్యం వస్తుంది?

257. పురుషార్థానికి ప్రాలబ్దం ఏమిటి?

258. టీచర్స్ ఏ విషయంలో ఎవరెడీగా ఉండాలి?

259. మణులు ఉన్నా కానీ మాల ఎందుకు తయారుకావటం లేదు?

## 1999

260. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న భ్రష్టమైన పనులు ఎప్పుడు ఆగుతాయి?

261. ఆఫీసులో ఉద్యోగం చేసేవారందరు ఏ సాధన తప్పక చేయాలి?

## 2000

262. తప్పు చేసి బాబాకి చెప్పకుండా దాచితే ఏమవుతుంది?

263. జన్మజన్మలు బ్రహ్మాబాబాతో పాటు జన్మించాలంటే ఏమి చేయాలి?

264. ఈరోజు సేవకి ఏదైనా ఇచ్చాం, రేపే వినాశనం అయిపోయింది, అప్పుడు అది జమ అయ్యిందా? లేదా?

## 2001

265. ఏది పెద్ద భూతం?



Created by Universal Document Converter

266. మనలో ఉన్న విశేషతను ఏవిధంగా భావించాలి?
267. అలజడుల సమయంలో రక్షించబడాలంటే ఏమి చేయాలి?
268. ఎవరైనా మనకి దు:ఖం ఇస్తే మనం ఏమి చేయాలి?
269. ఏది ఉన్నతమైన సేవ?
270. మాతలు ఏ విషయంలో గొప్పవారు?

**2002**

271. బ్రహ్మాబాబా పిల్లలతో చెప్పకుండానే ఎందుకు వెళ్ళిపోయారు?
272. యదార్ధ సేవ అని దేనిని అంటారు?
273. తీవ్ర వేగవంతమైన సేవ ఏది?
274. పురుషార్ధంలో సంపాదించుకున్న మార్కులు ఎప్పుదు కట్ అయిపోతాయి?
275. ఏ భావనల వలన పుణ్యం వస్తుంది?
276. నియమం ఎలా చెప్పాలి?
277. రోగాన్ని ఏవిధంగా భావించాలి?
278. దేని ఆధారంగా సత్యయుగంలో రాజ్య సింహాసనం లభిస్తుంది?
279. బాబా పిల్లలు ఉద్యోగం చేయవచ్చా?
280. జ్ఞానం అంటే ఏమిటి? మాతల విశేషత ఏమిటి?

**2003**

281. సేవ ఎందుకు చేయాలి?
282. సేవలో వేటిని కోరుకోకూడదు?
283. కామంతో పాటు వేటిని వదలాలి?
284. ఏది గొప్ప పుణ్యం?
285. వర్తకులు సేవ ఎలా చేయాలి?
286. పవిత్రత విషయంలో బాబా ఎంత కఠినంగా ఉంటారు?
287. అనుభూతి శక్తి ఎంత గొప్పది?



Created by Universal Document Converter

## 2004

288. పరులకు సంబంధించి ఏ మూడు వదలాలి? ఏ ఒక్కటి ధారణ చేయాలి?
289. ప్రపంచం బాగుపడాలంటే ఏమి చేయాలి?
290. 16108 మాలలోకి ఎవరు వస్తారు?

## 2005

291. ఎవరు మనకి సహయోగం ఇచ్చినా మనం ఏమి జ్ఞాపకం ఉంచుకోవాలి?
292. ఉపన్యాసం చెప్పలేకపోయినా ఏది చేస్తే చాలు?

## 2006

293. బ్రహ్మాకుమారీల గురించి ప్రజలు ఏమంటున్నారు మరియు ఏమనుకోవాలి?
294. బాబా యొక్క సద్గురువు రూపం ఏవిధంగా ఉంటుంది?

## 2007

295. బాబా ఏ టి.వి. చూస్తూ ఉంటారు?
296. కొద్దిమంది పిల్లలు మహారథీల విషయంలో ఏ పొరపాటు చేస్తున్నారు?
297. ప్రతీ ఆత్మను ఏవిధంగా చూడాలి?

## 2008

298. స్థూలంగా లేదా సూక్ష్మంగా అలసిపోతే ఏమి చేయాలి?
299. ఏ మూడు మాటలు సదా బుద్ధిలో ఉంచుకోవాలి?
300. ఎవరినైనా మార్చాలంటే కోపం అవసరమా?

## 2009

301. అడ్వాన్స్‌పార్టీ వారు ఏ టైంలో సేవ చేస్తారు?
302. నిద్రించే ముందు ఏమి చేయాలి?



Created by Universal Document Converter

**303.** సమయప్రమాణంగా బాబా యొక్క శుభ ఆశ ఏది?

**304.** ఏ మూడు నిశ్చయాలు అవసరం?

**2010**

**305.** ప్రతీరోజు ఏ రోజు?

**306.** పడిపోయినవారిని లేవనెత్తటం అంటే ఏమిటి?

**307.** రోజంతా బావుండాలంటే ఏమి చేయాలి?

**2011**

**308.** బ్రహ్మాబాబాకి మురళీపై ఎంత ప్రేమ?

**309.** యజ్ఞసేవ యొక్క గొప్పతనం వివరింపుము?

**2012**

**310.** అమృతవేళ ఏ స్థితి కావాలి?

**2013**

**311.** బాబా నుండి విశేష ఆశీర్వాదాలు ఎప్పుడు వస్తాయి?

**312.** నా బాబా అని మనస్సుతో అంటే ఏమి జరుగుతుంది?



Created by Universal Document Converter

# జవాబులు

## ---1969---

**02-02-1969**

1 ఎవరైతే రోజంతటిలో అవ్యక్త స్థితి అంతర్ముఖి స్థితిలో ఉంటారో వారే అమృతవేళ శివబాబాతో కలయిక జరుపుకుంటారు మరియు గుహ్యమైన గోపనీయమైన రహస్యాలు బుద్ధి ద్వారా అనుభవం చేసుకుంటారు.

2 సర్వీస్ చేసేటప్పుడు బుద్ధి యొక్క అభిమానం వస్తే అనగా, స్వ మతం యొక్క అభిమానం వస్తే అభిప్రాయ బేధాల్లోకి వెళ్ళిపోతారు. సర్వీస్ కొరకు ఏ సాకు చెప్పకూడదు, వాడిపోకూడదు, ఇతరుల చేత చెప్పించుకోకూడదు. ఇతరుల ద్వారా ప్రేరణ పొందితే సగభాగం యొక్క భాగ్యం ప్రేరణ ఇచ్చిన వారికి జమ అయిపోతుంది. మీకు మీరే మురళి ద్వారా ప్రేరణ పొంది సేవ చేస్తే పూర్తి భాగ్యం పొందుతారు.

**18-05-1969**

3 బ్రాహ్మణాత్మల శరీరంలో ఒకేసారి రెండు మూడు ప్రేతాత్మలు ప్రవేశించవచ్చు. అలా ప్రవేశించకుండా ఉండాలంటే బీజరూపీ యోగం ఉండాలి.

**18-06-1969**

4 సేవలో సఫలత రావాలంటే ముఖ్యంగా ధారణ చేయవలసిన గుణం - నమ్రత. నమ్రత అనగా నిమిత్తంగా భావించడం. ఎవరు ఏ విషయంలో స్వతంత్రంగా ఉన్నారో అనగా తనువు, మనస్సు, ధనం - దాని ద్వారా సేవ చేస్తే సఫలత ఎక్కువ వస్తుంది.

**19-06-1969**

5 ఇప్పుడు కోర్సు పూర్తయ్యింది, రివైజ్ కోర్సు చెబుతున్నారు. రివైజ్ కోర్సు చెప్పేటప్పుడు బాబా వెంట ఉండరు. కానీ ఇచ్చిన హోమ్‌వర్క్ ఎంతవరకు పూర్తి చేస్తున్నారో పరిశీలన చేస్తూ ఉంటారు.

6 ముఖ్య శ్రీమతం - రోజంతటిలో ఎక్కువలో ఎక్కువ శివబాబా స్మృతిలో ఉండాలి. దీని అధారంగా పవిత్రతా శక్తి, దైవీ గుణాలు, సేవలో సఫలత లభిస్తాయి.

7 మొదటి జన్మలో శ్రీకృష్ణునితో పాటు పరివారంలోకి రావాలనినా లేదా స్నేహితునిగా, స్నేహితురాలుగా రావాలంటే యజ్ఞం యొక్క భాధ్యత తనదిగా భావించి యజ్ఞకార్యం చేయాలి.

**26-06-1969**

8 ఏ తనువు ద్వారా చదివించే పాత్ర పూర్తయ్యిందో ఆ చదువు యొక్క కోర్సు అప్పటితో పూర్తయిపోయింది. ఇప్పుడు అశరీరిగా అయ్యే చదువు చెప్పబడుతుంది.

**27-06-1969**

9 బాబాకు బెగ్గర్ టోలీ ఇష్టం.

**18-09-1969**

10 మాతలకు ముఖ్యంగా సంబంధీకులపై మోహం ఉంటుంది. ఆ మోహం అంతిమ పరీక్షలో ఫెయిల్ చేస్తుంది. మోహం అనేది బాబా స్మృతియాత్రతో సమాప్తి అయిపోతుంది.



Created by Universal Document Converter

**28-09-1969**

11 దైవీ పరివారంలో అందరికంటే భయంకరమైనవారు - లోపల ఒక భావం ఉంచుకుని, పైకి వేరొక భావనతో మాట్లాడేవారు. స్వచ్ఛత ఉన్నవారు ఏది ఆలోచిస్తారో అదే మాట్లాడతారు.

12 సంగమయుగంలో ఏ కర్మ చేసినా ఇతరుల సేవకు నిమిత్తం అవ్వాలి. బాబా చెప్పిన విషయాల్లో సంశయం రాకూడదు. సంశయం వస్తే బలహీనం అయిపోతారు.

**20-10-1969**

13 ప్రతీ ఒక్కరిలో గుణాలను చూస్తే ఈర్ష్య సమాప్తి అయిపోతుంది.

**28-11-1969**

14 కేవలం ప్రపంచ విషయాలతో అతీతం అవ్వకూడదు. మొదట మీ శరీర కర్మేంద్రియాల రసన నుండి అతీతం అవ్వాలి. అప్పుడు ప్రభువుకు, ప్రపంచానికి ప్రియం అవుతారు.

**20-12-1969**

15 మృత్యువు ద్వారా శివబాబాను ప్రత్యక్షం చేసే ఆత్మ ముందు నుండి ఎక్కువ అశరీరి అభ్యాసంలో ఉంటుంది. వాణీ ద్వారా ప్రజలు తయారవుతారు. ఈశ్వరీయ స్నేహం శక్తుల ద్వారా వారసులు తయారవుతారు. ఏదైనా సమస్యను ఎదుర్కోవటంలో ఎంత సమయం పట్టిందో దానిని అనుసారంగా కూడా మార్కులు లభిస్తాయి.

**21-01-1969**

16 సందేశీయులు సందేశం ద్వారా తీసుకువచ్చేది మురళీ కాదు. అందులో అద్భుతం ఉండదు.

**25-01-1969**

17 ఎప్పటి వరకు శరీరంతో కర్మలఖాతా పూర్తి అవ్వదో అప్పటివరకు ఆత్మ శరీరాన్ని వదలదు. యోగం ద్వారా అయినా లేక అనుభవించి అయినా (భోగం ద్వారా అయినా) ఖాతాను తప్పకుండా పూర్తి చేసుకోవాలి. శ్వాసశ్వాసలో స్మృతి ఉంటే సహనశక్తి సహజంగా వచ్చేస్తుంది.

**17-04-1969**

సలహా ఇచ్చేటప్పుడు యజమానిగా ఉండాలి, తర్వాత ఏమి జరిగినా పిల్లవానిగా అయిపోవాలి.

**13-11-1969**

సర్వీస్‌లో లక్షణాలు కలిగిన ఆత్మ సంఖ్యను సహజంగా తీసుకువస్తుంది.

## ---1970---

18 **18-01-1970**

కష్టాలను కష్టాలుగా భావించకుండా నడవటమే అద్భుతం. ఆలోచించి ఆలోచించి త్యాగం చేస్తే మహాపుణ్యం లభించదు. తక్షణం చేస్తే మహాపుణ్యం లభిస్తుంది.

19 **25-01-1970**

మమ్మా శరీరం వదిలినప్పుడు మొదటి గంట మ్రోగింది. బ్రహ్మాబాబా శరీరం వదిలినప్పుడు రెండవ గంట మ్రోగింది. ఇప్పుడు మూడవ గంట మ్రోగితే సంకల్పాలు పెరిగిపోతాయి,



Created by Universal Document Converter

సమస్యలు పెరిగిపోతాయి, పురుషార్థం చేయలేరు.పరీక్షలు ప్రారంభమైతే పురుషార్థం చేయలేరు. మనతో అవినాశిగా ఉండేవారు ఒక్క శివబాబానే!

20 ప్రతీ గంటలో చేసే ప్రతీ కర్మను శ్రీమతానుసారంగా పరిశీలించుకుంటూ ఉండండి. అనగా ఈ కార్యం శివబాబాకు ఇష్టమా కాదా అని.

**05-03-1970**

21 స్వయం బాబాకి సంపూర్ణ సమర్పణ అయిపోతే, బాబాకి బలిహారం అయిపోయేవారి క్యూ మీ ముందు ఉంటుంది. వారికి మీరు ప్రేరణ ఇవ్వవలసిన అవసరం కూడా ఉండదు.

**29-06-1970**

22 అందరినీ బాబా సమానంగా చేయండి. మీ సమానంగా చేస్తే మీలో వున్న లోపాలు వారిలోకి వచ్చేస్తాయి.

23 కొంతమంది రాజధాని పెద్దదిగా ఉంటుంది, ధనం తక్కువగా ఉంటుంది. కారణం ఏమిటి? సంగమయుగంలో జ్ఞాన ధనాన్ని ఇవ్వలేని కారణంగా అటువంటి రాజ్యాలు ఏర్పడతాయి. ఎవరైతే ఒకే స్థానం నుండి సేవ చేస్తారో, చుట్టుపక్కల కానీ బేహద్‌గా కానీ చేయరో వారికి వ్యక్తిగత రాజ్యం లభిస్తుంది. ఎవరైతే విశ్వం యొక్క ప్రతీ ఆత్మతో సంబంధం జోడించి సేవ చేస్తారో వారు విశ్వ మహారాజు అవుతారు.

24 ఎంతెంత బిందురూపీ స్థితిలో ఉంటారో అంత ఏ ప్రేతాత్మ లేక చెడు సంస్కారాల ఫోర్సు మీపై యుద్ధం చేయవు. మీ వద్దకు వచ్చినా మీ స్థితి వలన అవి ముక్తిని పొందుతాయి.

**27-07-1970**

25 మధువనం అనగా ఎక్కడైతే మధురత, బేహద్ వైరాగ్య వృత్తి కలిగి; అందరి సంకల్పాలు ఏకీరసంగా ఉంటాయో అదే మధువనం.

**06-08-1970**

26 పాస్ విత్ ఆనర్ అంటే మనస్సు యొక్క సంకల్పాలలో కూడా అలజడి ఉండదు. వీరు ధర్మరాజు శిక్షల నుండి అతీతంగా ఉంటారు. వీరే అంతిమ భయంకర పరిస్థితుల్లో ఒక్క సెకను యొక్క పరీక్షలో శిక్షలు లేకుండా పాస్ అవుతారు. వీరినే పాస్ విత్ ఆనర్ అంటారు.

**30-11-1970**

27 కోరిక స్వచ్ఛతను సమాప్తి చేసేస్తుంది.

## ---1971---

**18-01-1971**

28 అవ్యక్త స్థితిలో స్థితులై ధ్వనిలోకి వస్తే ఏదొక ఆత్మ డైరెక్ట్ బాబాతో అవినాశి సంబంధం జోడిస్తుంది.

**01-03-1971**

29 బంధనాలు తొలగిపోతే సేవ చేస్తాము అంటారు కానీ కర్మల గుహ్యగతి ఏమిటంటే



Created by Universal Document Converter

బంధనాలలో ఉంటూ సేవ చేస్తే ఇతరాత్మలు మరియు బాబా ఆశీర్వాదాల ద్వారా మీ కర్మ బంధనాలు త్వరగా తొలగిపోతాయి.

30 మహావీర్ ఆత్మ అనగా ఒకవేళ ఎవరైనా బలహీన ఆత్మలుగా ఉంటే వారికి శక్తినిచ్చి, శక్తివంతంగా తయారుచేసి ముందుకు వెళ్ళడానికి సహయోగం చేసి హైజంప్ చేయిస్తారు. ఎవరైతే శివబాబా వరదానానికి అధికారి అవుతారో వారు ఎవరికీ ఆధీనం అవ్వరు. వీరే మహావీరులు. మహావీరులు ఎవ్వరికీ భయపడరు, వారి ముందుకు వచ్చేవారు భయపడతారు. మొత్తం విశ్వంలోని ఆత్మలందరూ కలసి, ఆ మహావీర్ ఆత్మను శివబాబా నుండి వేరుచేయాలన్నా వేరవ్వదు వేరుచేసేవారే తొలగిపోతారు.

**09-04-1971**

31 ఏ విషయం సంకల్పంలోకి వస్తుందో అదే మాట ద్వారా వస్తుంది. దీనినే సత్యమని అంటారు. పురుషార్థంలో సఫలత లేక ఓటమి రెండూ బాబా ముందు స్పష్టంగా చెప్పటమే సత్యం. సత్యత ఉన్న వారే తమ ప్రతిజ్ఞలను పూర్తి చేయగలరు.

**15-04-1971**

32 అంతిమ సమయంలో శక్తిశాలి ఆత్మ ముందు సర్వ ధర్మాత్మలు బికారి రూపంలో శక్తిని నింపుకోవడానికి వస్తారు. ఆ సమయంలో తండ్రి యొక్క పరిచయం శక్తిశాలీ వైబ్రేషన్స్ ద్వారా పొందుతారు. తిరిగి వారు ఏ సమయంలో వస్తారో ఆ సమయంలో సంగమయుగంలో దాగియున్న ఆ శక్తిశాలి సంస్కారం వలన భగవంతుడు ఒక్కడే అని తెలియజేస్తారు.

**30-05-1971**

33 వారసులకు శివబాబా తన శక్తులన్నీ సంగమయుగంలోనే అర్పణ చేస్తారు. వారసులు అంటే అతీంద్రియ సుఖం యొక్క అధికారులు. వారి ఒక్కొక్క సంకల్పంలో ఆత్మిక శక్తి ఉంటుంది.

**11-07-1971**

34 మీరు చేసే సేవకు సమయ ప్రమాణంగా సఫలత రాకుండా ఉండదు. వెంటనే సఫలత రాలేదని చింతించవద్దు మరియు ధైర్యం వదలకూడదు. కొన్ని ప్రకృతి ఆపదలు వచ్చినప్పుడు, కొన్ని ప్రపంచం అతిలోనికి వెళ్ళినప్పుడు, వారు మీ ద్వారా బాబా యొక్క శక్తిని గ్రహిస్తారు. ఇదే ఫలం రావడం అంటే. అవినాశి బీజం మొలకెత్తకుండా ఉండదు. సేవలో పడి తపస్సును మర్చిపోయే విధంగా ఉండకూడదు.

**25-08-1971**

35 అవ్యక్త స్థితి రావాలంటే, మహాన్‌గా అవ్వాలంటే - ఈ పాత ప్రపంచంలో స్వయాన్ని అతిథిగా భావించాలి.

**29-08-1971**

36 సంస్కారాలు కలిసిన స్నేహితుడు మరియు నింద చేసేవారు ఈ ఇద్దరి కొరకు మీ లోపల స్నేహం మరియు సహయోగ భావన ఒకేలా ఉంటే చాలా లాభం పొందుతారు. దీనినే



Created by Universal Document Converter

అపకారిపై ఉపకారి దృష్టి అంటారు. వీరే విశ్వకళ్యాణకారులు మరియు భవిష్యత్తులో దేవతలు.
37 పూజ్యులుగా అవ్వడం, పూజ్యనీయులుగా అవ్వడం యొక్క సంస్కారం ఈ సంగమయుగంలోనే నింపుకోవాలి. ఈ సమయంలో ఆజ్ఞను నడిపించే విశ్వమహారాజుగా అవ్వకూడదు. స్నేహం, సహయోగం ఇచ్చే విశ్వ సేవాధారిగా అవ్వాలి.

**03-10-1971**

38 మాయ ఏ ఆత్మ ద్వారా ఏదైనా సమస్య గానీ, విఘ్నం గానీ తీసుకువస్తే, మాయను దోషిగా, ఆ ఆత్మను నిర్దోషిగా భావించి ముందుకు వెళ్ళండి అప్పుడు మీకు ఎగిరేకళ అనుభవం అవుతుంది. వాయుమండలానికి పునాది - వృత్తి.

**18-10-1971**

39 సంస్కారాల ఆధారంగా ఆత్మకు శరీరం లభిస్తుంది.

**26-10-1971**

40 మీకు ఏ దేహధారిపై అయినా వృత్తి చంచలం అవుతుంటే, సర్వసంబంధాల తోడు ఇచ్చే శివబాబాతో ఆ సంబంధం జోడించుకోండి. యోగ్య బాబాకు సహయోగి అవ్వటమే యోగయుక్త స్థితి.

## ---1972---

**21-01-1972**

41 సత్యయుగీ కుటుంబంలో మీకు సమీపంగా వచ్చేవారు ఎవరు ఉంటారో వారికి మీ ఫరిస్తా స్వరూపం, భవిష్యరాజ్య పదవి రెండూ కలసి సాక్షాత్కారం అవుతాయి. ఆదిలో బ్రహ్మాబాబా పరివారంలోకి వచ్చే వారికి కూడా ఈ విధంగా జరిగింది. ఈవిధంగా అంతిమంలో మీ సూక్ష్మ శరీరం సేవ చేస్తుంది.

**02-02-1972**

42 ప్రీతిబుద్ధి ఆత్మలు సదా శివబాబాకు సమ్ముఖంగా ఉన్న కారణంగా వారి నోటి నుండి ఇవే మాటలు వస్తాయి. మీ తోనే తింటాను, మీ తోనే కూర్చుంటాను, మాట్లాడతాను, సర్వసంబంధాలు మీతోనే నిలుపుకుని సర్వప్రాప్తులు పొందుతాను. వీరినే ప్రీతిబుద్ధి ఆత్మ అంటారు. ఒకవేళ ఇప్పటి వరకు సదా ప్రీతిబుద్ధి కాలేదు అంటే ఎక్కడో అక్కడ స్థూలంగా లేదా సూక్ష్మంగా ఎవరితో ఒకరితో ప్రీతి జోడించి ఉన్నట్లుగా భావించండి. కానీ వర్తమాన సమయంలో కోర్సు సమాప్తి అయ్యి రివైజ్ కోర్సు నడుస్తుంది అంటే పరీక్ష సమయం ఎంత దగ్గరగా ఉందో అర్థం చేసుకోండి. విపరీత బుద్ధి ఆత్మలు ఏదొక విధి ద్వారా వినాశన సమయంలో శరీరాన్ని వదిలివేస్తారు.

**15-03-1972**

43 ఉన్నతోన్నతమైన త్యాగం ఏమిటంటే బుద్ధి యొక్క అభిమానాన్ని త్యాగం చేయటం. ఈ అభిమానం జ్ఞానీ ఆత్మకు ఉండకూడదు. ఈ సంగమయుగంలో స్వయం భగవంతుడు



Created by Universal Document Converter

మనవారిగా అవుతున్నారు. స్వ బుద్ధి యొక్క త్యాగం చేయకపోతే శివబాబా మనవారిగా అవ్వరు. భవిష్య భాగ్యం వర్తమానంలో దాగివుంది.

**15-03-1972**

44 సంగమయుగంలో ఎన్ని రకాల ఖజానాలు ఉన్నాయో తెలుసా? 1. సమయం 2. సంకల్పం 3. శ్వాస 4. అవినాశి జ్ఞాన రత్నాలు 5. స్థూలధనం. ఈ ఖజానాలు వ్యర్థం చేస్తే అనేక జన్మల సంపాదన పోగొట్టుకుంటారు. శ్వాసలో బాబా స్మృతి లేకపోతే ఆ ఖజానా వ్యర్థం అయినట్లే. అనగా శరీరానికి శ్వాస ఎంత అవసరమో, ఆత్మకు శివబాబా స్మృతి కూడా అంతే అవసరం. అదేవిధంగా జ్ఞాన ఖజానా సమయప్రమాణంగా కార్యంలో ఉపయో గించకపోతే అది వ్యర్థంగా పోతుంది. అనగా ఈ జ్ఞాన ఖజానా మీ స్వ ఉన్నతి పట్ల, ఇతర ఆత్మల కళ్యాణం పట్ల ఉపయోగించకపోతే వ్యర్థంగా పోయినట్లే. అలాగే ఈ స్థూల ధనం ఈశ్వరీయ కార్యంలో ప్రతీ ఆత్మ కళ్యాణం పట్ల ఉపయోగించకపోతే వ్యర్థంగా పోయినట్లే. ఈశ్వరీయ కార్యంలో ఉపయోగిస్తే ప్రత్యక్ష ఫలస్వరూపంలో ఒకటికి కోటానుకోట్ల భాగ్యం ఇక్కడే లభిస్తుంది. ఎవరైతే జ్ఞాన స్వరూపంగా ఉంటారో వారు చిన్న వస్తువుని కూడా వ్యర్థం చేయరు. దీనినే తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం అంటారు. జాగ్రత్త చేయడంలో పొదుపు ఉండాలి. కానీ విశ్వకళ్యాణంలో పంచిపెట్టడంలో విశాల హృదయం ఉండాలి.

**02-04-1972**

45 వాస్తవానికి మీ పాత శరీరానికి ఆయుష్షు సమాప్తి అయిపోయింది అనుకోండి - శరీరాన్ని ఈశ్వరీయ కార్యంలో వినియోగిస్తే శివబాబా మీ ఆయుష్షును పెంచుతారు. శ్రేష్ఠ సేవ చేయడానికి ఆయుష్షు పెంచుతారు.

**03-05-1972**

46 సూక్ష్మశిక్షలతో పాటు స్థూలశిక్షలు కూడా ఉంటాయి. సూక్ష్మశిక్షలు మనస్సులోనే అనుభవం చేసుకుని మనస్సు యొక్క పశ్చాత్తాపంతో సమాప్తి చేసుకోవచ్చు కానీ ఈశ్వరీయ మర్యాదలు ఉల్లంఘిస్తే స్థూలశిక్షలు కూడా అనుభవించాల్సి వస్తుంది. కనుక శ్రీమతం అనుసారంగా మర్యాదాపూర్వకంగా ప్రవర్తించండి. మాయ శ్రీమతాన్ని మన్మతంగా మార్చే బుద్ధిని ఇస్తుంది. అందువలన మీకు మీరు పరిశీలించుకోండి. మీకు మీరు నష్టం చేసుకోకండి. నిమిత్త శ్రేష్ఠ ఆత్మల యొక్క సహయోగాన్ని కూడా ఆ సమయంలో తీసుకోండి.

**10-05-1972**

47 ఏ పతిత వాయుమండలం యొక్క వర్ణణ చేయకండి. శివబాబా యొక్క ఆజ్ఞ - మీ నోటి వెంట జ్ఞానరత్నాలు తప్ప ఇంక ఏ మాటలు రాకూడదు. అడుగడుగునా జాగ్రత్తగా ఉండి సంతోషంతో పాటు శక్తులను ప్రయోగం చేసి చూడండి.

**22-11-1972**

48 ఎవరి అవగుణాలను చూసినా, వర్ణన చేసినా, గ్రహించినా... ఇది దుర్గతి మాల త్రిప్పటం వంటిది.



Created by Universal Document Converter

**24-12-1972**

49 సమయానికి ప్రతీ విషయం సహజంగా జరుగుతుంది, దానికి మహిమ ఉండదు. కానీ సమయం ఆధారం లేకుండా ఏదైనా కార్యం చేస్తే అద్భుతం అనే మహిమ జరుగుతుంది. సమయానికి వచ్చే ఫలానికి విలువ ఉండదు. సమయం అందరినీ సంపూర్ణం చేస్తుంది. కానీ మీరు సమయానికి ముందే సంపూర్ణంగా అయ్యి సమాయాన్ని సమీపంగా తీసుకురావాలి. సంకల్పంలో కూడా పొరపాట్లు జరుగుతున్నాయి. దీనికి కూడా కర్మలఖాతా కఠినంగా తయారైపోతుంది. ఈ చిన్న పొరపాటు చాలా సమయం యొక్క ప్రాప్తిని వంచితం చేసేస్తుంది.

50 అవ్యక్త స్థితి ద్వారా శివబాబాతో మధురాతి మధురమైన ఆత్మిక సంభాషణ చేసే పురుషార్థీ ఆత్మకు లేదా సంలగ్నత ఉండే ఆత్మకు, సత్యమైన మనస్సు ద్వారా బాబా నుండి ప్రాప్తి పొందే ఆత్మకు సహజంగానే వరదాన రూపంలో అవ్యక్త అనుభవం లభిస్తుంది. ఇప్పుడు వ్యక్తం ద్వారా అవ్యక్త కలయిక కూడా సమాప్తి అయిపోతుంది. అప్పుడు అల్పకాలిక కలయిక (సాకార మిలనం) బదులుగా, సదాకాలిక యొక్క అనుభూతి (అవ్యక్త మిలనం) చేసుకోండి. అప్పుడు మీకు పూర్తిగా శివబాబాను సమ్ముఖంగా, సమీపంగా కలుసుకుంటున్నట్లుగా తప్పక అనుభూతి అవుతుంది.

## ---1973---

**06-04-1973**

51 ఏ వస్తువుని ఎవరి ద్వారా స్వీకరించకండి. స్వీకరించాంటే మోసపోతారు అంటే దు:ఖం పొందుతారు.

**24-04-1973**

52 ప్రాప్తి ఏవిధంగా లెక్కింపబడుతుందంటే, జ్ఞానంలో ఎన్ని సంవత్సరాల నుండి ఉన్నారు అని కాదు, శ్రీమతానుసారం అన్ని సబ్జక్టుల్లో యధార్ధ రూపంగా ఎంత ఎక్కువ మార్కులు పొందారో దాని ద్వారా సఫలత లెక్కింపబడుతుంది.

**02-05-1973**

53 ఎంతెంత మీరు త్యాగం చేస్తారో అంతంత భాగ్యం జమ అవుతుంది మరియు ఇతరుల భాగ్యం తెరుచుకుంటుంది. శివబాబా శివబాబా అని మనస్సుతో అనటం ద్వారానే గమ్యం లభిస్తుంది.

**30-05-1973**

54 ఎవరి భాధ్యత వారే తీసుకోవాలి, ఎవరి పురుషార్థం వారే చేయాలి. దాదీపైన, దీదీపైన, టీచర్‌పైన బాధ్యత ఉందనుకుంటే వారికి మీరు ప్రజలుగా అవుతారు. అధీన సంస్కారం అధికారిగా అవ్వనివ్వదు.

**18-06-1973**

55 ఎవరైతే అందరినీ ఆత్మరూపంలో సోదరులుగా చూసే స్థితిని ఏర్పరచుకుంటారో వారే



Created by Universal Document Converter

అష్టరత్నాలు, దీనిలో శక్తులు, పాండవులు అనే విషయం లేదు. పాండవుల సీట్ కూడా అష్టరత్నాలలోనే ఉంది. వారిలోనున్న విశేషత శివబాబాను ప్రత్యక్షత చేయడం.

**21-07-1973**

పశ్చాత్తాపంలో ప్రాప్తి ఉండదు.

**---1974---**

**28-01-1974**

56 ఒక పిల్లవానికి మనోహర శిక్షణలిస్తూ ఆత్మిక తండ్రి పరమాత్మ శివుడు మాట్లాడుతున్నారు - బిడ్డా! నీవు యుద్ధస్థలంపై ఉపస్థితి అయ్యి ఉన్న ఆత్మ వీరుడవు. యుద్ధ స్థితిని మరచి మరలా సామాన్య జీవితాన్ని గడపకూడదు. సాధారణ జీవితం పట్ల సాధనాలు మరియు సంపద ఉపయోగించి వ్యర్థం చేయటం లేదు కదా! వీరునికి ధ్యాస ఉంటుంది - విజయం పొందాలని, అదేవిధంగా మాయాజీత్‌గా అవ్వాలనే అగ్ని ప్రజ్వలితం అవుతుందా? బిడ్డా! ఇప్పుడు నీ ఎదురుగా సేవ యొక్క ఫలితం సాధనాల రూపంలో మరియు మహిమరూపంలో లభించే సమయం. ఈ సమయంలో ఈ ఫలితాన్ని స్వీకరిస్తే కనుక మరలా కర్మాతీత స్థితి యొక్క ఫలితం, సంపూర్ణ తపస్వీ యొక్క ఫలితం మరియు అతీంద్రియ సుఖం యొక్క ప్రాప్తి యొక్క ఫలం పొందలేవు.ఎవరి ఆధారంగాను జీవితం ఉండకూడదు. పురుషార్థం కూడా ఎవరి ఆధారంగా ఉండకూడదు. దీని వలన యోగశక్తి ప్రయోగంలో లోపం వస్తుంది. ఎంత యోగశక్తి యొక్క ప్రయోగం చేయరో అంత శక్తి పెరుగదు. యోగబలం అభ్యాసం ద్వారానే పెరుగుతుంది. ఏదైనా విషయం ఎదురుగా వస్తే స్థూల సాధనాలపై ధ్యాస వెళ్తుంది, కానీ స్థూల సాధనాలు ఉన్నప్పటికీ కూడా యోగబలంతో ప్రయత్నం చేయాలి.

**23-05-1974**

57 శాంతి వాతావరణంలో శాంతిగా ఉండటం గొప్ప విషయం కాదు. బ్రాహ్మణాత్మకు ఏవిధమైన ఆకర్షణ ఉన్నా పాపం తయారైపోతుంది. ఈవిధమైన సూక్ష్మపాపం ఆత్మను ఉన్నత స్థితిలో ఉండనివ్వదు. బీజరూపీ స్థితి లేక వానప్రస్త స్థితి బాప్‌సమాన స్థితిని పొందకుండా చేసేస్తుంది. ఏవిధంగానైతే పంచవికారాలకి వశమైన ఆత్మ పాపాత్మగా పరిగణింపబడుతుంతో అదేవిధంగా మహాన్ పురుషార్థీ, మహారథీ ఆత్మలు ఎదురుగా పంచతత్వాలు భిన్నభిన్న రూపాల ద్వారా తమ వైపుకి ఆకర్షితం చేసేసుకుని మహాపాపం తయారవ్వడానికి నిమిత్తం అవుతాయి. పంచవికారాలను అర్థం చేసుకోవడం మరియు వాటిని జయించటం సహజం. కానీ పంచతత్వాల ఆకర్షణకు అతీతంగా ఉండటం, మహారథులకు ఇది చాలా అవసరం. ఐదు వికారాలు, ఐదు తత్వాలు జయించిన ఆత్మలే అష్టరత్నాలు. వీరికే భక్తిలో విజయదశమి అనే ఉత్సవం జరుగుతుంది.

58 సాధనాల ఆధారంగా మరియు ప్రాప్తి ఆధారంగా పురుషార్థం చేసేవారిని రాయల్ పురషార్థి ఆత్మ అంటారు. వీరికి ధర్మరాజుపురిలో రాయల్టీ రూపంలో శిక్షలు ఇవ్వబడతాయి. రాయల్



Created by Universal Document Converter

పురుషార్థీ ఆత్మల గుర్తు బహురూపీగా మరియు చిత్రంగా ఉంటారు వారు ఏవిధమైన సమయమో, ఆ రూపాన్ని ధారణ చేస్తారు. కానీ ఆ రూపంలో సత్యత ఉండదు. ఒక్కొక్కసారి ఉన్నత స్థితిలో మరియు ఇప్పుడిప్పుడే అందరికంటే నీచ స్థితిలో మారిపోతూ ఉంటారు. వీరు స్వయం ప్రకృతికి లేక వికారాలకు వశమై అల్పకాలిక మాయలకు నిర్భయంగా ఉంటారు. మరియు తమ ద్వారా ఇతరులకు భయం కలిగించే కార్యక్రమాలు చేస్తారు. బ్రాహ్మణజీవితంలో ఈవిధమైన రాయల్ పురుషార్థీగా అవ్వద్దు. ఎప్పుడూ కూడా ఇటువంటి రాయల్ పురుషార్థీల సాంగత్యంలోకి వెళ్ళకూడదు. మాయకి వశమైన రాయల్ పురుషార్థీ ఆత్మలు ఇతర పురుషార్థీ ఆత్మలను స్వయం యొక్క సాంగత్యంలోకి తీసుకువచ్చి ప్రభావం వేస్తారు, అది వారికి మాయ ద్వారా వరదానంగా లభిస్తుంది. వారు బయటకు చాలా సుందరంగా ఉంటారు కానీ లోపల నాశనం చేసేవారిగా ఉంటారు. అందువలన శివపరమాత్మ పిల్లలందరికీ వర్తమాన సమయం యొక్క రాయల్ స్వరూపం యొక్క ఆత్మల గురించి తెలియజేయటం జరిగింది. వర్తమానంలో రాయల్ పురుషార్థీ ఆత్మల మాల తయారవుతుంది. అందువలన ఆ మాలలో మణులుగా అవ్వకూడదు. ఒకవేళ ఆ మాలలో మణులుగా అయితే, విజయీమాల నుండి శాశ్వతంగా తొలగిపోతారు. ఒకటి మాయ మాల, రెండు బాబా యొక్క విజయీమాల, రెండింటి ఎన్నిక చాలా వేగంగా జరుగుతుంది కావున ఈ సమయంలో ప్రతీ సెకను నలువైపుల అటెన్షన్ ఉంచుకోండి.

**30-06-1974**

59 శివబాబా యొక్క దినచర్య ఈవిధంగా ఉంటుంది. 1. అమృతవేళ సమయంలో శివబాబా ముందుగా తన బ్రాహ్మణ పిల్లలను కలుసుకుంటారు. 2. తర్వాత విశ్వంలో ఉన్న భక్తులకు భక్తి యొక్క ఫలాన్ని ఇవ్వడానికి వెళతారు. మరియు భక్తులకు సాక్షాత్కారం చేయించడం, వారికి మనో కామనలు తీర్చటం జరుగుతుంది. 3. కల్ప పూర్వపు దాగి వున్న బ్రాహ్మణాత్మలకు సందేశం ఇచ్చేటందుకు దగ్గరగా నున్న పిల్లలను నిమిత్తం చేస్తారు. 4. పాతప్రపంచాన్ని సమాప్తి చేసే వైజ్ఞానికుల వద్దకు వెళతారు. 5. జ్ఞానీ, స్నేహి, సహయోగి ఆత్మలకు రోజంతటిలో మాయాజీత్‌గా అయ్యే శక్తి ఈశ్వరీయ సేవ చేయటంలో ధైర్యం ప్రసాదిస్తారు. ఇప్పుడు అర్థమైందా! శివబాబా రోజంతా ఏమి చేస్తారో! సాకార బాబా కూడా అవ్యక్తమైన కారణంగా, చాలా వేగంగా నిరాకారి శివబాబాకు సదాకాలిక తోడు అవుతారు. బ్రహ్మాబాబా అవ్యక్తం అవ్వడంలో గుప్త రహస్యం ఈవిధంగా దాగివుంది.

60 ఆత్మ వ్యక్త సృష్టిపైకి రావడానికి గల కారణం ఏమిటి? 1. కర్మ బంధన 2. సంబంధ బంధన, 3. వ్యక్త సృష్టి యొక్క బంధన, 4. దేహ బంధన.

**30-06-1974**

61 శివబాబా ముందు కొన్ని పొరపాట్లు దాస్తున్నారు. బాబా ముందు అబద్ధం చెప్పే సంస్కారం తయారుచేసుకుంటున్నారు. ఇది చాలా పాపం. ఈవిధంగా అనేక రకాలైన చరిత్రను బాబా ముందు చూపించేవారు ఎప్పుడూ శ్రేష్ఠ చరిత్రవంతులు అవ్వరు. బాబా భోళానాథుడని



Created by Universal Document Converter

భావించి దాస్తున్నారు, కానీ తండ్రి రూపంలో బోళానాధుడు, కానీ సద్గురువు రూపంలో శిక్షణ ఇస్తారు ఆ తర్వాత కర్మలఖాతా పూర్తి చేయటంలో ధర్మరాజు రూపంలో శిక్షించేవారిగా ఉంటారు.

62 అమృతవేళ నుండి రాత్రి నిద్రించేవరకు శివపరమాత్మ మన అందరికి ఎన్నో మర్యాదలు ఇచ్చారు. మనస్సును శుద్ధ సంకల్పం చేసేటందుకు, తనువును, ధనాన్ని విశ్వకళ్యాణం చేసేటందుకు ఇచ్చారు. అది ఉల్లంఘున జరిగితే పాపభారం పెరిగిపోతుంది. ఏవైతే బాబాకు అర్పణ చేసారో అవి అన్ని శివబాబాకు చెందుతాయి. తిరిగి శివబాబా మనం ఇచ్చిన ఖజానాలన్నీ అనేక రెట్లు చేసి విశ్వకళ్యాణంలో ఉపయోగించమని ఇస్తారు. ప్రత్యక్ష ఫలంగా ఇచ్చినవి వ్యర్థం చేస్తే పాపం తయారైపోతుంది. ఏవిధంగానైతే సమయం యొక్క వేగం తీవ్రంగా వెళుతుందో అదేవిధంగా పురుషార్థం యొక్క వేగం మరియు పాపం యొక్క వేగం పెరుగుతూ ఉంటుంది. దీనినే కర్మల గుహ్యగతి అంటారు.

శివబాబాకు కూడా దయ వస్తుంది. అందరినీ ఇప్పటినుండే సంపూర్ణంగా చేయాలని, కానీ, రచయిత అయిన శివబాబా, ఈశ్వరీయ నియమాలు అనే మర్యాదలో బందింపబడి ఉన్నారు. ఆ మర్యాదలు అనుసారంగా చేసుకున్న వారే పొందుతారు అని సాక్షి స్థితిలో ఉంటారు. కానీ ధైర్యం ఉన్న ఆత్మలకు శివబాబా సదా సహయోగిగా ఉంటారు

**11-07-1974**

రోజూ మురళీ ద్వారా ఏవైతే డైరెక్షన్స్ లభిస్తున్నాయో వాటిని ధారణ చేసే ధైర్యం పెట్టుకుంటే, శివబాబా సహయోగం తప్పకుండా లభిస్తుంది.

**24-12-1974**

63 బాబా యొక్క సంకల్పాన్ని ఆజ్ఞగా భావించి ఎవరైతే వెనువెంట కార్యంలో సహయోగి అవుతారో వారికి అంతిమం వరకు సహయోగి అవ్వడానికి శివబాబా బంధింపబడి ఉంటారు. మనస్సుతో అవ్వనివ్వండి, తనువుతో అవ్వనివ్వండి, ధనంతో అవ్వనివ్వండి, ఆ సంకల్పం యొక్క సమయానికి మీ జీవితంలో ఒక్కసారైనా సహయోగం ఇస్తే శివబాబా కల్పం అంతా మీకు సహయోగి అయిపోతారు.

## 1975

**29-01-1975**

64 రాజఋషి అనగా రాజ్యాధికారిగా ఉంటూ వైరాగ్య వృత్తిలో ఉండి ప్రజలను తన కన్న బిడ్డల వలె పాలన చేసేవారు. సంగమయుగంలో ప్రకృతి దాసి అవుతుంది. కానీ దాసీ అయిన దానికి దాసీ అవ్వకూడదు.

**01-02-1975**

సేవ కోసం రాత్రిపగలు శ్రమ చేస్తున్నారు. అది శుభచింతనలోకి జమ అవుతుంది.



Created by Universal Document Converter

**04-02-1975**

65 మీకు వ్యర్థ సంకల్పాలు, వికల్పాలు వస్తున్నాయంటే వెనుకటి జన్మల పాపఖాతా ఉన్నట్లు పరిశీలన చేసుకోండి. చిన్న లోపం కూడా సమయానికి మోసం చేస్తుంది.

**09-02-1975**

66 మొత్తం కుటుంబం అంతా బాబా జ్ఞానంలో ఉండటం అదృష్టానికి గుర్తు. కానీ వారు పురుషార్థంలో పోటీ పడుతూ ముందుకు వెళ్ళే సంలగ్నత ఉండాలి.

**10-02-1975**

67 స్వ ఉన్నతి కోసం అందరూ కలిసి ధారణా భట్టిలు పెట్టుకోండి. విశ్వసేవ కోసం దగ్గర ఉన్న స్థానాలకు సందేశం ఇవ్వండి.

**02-08-1975**

68 విదేశీ సేవ ఎందుకనగా ఇతర మతస్థులు జ్ఞానంలోకి రారని మీకు తెలుసు. కానీ కల్పపూర్వపు బాబా పిల్లలు ఎవరైతే ధర్మం మారిపోయారో వారిని మరలా దేవతాధర్మంలోకి తీసుకురావడానికి సేవ చేయాలి మరియు విదేశీయుల ద్వారానే భారతదేశం యొక్క కుంభకర్ణులు మేల్కొంటారు. అందుకే మిమ్మల్ని విదేశం పంపించారు. బాబా మధువనంలో తప్ప మరెక్కడా రారు.

**03-08-1975**

69 రోజురోజుకీ మీ సంపూర్ణత యొక్క సమయం ఎంత సమీపంగా వస్తుందో అంతంత ప్రపంచంలో అలజడులు పెరిగిపోతాయి. 1. ప్రకృతి యొక్క అపదలు 2. ప్రభుత్వం యొక్క కఠినమైన నియమాలు 3. వ్యవహారంలో లోటు యొక్క అలజడి 4. లౌకిక సంబంధీకులలో అప్పటి వరకు మనతో స్నేహంతో ఉండి మరలా స్వార్థంలోకి మారిపోతారు... ఇలా సంబంధీకుల ద్వారా అలజడులు, ఇలా ఎక్కడికి వెళితే అక్కడ అలజడులు, దీనికోసం మధ్యమధ్యలో స్మృతియాత్ర కార్యక్రమాలు పెట్టుకోండి.

**02-09-1975**

70 ఆత్మిక సేనకు అంతిమ ఆజ్ఞ ఎంత సమయంలో లభిస్తుందంటే - ఒక్క సెకను ముందు. ఒక గంట ముందు కూడా శివబాబా చెప్పరు. అప్పుడే అష్టరత్నాలు వస్తారు. ప్రశ్న చెప్పారు కానీ తారీఖు, సమయం చెప్పరు.

**09-09-1875**

ఎవరైనా మిమ్మల్ని నిందించినప్పుడు మీరు ధ్యాస ఏవిధంగా పెట్టుకోవాలంటే, ఏదో జన్మలో నేను నిందించాను లేదా కష్టపెట్టాను అనుకుంటే కర్మలఖాతా పూర్తవుతుంది.

**10-09-1975**

71 ఈశ్వరీయ నియమం ఏమిటంటే - ఏరకంగానైనా స్వయానికి స్వయం ఋజువు చేసుకుంటే వారు ఎప్పటికీ ప్రసిద్ధి అవ్వరు. ఇతరులు మీ గురించి తెలియజేయాలి కానీ, మీకు మీరు ఋజువు చేసుకోకూడదు. సంగమయుగం యొక్క ముఖ్యమైన విశేషత ఏమిటంటే



Created by Universal Document Converter

సర్వశక్తివంతుడు, పరమ పవిత్రుడు శివపరమాత్మ ఈ యుగంలోనే ప్రత్యక్షం అవుతారు. ఇక ఏ యుగంలోను ప్రత్యక్షం అవ్వరు.

**14-09-1975**

72 అంతిమ సమయంలో నాలుగు రకాల పరీక్షలు ఉంటాయి. 1. ప్రకృతి యొక్క విరాటరూపం - ఆ సమయంలో మనం అకాలమూర్తి స్థితిలో, ఇప్పుడు ఇంటికి (పరంధామం) వెళ్ళిపోవాలి అనే ధ్యాస తప్ప ఏ ధ్యాస ఉండకూడదు. 2. పంచవికారాలు విరాటరూపంలో ఉంటాయి - ఆ సమయంలో మీ సంకల్పం ఎలా ఉండాలంటే పవిత్రంగా అయ్యి పరంధామానికి వెళ్తున్నామని ధృఢంగా ఉండాలి. 3. సైన్సు సాధనాలు ఏమీ పనిచేయవు - ఆ సమయంలో మీ బుద్ధి లైను స్పష్టంగా వుండాలి అప్పుడే శివబాబా నుండి ప్రేరణ వస్తుంది మరియు రక్షణాస్థలానికి మీ పాదాలు కదులుతూ చేరిపోతారు. 4. సంబంధీకులపై మోహం ఉంటుంది - ఆ సమయంలో పరంధామం నుండి ఒంటరిగా వచ్చిన నేను తిరిగి ఒంటరిగా వెళ్ళిపోవాలనే ధృఢ ధ్యాస తప్ప ఇంకేమీ ఉండకూడదు.

**26-09-1975**

73 బ్రాహ్మణాత్మకు ఒకవేళ సంకల్పంలో వికారీ వృత్తి లేదా దృష్టి ఉంటే అ భావన ఉన్నవారు మహాపాపి లిస్ట్‌లోకి వస్తారు. బ్రాహ్మణ జీవితంలో అన్నింటికంటే పెద్ద పాపం లేదా మచ్చ - ఈ వికారీ భావన. బ్రాహ్మణులు అంటే దివ్యబుద్ధి యొక్క వరదానం కలిగిన వారు. ఏ ఆత్మ అయినా ఒక్క సెకను మీకు స్మృతి వస్తే ఆ సెకను వారితో మీకు ఖాతా తయారైపోతుంది. బాబాతో ఉంటే ప్రాప్తి తయారవుతుంది.

**28-09-1975**

74 శివబాబా యొక్క మహిమ జ్ఞాని ఆత్మలు చేస్తారు కానీ శ్రేష్టాత్మల మహిమ స్వయం భగవంతుడు చేస్తారు. ఎందుకంటే స్వచ్ఛమైన శ్రేష్ఠమైన ఆత్మల సహయోగం లేకుండా బాబా ఏమీ చేయరు.

**03-10-75**

75 బేహద్ ప్లాన్ ఇప్పుడు తయారు చేయండి. బేహద్ ప్లాన్ అంటే ఏ ఆత్మకైతే సేవ చేసారో ఆ ఆత్మ అనేకులకు బాబా సందేశం ఇచ్చేవారిగా తయారు చేయండి.

**04-10-1975**

76 సర్వస్వత్యాగులకు పూర్వజన్మ యొక్క పాపభారం కానీ, కర్మబందన యొక్క భారం కానీ, కర్మబంధనాల యొక్క భారం కానీ, కర్మేంద్రియాల ఆకర్షణ యొక్క భారం కానీ, ప్రకృతి యొక్క భారం కానీ, వ్యక్తులు వైభవాల యొక్క భారం కానీ ఏ భారం వారిని ఆకర్షించదు. వారు పదమాపద భాగ్యశాలులుగా తయారవుతారు. పాత ప్రపంచాన్ని స్మశానంగా భావిస్తారు.

**09-10-1975**

మీరు ఏ సంకల్పం చేస్తారో అదే వాతావరణం ఏర్పడుతుంది. వాతావారణం పురుషార్థానికి సహయోగి అవుతుంది.



Created by Universal Document Converter

**11-10-9175**

77 బాబా ఏదైనా కార్యంలో మీకు సహయోగం ఇవ్వకపోతే బాబాపై అలుగుతారు. కానీ ఎందుకు సహయోగం ఇవ్వలేదు అనగా ఎల్లప్పుడు బాబా సహయోగం ఇచ్చేస్తూ ఉంటే మీరు శక్తిశాలిగా అయ్యేది ఎప్పుడు? కనుక స్వయమే జ్వాలారూపీ తపస్సుతో కర్మలఖాతాలు భస్మం చేసుకోవాలి. అలాకాకుండా బాబాతో అలిగితే మనస్సుతో ఏడవవలసి వస్తుంది. అప్పుడు కూడా బాబా తోడు లేకుండా ఆ కన్నీరు సమాప్తి అవ్వదు.

**16-10-1975**

78 యోగం కుదరటం లేదు అంటే దానికి కారణం - కలియుగీ వినాశి రసాలలో మునిగిపోయినప్పుడు, ఆత్మ స్థూల కర్మేంద్రియాల ద్వారా అల్పకాలిక రసాలకు వశమైనప్పుడు యోగం కుదరదు. అందరూ ఒకే సంకల్పం గలవారిగా అవ్వాలి. అందరూ ఒక్క శివబాబా స్మృతిలోనే ఉండాలి. అప్పుడే సంకల్పం సిద్ధి పొందుతుంది.

**20-10-1975**

79 టీచర్స్ స్వయానికి స్వయం లోతైన చెకింగ్ తీసుకోవాలి. నేను మొత్తం రోజంతటిలో త్యాగమూర్తిగా ఉన్నానా లేక ఏ వ్యక్తులకు గానీ, ఏదైనా వస్తువులకు గానీ వశమయ్యానా? ఎప్పుడైతే వశమవుతారో అప్పుడు తపస్సు సమాప్తి అయిపోతుంది. త్యాగమే తపస్విమూర్తిగా చేస్తుంది. ఎక్కడైతే త్యాగం సమాప్తి అయిపోతుందో అక్కడ సేవ కూడా సమాప్తి అయిపోతుంది. బయటిరూపంలో ఎంత పెద్ద సేవ చేసినా కానీ ఆ సేవలో త్యాగము తపస్సు లేకపోతే ఎన్నటికీ సఫలత రాదు. కొంతమంది టీచర్స్ అనుకుంటున్నారు సేవలో వృద్ధి ఎందుకు రావటం లేదు విధిపూర్వకంగా చేయటమే సేవ యొక్క లక్ష్యం. మీ విధానం ప్రకారం చేస్తే సఫలత రాదు. నేను జ్ఞానిని, యోగిని, ఇన్‌చార్జిని అని అనుకోవటం త్యాగం అనరు. ఇతరులు అనవచ్చు కానీ, స్వయానికి స్వయం అలా అనుకోకూడదు. అది స్వ అభిమానం అవుతుంది. స్థూల రూపంలో త్యాగం చేసేవారు ప్రజలుగా అయ్యేవారుగా కూడా చేస్తారు. ఇంత లోతైన చెకింగ్ నిమిత్తమైనవారు చేసుకోవాలి. ఏ పోస్టు, పొజిషన్ గానీ ఏ వస్తువులు గానీ ఏ ఆత్మ ద్వారా తీసుకోకూడదు. ఇక్కడ సిద్ధిని స్వీకరిస్తే భవిష్య ప్రాలబ్ధం సమాప్తి అయిపోతుంది. కనుక టీచర్స్ ఈవిధమైన చెకింగ్ చేసుకుని ఒకే బాబా యొక్క సంలగ్నతతో ఉండండి. అదే తపస్సు. అన్ని సంబంధాలు వదిలివేసి ఇక్కడకు వచ్చి కూర్చోవడం కాదు. పైన చెప్పినవన్నీ ఆచరించినవారే యధార్థమైన టీచర్. టీచర్ బలహీనంగా ఉంటే వారి విధ్యార్థులు కూడా బలహీనం అయిపోతారు. త్యాగము, తపస్సు ఉన్న చోట ఆత్మలు ఆకర్షితం అయ్యి వస్తారు.

**23-10-1975**

80 అష్టరత్నాలలోకి వచ్చేవారికి నాలుగు సబ్జెక్టులలో ప్రతీ దానిలో **95** మార్కులు వస్తాయి. **108** మాలలోకి వచ్చేవారి మూడు సబ్జెక్టులలో **50** మార్కులు వస్తాయి ఒక సబ్జెక్టులో కొద్దిగా తక్కువ మార్కులు వస్తాయి.



Created by Universal Document Converter

**24-10-1975**

81 ఇప్పుడు రివైజ్ కోర్సు నడుస్తుంది. దీని తర్వాత రియలైజేషన్ కోర్సు ఉంటుంది. సూక్ష్మంగా మరియు స్థూలంగా చేసిన కర్మలన్నీ వతనంలో రికార్డ్ అవుతాయి. పొరపాట్లు దాచుకుని బయటకి నిర్దోషిగా నిరూపించుకుంటున్నారు. కానీ, ఇప్పుడు వారు అలా నిరూపణ చేసుకుంటే శివబాబా నుండి లభించిన జన్మజన్మల సర్వ ప్రాప్తులు చేతులారా పోగొట్టుకుంటారు.

82 మీరు సంకల్పంలో ఏ దేహధారితో చిక్కుకున్నా, దేహరూపీ సర్పాన్ని తాకితే; మీకు ఎంత జ్ఞాన అనుభవం ఉన్నా, స్మృతి ద్వారా ఎంత శక్తి అనుభవం ఉన్నా, తనువు మనస్సు ధనం ద్వారా సేవ చేసినా... ఈ సర్వ ప్రాప్తులు, దేహ రూపీ సర్పం యొక్క విషం కారణంగా అంటే విషంతో మనుష్యులు ఎలాగైతే చనిపోతారో, అదేవిధంగా ఈ అవినాశీ సంపాదన అంతా సమాప్తి అయిపోతుంది. ఏవిధంగానైతే యోగాగ్ని పాత కర్మల ఖాతాను భస్మం చేస్తుందో, అదేవిధంగా ఈ వికారీ అగ్ని పాత పుణ్యఖాతాను భస్మం చేసేస్తుంది. దీనిని సాధారణంగా భావించవద్దు. ఈరోజు ఇటువంటి పాపాత్మలకు, జ్ఞానాన్ని గ్లాని చేసేవారికి వార్నింగ్ ఇస్తున్నారు. ఒకవేళ ఈరోజు నుండి దీనిని పెద్ద పొరపాటుగా భావించి పశ్చాత్తాప హృదయంతో తొలగించుకోకపోతే, చాలా పెద్ద శిక్ష అనుభవించవలసి వస్తుంది. ప్రాప్తి పొందిన వారికి జైజైకారాలు ఉంటాయి, అవజ్ఞ చేసినవారికి పశ్చాత్తాపం ఉంటుంది.

## ---1976---

**18-1-76**

83 పిల్లల యొక్క తగుల్పాటు సేవతో ఉంటుంది కదా! అలాగే బాబాకి విశేష సహయోగం యొక్క దృష్టి కొత్తపిల్లలపై ఉంటుంది.బాబా కూడా ఇటువంటి పిల్లల యొక్క అద్భుతాలను గుణగానం చేస్తారు. పాత పిల్లలకి డబల్ ఇంజన్ (నిరాకారి శివబాబా మరియు సాకారి బ్రహ్మాబాబా) సహాయం లభించింది కనుక కొత్తపిల్లలకి గుప్త సహాయం, ప్రాప్తులు, అనుభవాల సంతోష ఖజానాను బాబా విశేష సహాయంగా మరియు బహుమతిగా (లిఫ్ట్ - గిఫ్ట్) ఇస్తున్నారు.

84 ఏ ఘడియలో ఏ స్వరూపం కావాలంటే ఆ స్వరూపాన్ని తయారుచేసుకోవడాన్ని విల్‌పవర్ అని అంటారు.

85 కేవలం ప్రేమ స్వరూపంగా ఉండటం లౌకికత. ప్రేమ స్వరూపంతో పాటు శక్తి స్వరూపంగా ఉండటం అలౌకికత. బ్రహ్మాబాబా పిల్లలతో స్నేహసాగరుడిగా ఉండేవారు కానీ మరలా తన శరీరంతో కూడా అతీతంగా ఉండేవారు.

**22-1-76**

86 డబల్ కిరీటధారులు అవ్వాలంటే డబల్ కార్యం చేయాలి. స్వ సేవ మరియు అన్యుల సేవ. స్వ సేవ అనే ఒకే పని చేస్తే ప్రజలుగా అవుతారు కానీ రాజులుగా కాలేరు. పవిత్ర జీవితం గడిపారు కనుక సుఖమయ రాజ్యం లభిస్తుంది అంతేకానీ రాజ్యపదవి యొక్క ప్రాలబ్ధం



Created by Universal Document Converter

లభించదు. ఒకే సమయంలో రెండు కార్యాలు చేయాలి, వారే తీవ్రపురుషార్థి.
సాధన ద్వారానే స్వయం పరివర్తన అవుతారు. స్వ పరివర్తన ద్వారానే సమయం పరివర్తన అవుతుంది.

**22-1-76**

87 వాచా ద్వారా, కర్మణా ద్వారా సేవ చేయలేకపోయినా కనీసం మనస్సులో విశ్వకళ్యాణకారి భావన మరియు సంకల్పం ఉంటే అది కూడా సేవా సబ్జక్టులో జమ అవుతుంది.
స్వయంలో బలహీనతలు ఉన్నా కానీ సేవ చేస్తూ ఉంటే ఇతరాత్మల నుండి ఆశీర్వాదాలు వస్తాయి, అందరూ గుణగానం చేస్తారు తద్వారా మీకు సంతోషం వస్తుంది. ఇలా సేవలో బిజీగా ఉండటం ద్వారా కూడా స్వయంలో బలహీనతలు సమాప్తి అవుతాయి.

88 స్వయం మరియు సర్వుల సేవ చేసేవారు మహారథీలు, ఎక్కువ సమయం స్వయం కోసమే ఉపయోగించేవారు గుర్రపుసవారీలు. వీరు ఒకసారి ధారణ చేస్తారు, ఒకసారి ఫెయిల్ అవుతారు. ఒకసారి తీవ్ర పురుషార్థం చేస్తారు, ఒకసారి సాధారణ పురుషార్థం చేస్తారు. అప్పుడప్పుడు ఒక సంస్కారంతో అప్పుడప్పుడు మరో సంస్కారంతో యుద్ధం చేస్తూ ఉంటారు.

**23-1-76**

89 పవిత్రతకి మహిమ - కమల హస్తాలు, కమల నయనాలు, ముఖ కమలం కర్మేంద్రియాల రసన అంటే చూడటం, వినటం, మాట్లాడటం... వీటిలో ఏ విషయంలోనైనా మాయకి వశమవ్వటం అంటే పవిత్రులు నుండి భూతంగా అయిపోయినట్లు. భూతం ఏమి చేస్తుంది? దు:ఖ పెడుతుంది. అలాగే మాయకి వశమైతే దు:ఖం పొందుతారు.

90 ప్రతీ ఒక్కరి నోటి నుండి ఇదే మాట రావాలి - భగవంతుడు వీరిని ఇంత అదృష్టవంతులుగా చేశారు

91 యజ్ఞ స్థాపనలో ఆది నుండి విశేషంగా మాతలే నిమిత్తమయ్యారు. మాతలంటే బాబాకి విశేష స్నేహం అందుకే బాబాని గోపీవల్లభుడు అని అంటారు. అంతిమంలో కూడా బాబా ప్రత్యక్షతకి మరియు విజయీ నగాధా మ్రోగడానికి మాతలే నిమిత్తం అవుతారు. సంగమయుగంలో మాతలకి విశేష పాత్ర ఉంది.

92 ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు ఈ స్లోగన్ బుద్ధిలో ఉండాలి. ఇప్పుడే అనేవారు సత్యయుగం ఆదిలో వస్తారు. ఎప్పుడో అనేవారు మధ్యలో వస్తారు. ఎప్పుడో ఎప్పుడో అంటూ సమయం కోసం ఎదురుచూసేవారు పదవి కోసం కూడా ఎదురుచూడవలసి ఉంటుంది.
టీచర్ సేవ చేస్తే అనేకమంది నుండి ఆశీర్వాదాలు వస్తాయి. ఒకవేళ ఎవరైనా బలహీనం

93 అవ్వటానికి టీచర్ నిమిత్తం అయితే పాపం వస్తుంది. పాపభారం ఉన్నవారు పైకి ఎగురలేరు. అమృతవేళ విశేష యోగంతో, బాబా మర్యాదలతో, బాబా సంలగ్నతతో ఆ పాపాన్ని భస్మం చేసుకోండి.

94 మీ ఎదురుగా ఎవరైనా వస్తే - నేను ఏదో పొందాను అని అనుభవం చేసుకోవాలి. అప్పుడే మీరు దేవి అయినట్లు.



Created by Universal Document Converter

**27-1-76**

**95** శరీర కర్మభోగం శూలం కంటే పెద్దది అయినా సదా సాక్షి స్థితిలో ఉంటే కర్మభోగానికి వశం అవ్వరు. అప్పుడు కర్మభోగం శూలం నుండి ముల్లుగా అనుభవం అవుతుంది. భవిష్యత్తులో జన్మజన్మాంతరాలు కర్మభోగం నుండి ముక్తి అయిపోతాం అనే సంతోషం; కర్మభోగాన్ని సమాప్తి చేసే ఔషధం.

**7-2-76**

**96** సంపూర్ణ అహింసకులు అంటే సంకల్పం ద్వారా కూడా ఏ ఆత్మకి దు:ఖం ఇవ్వకూడదు మరియు తీసుకోకూడదు. దు:ఖం తీసుకోవటం కూడా హింసయే.

**97** డ్రామాలో ప్రతీ విషయము ప్రతీ దృశ్యము నిశ్చితము. కనుక నిశ్చింతగా ఉండండి, నిశ్చయబుద్ధి కలిగి ఉండండి. ఎందుకు? ఏమిటి? అనే చింతలోకి రాకండి.

**98** మహారథీలు అనగా మహాన్ పురుషార్థీలు. సాక్షి స్థితిలో ఉంటారు. త్రికాలదర్శిగా ఉంటారు. వారి నోటి నుండి ఏ మాట వస్తే అది సిద్ధిస్తుంది. సిద్ధి స్వరూపులు. వికర్మల ఖాతా ఉండదు, వ్యర్థ ఖాతా ఉండదు.

**99** ఆత్మిక పరివారంలో ఆత్మీయతతో కాకుండా దేహాభిమానంతో సంబంధం పెట్టుకుంటే అది యదార్థ సంబంధం కాదు.

**100** సంగమయుగం విశేష యుగం ఎందుకంటే ఏ విశేషతలు ఇతర యుగాల్లో లేవో ఆ విశేషతలన్నీ సంగమయుగంలో ఉన్నాయి. ఉదాహరణకి రెండు లడ్డూలు ఒకచేతిలో పట్టవు అలాగే కర్మ - ధర్మం కలిసి ఉండవు అంటారు కానీ సంగమయుగంలో కర్మ ధర్మం కలిసి ఉంటాయి. అసంభవం సంభవం అవుతుంది.

**11-2-76**

**101** ఇతరులను మార్చటం కాదు, స్వయం మారాలి. మహావీరులుగా అవ్వాలి కానీ మల్లయుద్ధ వీరులుగా కాదు. మల్లయుద్ధం అంటే ఏదైనా విషయం అంటే దాని గురించే సంకల్పాలు నడవటం. ఇలా ఎందుకు చేశారు? ఇలా ఎందుకు అన్నారు? ఇలా వాచాలో లేదా మనస్సులో యుద్ధం చేయకూడదు.

## ---1977---

**12-01-1977**

**102** ఎవరైతే కష్టంతో బలి అయినా, నియమ ప్రమాణంగా బలి అయినా, వాటిని బాబా స్వీకరించరు. అవి వ్యర్థ, పాప ఖాతాలో జమ అయిపోతాయి. మనస్సు యొక్క స్నేహంతో చేస్తేనే బాబా స్వీకరిస్తారు, పుణ్యఖాతాలో జమ అవుతాయి. బుద్ధికి భోజనం - సంకల్పాలు. శ్రేష్ఠ సంకల్పాల ద్వారా ఆత్మ శక్తిశాలిగా తయారవుతుంది.

**18-01-1977**

**103** యజ్ఞంలో ఆదిలో, మధ్యలో, అన్ని రకాల ఆత్మలు పాత్ర అభినయిస్తాయి. కానీ అంతిమంలో సత్యమైన మనస్సు గల బ్రాహ్మణ ఆత్మల ద్వారా మాత్రమే యజ్ఞ సమాప్తి అవుతుంది.



Created by Universal Document Converter

**05-02-1977**

104 ఇతరుల లోపాలను చూసేవారు శివబాబాతో సంబంధం జోడించలేరు. పేరు గౌరవాలు కోరుకోవటం, సాధనాలు స్వీకరించటం, ఇతరుల లోపాలు చూడటం వంటివి త్యాగం చేయండి. ఇది అంతిమ కోర్సు. ఈ కోర్సులో పాస్ అవ్వటం కొరకు సమయం ఆగి వుంది.

**28-04-1977**

105 సంకల్పంలో కానీ, స్వప్నంలో కానీ ఏ దేహధారీపైన అయినా మనస్సు యొక్క తగుల్పాటు ఉంటే అలౌకిక సౌభాగ్యానికి మహాపాపం. ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనేవారే సౌభాగ్యవంతులు.

**30-04-1977**

106 ఎవరైతే బాబాతో స్నేహం చేస్తారో వారి స్నేహమే చేయాలి. ఒకవేళ సగం కులం బ్రాహ్మణులతో స్నేహం చేస్తే అనగా మురళీపై సంలగ్నత లేనివారు, సత్యమైన స్నేహితుడైన శివబాబా నుండి తొలగిపోతారు.

**03-05-1977**

107 ఉన్నతోన్నతమైన అనాది సంగమయుగి నియమం ఏమిటంటే ఒకటికి లక్షరెట్లు ప్రాప్తి మరియు పశ్చాత్తాపం. ఈ ఈశ్వరీయ యంత్రం స్వతహాగా నడుస్తూ ఉంటుంది. పిల్లలు ఎవ్వరూ తెలుసుకోలేరు. శివబాబా స్థూలంగా క్షమించానని చెప్పరు. ఇది ఆటోమేటిక్‌గా నడిచే కర్మల గుహ్యగతి యంత్రం.

108 కొంతమంది శివబాబా తోడును మరియు సహయోగాన్ని తీసుకునే ధైర్యం లేక వేరే వారి నుండి సహయోగం తీసుకుంటారు. అప్పుడు శివబాబాకు విడాకులు ఇచ్చినట్లే. కోట్లలో కొద్దిమంది తుఫానులను డ్రామా యొక్క కానుకగా భావించి, ఆత్మల యొక్క స్వభావ సంస్కారాల యొక్క అలజడిని కూడా డ్రామాగా భావించి సాక్షిగా అయ్యి బాబా తోడును, సంబంధాన్ని అనుభవం చేసుకుంటున్నారు.

109 బాబా పిల్లలుగా అయ్యి, సత్యమైన స్థానం యొక్క నివాసీయులు అయ్యి ఆ స్థానంలో కొద్దిగానైనా అసత్య కర్మ చేస్తే శిక్ష చాలా కఠినంగా జరుగుతుంది. బ్రాహ్మణ పరివారంలో లేదా బ్రాహ్మణ భూమిలో ఉండలేరు. స్వయానికి స్వయమే శిక్షను అనుభవిస్తారు.

**16-05-1977**

110 నిశ్చయబుద్ధి పిల్లలకు శివబాబా తన సర్వ సంపత్తి సహితంగా బలిహారం అయిపోతారు.

**19-05-1977**

111 కౌరవసేన అంటే మాయ యొక్క రకరకాల స్వరూపాలు కలవారు. ఆ సమయంలో పరమాత్మ తోడుగా ఉన్నారని మనకి మనం అనుకుంటే ఒక్క క్షణంలో కౌరవసేన యొక్క మాయలు అన్నీ భస్మం అయిపోతాయి.

**02-06-1977**

112 పూర్వీకులైన మీ ఆధారంగా సృష్టి యొక్క సమయం మరియు ఆత్మల యొక్క స్థితి



Created by Universal Document Converter

తయారవుతుంది. మీరు ఏ కర్మ చేస్తారో అది స్వయానికే కాకుండా విశ్వంపై కూడా ప్రభావం పడుతుంది. ఇంత ధ్యాస పెట్టుకుని కర్మను చేయండి.

**28-06-1977**

113 వెనుకటి జన్మల కర్మలఖాతా పూర్తి చేసుకోవడం సులువే. కానీ బ్రాహ్మణులుగా అయ్యి బ్రహ్మాకుమారులుగా పిలువబడుతూ విశ్వకళ్యాణకారి విశ్వసేవాదారిగా పిలువబడుతూ, వికల్పాలు లేదా వికర్మలు చేసినట్లయితే ఆ భారం వందరెట్లు ఎక్కువగా ఉంటుంది. సంస్కారాలకు, స్వభావాలకు, బుద్ధి యొక్క అభిమానానికి, పేరు గౌరవం కావాలనే స్వార్థానికి, నిర్లక్ష్యానికి సోమరితనానికి వశం అయ్యి చేసినవన్నీ భోజాగా లేదా పాపఖాతాగా జమ అవుతుంది. వీటిలో దేనికి వశమై సేవ చేసినా అది శివబాబా పేరుకు డిస్-సర్వీస్ అవుతుంది. అంతకు ముందు పది మంచి సర్వీసులు చేసారనుకోండి పైన చెప్పిన విషయాలలో ఏ ఒక్కదానికి వశం అయినా అంతకుముందు చేసిన సర్వీసు యొక్క మంచి ఫలం సమాప్తి.

**30-06-1977**

114 బాప్‌దాదా శ్రేష్ఠ పదవి పొందేటందుకు, సర్వులకి స్నేహీగా అయ్యేటందుకు స్వయాన్ని మార్చుకోండి అని శిక్షణ సదా ఇస్తారు. కానీ స్వయాన్ని మార్చుకోవటానికి బదులు పరిస్థితులను, ఇతర ఆత్మలను మార్చటానికి ఆలోచిస్తున్నారు. వీరు మారిపోతే నేనూ మారిపోతాను. పరిస్థితి మారిపోతే నేనూ మారిపోతాను. ఏదైనా ప్రాప్తిస్తే మారిపోతాను. సహయోగం లేదా ఎవరైనా తోడు వస్తే మారిపోతాను. దీని ఫలితం ఏమిటి? ఎవరైతే దేని ఆధారంగా పరివర్తన అయ్యారో వారి జన్మ జన్మల ప్రాలబ్దం కూడా ఆ ఆధారంతోనే ఉంటుంది. వారి సంపాదన అంతా ఏ విషయంలో ఎవరిని ఆధారంగా తీసుకున్నారో వారికి కొంచెం భాగం వెళ్ళిపోతుంది. స్వయం యొక్క ఖాతా జమ అవ్వదు. అందువలన జమా అయ్యింది అనే సంతోషం నుండి శక్తి నుండి వంచితం అయిపోతారు. అందువలన సదా లక్ష్యం ఉంచుకోండి - స్వయం పరివర్తన అవ్వాలని. నేను విశ్వానికి ఆధారమూర్తిని ఒక్క బాబా తప్ప అల్పకాలిక ఆధారాలన్నీ సమయానికి వదిలేస్తాయి. వినాశి, కదిలించే ఆధారాన్ని ఆధారం చేసుకుంటే స్వయం కూడా ఎప్పుడో ఒకప్పుడు అలజడి అవుతారు. ఒకటి సమాప్తి అయితే ఇంకొకటి పుడుతుంది. దీనిలోనే శక్తి అంతా వ్యర్థం అయిపోతుంది.

## ---1978---

**18-01-1978**

115 ఎక్కడ బ్రాహ్మణుల సంఘటన ఉంటుందో అదే మధువనం. ప్రతీ విదేశీ స్థానాన్ని మధువనంగా చేయండి. బాప్‌దాదా కూడా అక్కడకు వస్తారు. ఎందుకంటే బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ, మధువనంలోనే రావడం అయినప్పటికీ, ఎక్కడ మధువనమో అక్కడ బాప్‌దాదా ఉంటారు. ముందుముందు చాలా అద్భుతాలు చూస్తారు.



Created by Universal Document Converter

**01-04-1978**

116 వాస్తవానికి ఇప్పుడు సేవ చేసారు. డ్రామా ప్లాన్ అనుసారంగా సంపూర్ణ ఫలం కూడా ఇప్పుడే వస్తుంది. కానీ, సగం ఫలమే ఎందుకు వస్తుంది అంటే ఒక్కొక్కసారి బాబా యొక్క గుణగానం, ఒక్కొక్కొసారి మీ గుణగానం జరుగుతున్న కారణంగా, ఈ స్వార్థపూరితమైన పక్షి ఫలాన్ని తినేస్తుంది. అన్నింటికంటే సూక్ష్మాతిసూక్ష్మమైన ఈ త్యాగం ఎవరు చేస్తారో వారి ముందు జయజయకారాలు వస్తాయి.

**03-12-1978**

117 సంకల్పం ద్వారా కూడా పాపం వస్తుంది. అనగా సంకల్పంలో స్వయం యొక్క బలహీనత మాటిమాటికీ జ్ఞాపకం వస్తుంది అంటే పాపం తయారవుతుంది. ఇతరాత్మ పట్ల సంకల్పంలోనైనా కానీ ఏ వికారానికైనా వశీభూతమైన వృత్తి ఉంటే అది కూడా మహాపాపం. ఇతర ఏ ఆత్మ గురించి అయినా వ్యర్థంగా మాట్లాడితే అది కూడా పాపఖాతాలో జమ అవుతుంది. అలాగే కర్మ అంటే సంబంధ సంప్రదింపుల ద్వారా ఎవరి గురించి అయినా శుభ భావనకు బదులు ఇక ఏ భావన ఉన్నా అది కూడా పాపఖాతాలోకి జమ అయిపోతుంది. ఎందుకంటే ఇది కూడా వారికి దు:ఖం ఇవ్వటం వంటిది. బాబా వారిగా అయిన తరువాత లెక్కలేనంత పుణ్యంతో పాటు పాపానికి కూడా వందరెట్లు, వేయిరెట్లు శిక్ష ఉంటుంది. మీలో పాపం భారం ఉంటే ఇతరాత్మలను పుణ్యాత్మగా ఎలా చేయగలరు? వ్యర్థం వినకండి, వినిపించకండి. సదా శుభ మాటలనే మాట్లాడండి.

**12-12-1978**

118 ఒకవేళ మీ సహయోగి అక్కయ్య లేదా అన్నయ్య లేదా పరివారంలోని ఆత్మలు, తెలివి తక్కువతనంతో అమాయకంగా అల్పకాలిక వస్తువులను సదాకాలిక ప్రాప్తిగా భావించి అనగా అల్పకాలిక పేరు, గౌరవాలను, ప్రాప్తిని మీ ద్వారా కోరుకుంటే ఆ సమయంలో మీరు నిర్మానంగా ఉండి, వారికి గౌరవం ఇస్తే, పరోపకారిగా అయిపోతారు. అంతిమ సంపూర్ణ స్థితి పరోపకారి మరియు ఉపరామ్.

## ---1979---

119 **25-01-1979**

జ్ఞానంపై గౌరవం ఉంటే ఆది నుండి ఇప్పటి వరకు ఏదైతే మహావాక్యాలు విన్నారో, వాటన్నింటిపై అచంచల నిశ్చయం ఉండాలి. ఎలా అవుతుంది, ఇలా చేస్తే ఏమౌతుంది అనే ప్రశ్నలు ఉత్పన్నమవ్వకూడదు. విషయం తెలియక సంశయం వస్తే అది వేరే విషయం. అంతా తెలిసిన తర్వాత సంశయం ఉంటే జ్ఞానాన్ని అగౌరవపరచినట్లే! 1. ఆ వాక్యాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ప్రశ్నలు వస్తాయి 2. జ్ఞానం అర్థం అయిన తర్వాత సూక్ష్మ సంశయం వస్తే ఆ సంకల్పం ఏ ఖాతాలో జమ అవుతుందో పరిశీలించుకోండి. అది శివబాబాను మరియు బాబా జ్ఞానాన్ని అగౌరవపరచే ఖాతాలోకి జమ అవుతుంది.



Created by Universal Document Converter

**14-11-1979**

120 కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు - సంగమయుగంలో చేసింది భవిష్యత్తు ప్రాలబ్ద జీవితంలోకి వస్తుంది అని. కానీ శివబాబా యొక్క ప్రతిజ్ఞ - ఒకటి ఇవ్వండి. లక్ష పొందండి. ఈ ప్రతిజ్ఞ ఈ సంగమయుగ సమయంలోనిదే! త్యాగం కంటే భాగ్యం గొప్పది. ఇంత త్యాగం చేసాను అని భావిస్తే భాగ్యం సమాప్తి అయిపోతుంది. సంగమయుగంలో ఈ త్యాగం ద్వారా వచ్చిన భాగ్యాన్ని తిరిగి త్యాగం చేస్తేనే భవిష్య ప్రాలబ్ద జీవితం తయారవుతుంది. కావున ఇప్పుడిప్పుడే చేయాలి మరియు ఇప్పుడిప్పుడే పొందాలి.

**15-12-1979**

121 పాండవుల యొక్క స్మృతిచిహ్నం హనుమంతుడు. అంతిమంలో హనుమంతుని వద్ద వైష్ణవీదేవి దగ్గర క్యూ ఉంటుంది. వైష్ణవీదేవీ జ్వాలారూపీ తపస్వీ ఆత్మ. హనుమంతుడు ఆజ్ఞాకారీ, నమ్మకదారీ, విశ్వాసపాత్రుడు. రోజురోజుకీ వీరివద్ద క్యూ పెరిగిపోతుంది.

**26-12-1979**

122 వికారాల యొక్క పరివర్తన - కామవికారం శుభ కామన రూపంలో మీ పురుషార్థంలో సహయోగి అవుతుంది. క్రోధాగ్ని ఆత్మిక నషాగా మరియు సంతోషంగా మారిపోతుంది. మరియు సహనశక్తిరూపంలో పరివర్తన అయిపోతుంది. ఆ అగ్ని మనల్ని కాల్చకుండా, మన పాపాలను భస్మం చేస్తుంది. లోభ వికారం అనాసక్త మరియు నిమిత్త భావనలోకి మారిపోతుంది. అతీత స్థితి మరియు బేహద్ వృత్తి యొక్క రూపంలోకి మారిపోతుంది. కావాలి కావాలి అనేటందుకు బదులు ఇతరులకు ఇవ్వాలి ఇవ్వాలి... ఇచ్ఛామాత్రం అవిద్య స్వరూపంగా మారిపోతుంది. దాత స్వరూపంలోకి పరివర్తన అయిపోతుంది. మోహ వికారం యుద్ధం చేయటానికి బదులు స్నేహ రూపంలోకి పరివర్తన అయిపోతుంది. అలాగే అహంకారం దేహాభిమానిగా, స్వ-అభిమానిగా (ఆత్మాభిమానిగా) పరివర్తన చెందుతుంది. తరువాత ప్రకృతి కూడా పరివర్తన అయిపోతుంది.

## ---1980---

**16-1-1980**

123 స్వార్థం అంటే మన మనస్సుకి ప్రియమైనది. విశ్వకళ్యాణార్థం అయితే ప్రభువుకి ప్రియమైనది, లోకానికి ప్రియమైనది. కనుక ఏ సంకల్పం వచ్చినా, ఏ కర్మ చేస్తున్నా ఇది ప్రభువుకి ప్రియమేనా అని ఆలోచించండి. ఎందుకంటే బాబాకి ప్రియమైనది లోకానికి ప్రియమవుతుంది. ఎందుకంటే లోకంలో అందరికీ భగవంతుడంటే ప్రియం. అందువలనే రకరకాల భాషల్లో ఒక్క పరమాత్మనే అందరు పిలుస్తున్నారు. ధర్మాత్మలకి ధర్మపితలంటే ప్రియం కానీ ధర్మపితలకి పరమాత్మ అంటే ప్రియం. కనుక ఏది బాబాకి ఇష్టమో అది లోకానికి కూడా ఇష్టమవుతుంది.

124 అందరు బాబా పిల్లలే కానీ రెండు రకాలు 1. చేసేవారు 2. చేయాలి చేయాలి అని అనుకునేవారు. ఎవరైతే చేస్తారో వారు హా హా కారాల నుండి రక్షింపబడతారు.



Created by Universal Document Converter

చేయాలనుకుంటున్నాం అనేవారు అప్పుడప్పుడు విఘ్నాలలో హా హా కారాలు చేస్తారు.

125 ఇప్పటి సేవాకేంద్రాలే భక్తి మార్గంలో తీర్థస్థానాలుగా పూజింపబడుతున్నాయి. మీరందరు జ్ఞాన నదులై సేవ చేస్తున్నారు కనుకే గంగ, యమున, సరస్వతి, గోదావరి నదులు పూజలందుకుంటున్నాయి.

ఈరోజుల్లో ప్రపంచంలో అశుద్ధ ఆలోచనలు అనే దుర్వాసన ఎక్కువగా ఉంది. మీరు సుఖము, శాంతి, ప్రేమ, ఆనందం అనే సువాసనలు వెదజల్లండి.

**22-1-1980**

126 పాత శరీరం యొక్క కళ్ళ ద్వారా ఈ పాత ప్రపంచంలోని వస్తువులను చూస్తూ కూడా చూడకూడదు. ప్రవృత్తిలో ఉంటూ పర వృత్తిలో (అతీతంగా) ఉండాలి. ఆత్మజ్ఞానులు మహానాత్మలు మన సోదరీసోదరులు కానీ పరమాత్మ మన తండ్రి. వారసత్వం తండ్రి నుండే లభిస్తుంది. కనుక తండ్రితో సంబంధం జోడించండి.

**23-1-1980**

127 బ్రాహ్మణ జీవితంలో పురుషార్థం యొక్క నెంబర్ పవిత్రతపై ఆధారపడి ఉంటుంది. స్వప్నంలో కూడా అపవిత్రతను రానివ్వనివారే అష్టరత్నాలు. పవిత్రత వారికి సహజ సంస్కారంగా ఉంటుంది. పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. పరమపూజ్య సంస్కారం కలిగి ఉంటారు. వారే అష్టరత్నాలు మరియు భక్తులకు ఇష్టదేవతలు. అష్టశక్తుల ప్రత్యక్ష స్వరూపమే అష్టరత్నాలు.

128 అపవిత్ర సంకల్పాల బీజాన్ని యోగాగ్నిలో కాల్చండి. అర్థకల్పం వరకు ఫలం ఇవ్వకూడదు. ఎవరైనా చెడు పని చేస్తుంటే వారిపై దయ చూపించటం అంటే మాయపై దయ చూపించటం. ఎవరితో అయినా తగుల్పాటు ఉంటుంది అప్పుడు వారు తప్పు చేస్తున్నా మీరు దయ చూపిస్తారు, నియమం చెప్పరు. ఇదే మాయపై దయ చూపించటం. ఇలాంటి దయాహృదయులు అవ్వకండి.

## ---1981---

**25-03-1981**

129 బ్రహ్మాబాబాను అనుసరించటంలో చాలా గుహ్యగతి ఉంది. జన్మ తీసుకున్నది మొదలు, సేవా జీవితం వరకు బ్రహ్మాబాబాను ఎంత వరకు అనుసరించారు? అంతిమ జీవితం వరకు కూడా బాబాను అనుసరించాలి, స్థాపనా కార్యంలో ఎంత సమయం సహయోగి అయ్యారు? ఎంతశాతం సహయోగి అయ్యారు? పాలనా కార్యంలో ఎంతవరకు అనుసరించారు. మీ యొక్క మరియు ఇతరుల యొక్క విఘ్నాల సమయంలో ఎంత వరకు బాబాను అనుసరించారు. వీటన్నింటి మార్కుల మొత్తం లెక్కతో నెంబర్ తయారవుతుంది.

**27-03-1981**

130 ఎప్పుడైనా ఏదైనా సభలో మీరు ఉపన్యాసం బాగా చెప్పాలంటే కేవలం నిమిత్తంగా భావించి



Created by Universal Document Converter

పవర్ హౌస్ అయిన శివబాబాతో సంబంధం జోడించి కూర్చోండి. అప్పుడు చూడండి, బాబాయే మీ ద్వారా ఉపన్యాసం చెప్పించగలరు. మీరు ఎక్కడ పాదం పెట్టినా ఎవరొకరు జ్ఞానంలోకి వచ్చి స్వర్గ ప్రాప్తిని పొందుతారు. పరివారం ద్వారా సంతుష్టం అవ్వాలి అంటే మీరు దాతగా అయ్యి, ఇస్తూ వెళ్ళండి. తిరిగి వాళ్ళు ఇవ్వలేదనే భావనలో ఉండకండి. మీరు 100సార్లు ఇచ్చారు, వారు ఒక్కసారి కూడా ఇవ్వలేదని చింతించకండి. మీరిచ్చింది మీకు జమ అయిపోతూ ఉంటుంది.

131 బాబాకు ఇష్టమైనవారిగా అవ్వాలంటే శివబాబా చాలా అమాయకుడు. బాబా కేవలం సత్యానికే రాజీ అవుతారు. లోపల బయట కూడా సత్యంగా ఉండాలి. మన మనస్సుకు ఇష్టమైనవారిగా అవ్వాలి అంటే మన్మతంపై నడవకుండా శ్రీమతంపై నడవాలి. సంకల్పం చేసినా, మాట్లాడినా, కర్మ చేసినా శ్రీమతంపై నడవాలి. బాబా నిరాకారుడు కావున మాకు సహయోగం కొరకు ఎవరోకరి తోడు కావాలి అనుకుంటున్నారు. నిజానికి బాబా నిరాకారుడే, కానీ మీరు మనస్ఫూర్తిగా పిలిస్తే శివబాబా హాజరైపోతారు. మీకు నిరంతరం బాబా మరియు నేను కంబైండ్ అనే స్వరూపం అనుభవం అయితే, రోజురోజుకి బుద్ధి ద్వారా కాకుండా, బాబా ఎదురుగా వచ్చి మీ చేయి పట్టుకున్నట్లు అనుభవం అవుతుంది. శివబాబా మీ కళ్ళ ముందు నుండి తొలగరు. ఇతరులను కలవడంలో ఆలస్యం అవుతుందేమో కాని, బాబా హాజరు అవ్వడంలో ఆలస్యం ఉండదు.

**02-03-1981**

132 సంగమయుగం యొక్క ఆయుష్షు ఎలాగైతే చిన్నదో అదేవిధంగా సేవ యొక్క అవకాశం కూడా కొద్ది సమయమే లభిస్తుంది. ఎవరైనా 60 సం॥లు సేవ చేసారనుకోండి. 5000 సం॥రాలలో 60 సం॥లు తీసివేస్తే మిగిలినదంతా ప్రాప్తే. గమనించండి - పురుషార్థం యొక్క సమయం చాలా తక్కువ కానీ ప్రాప్తి యొక్క ఫలం చాలా చాలా ఎక్కువ.

**05-04-1981**

133 కర్మ చేస్తూ ధర్మాన్ని వదలకండి. ఉయల ఉగేటప్పుడు రెండు త్రాళ్ళు సమానంగా ఉండాలి కదా. అలాగే ధర్మంగా కర్మ చేసేవారు ఆనంద ఊయల్లో ఊగుతారు.

134 ఎవరైతే స్వయం వంగి ఉంటారో వారే మహానత కల్గిన మహాన్ ఆత్మలు. అనేకుల కోసం వంగటం మహానత.

జ్ఞాన మనన శక్తి ద్వారా మాత్రమే ఆత్మ శక్తిశాలిగా అవుతుంది మరియు అనుభవశక్తిని సంపాదించుకుంటుంది.

**14-10-1981**

135 33కోట్లు ఆత్మలు భాగ్యశాలురే. అందులో కొద్దిమందే సౌభాగ్యశాలి అనగా 100 మార్కులు తెచ్చుకున్నారు. అందులో కొద్దిమంది పదమాపద భాగ్యశాలురు. పదమాపద అనగా కోటానుకోట్ల భాగ్యవంతులు. పని నాది - పేరు బాబాది అనుకునేందుకు బదులు పని బాబాది - పేరు నాది అనుకుంటున్నారు. బాబా మమ్మల్ని యజమానులుగా చేసారని



Created by Universal Document Converter

లా మీ చేతుల్లోకి తీసుకుని చేసిన బాబాని మర్చిపోతే ఒక్క ఖజానా కూడా లభించదు.

**27-10-1981**

136 **136.** ఈ ప్రకృతి భవిష్యత్తు యొక్క రిహార్సల్ మీకు ఇక్కడే అంతిమంలో చూపిస్తుంది. నలువైపులా ఎంత ఏ తత్వం ద్వారా అలజడి వచ్చినా కానీ ప్రకృతిపతులైన మీరు ఉన్నచోట ప్రకృతి దాసీ అయ్యి సేవ చేస్తుంది. కేవలం మీరు ప్రకృతిజీత్‌లుగా అవ్వండి చాలు. ఎక్కడ ప్రకృతీజీత్ బ్రాహ్మణుల యొక్క పాదం ఉంటుందో, స్థానం ఉంటుందో అక్కడ ఏ నష్టం జరగదు. ఒకటి రెండు ఇళ్ళు ముందు నష్టం జరుగుతుంది కానీ మీరు రక్షణగా ఉంటారు. ఇది జరుగుతుంది. తుఫాన్ వస్తుంది, భూకంపం వస్తుంది అని ఎదురుగా కనిపిస్తుంది. కానీ, వారికి శూలంలా ఉంటుంది, మీకు ముల్లులా అనిపిస్తుంది. అక్కడ అరుస్తూ ఉంటారు, ఇక్కడ మీరు అచంచలంగా ఉంటారు. అందరు స్థూల సూక్ష్మ సహయోగం తీసుకోవడానికి మీ దగ్గరకు పరుగు పెడతారు. మీ యొక్క స్థానం రక్షణాస్థానంగా అవుతుంది. అప్పుడు అందరి నోటి నుండి ఓహో ప్రభు! నీ యొక్క లీల అంతులేనిది అనే మాట వస్తుంది. ధన్యులు! ధన్యులు! మీరు పొందారు. మేము తెలుసుకోలేదు, పోగొట్టుకున్నాము...ఈ మాట నలువైపుల నుండి వస్తుంది. అప్పుడు మీరేం చేస్తారు? విధాత యొక్క పిల్లలు, విధాత మరియు వరదాత అవుతారు. కానీ దీనిలో ఎవరైతే ఇప్పటినుండి అంతిమం వరకు అంటే స్థాపన యొక్క ఆది నుండి ఇప్పటి వరకు సహయోగం యొక్క భావంలో ఉంటారో, విరోధభావంలో ఉండరో, అంగీకరించడం, అంగీకరించకపోవటం ఇది వేరే విషయం. కానీ, ఈశ్వరీయ కార్యంలో లేక ఈశ్వరీయ పరివారం పట్ల విరోధ భావానికి బదులు కార్యం మంచిది లేక కార్యకర్త మంచివారు, ఇదే కార్యం పరివర్తన చేస్తుంది. ఇలా రకరకాలుగా సహయోగం యొక్క భావన కలిగినవారు, అటువంటి అవసర సమయంలో ఈ భావనకి ఫలంగా సమీప నెంబర్‌లో ప్రాప్తి యొక్క అనుభవం చేసుకుంటారు. అలాగే రక్షణకు అధికారి అవుతారు. ఇక ఈ భావనలో శాతం ఉన్నవారు ఆ శాతం ప్రకారం రక్షణ యొక్క బిందువు పొందుతారు. ఇక మిగిలిన వారు అంటే వీరి కార్యం ఏమిటో చూస్తాము లేక మీకు ఏమి లభించిందో చూస్తాము, ఏదైనా జరిగినప్పుడు చూస్తాము - ఇలా సమయం యొక్క నిరీక్షణలో ఉండేవారు, రక్షణ తీసుకోవడానికి కూడా అధికారిగా కాలేరు. ఆ సమయంలో కూడా చూస్తూనే ఉండిపోతారు. మాకు ఎప్పుడు అవకాశం వస్తుందో అనే నిరీక్షణలోనే ఉండిపోతారు మరియు ఇలా దూరంలో నిరీక్షణలో ఉండే ఆత్మలకు కూడా మీరు మాస్టర్ జ్ఞానసూర్యులు అయ్యి, శుభభావన, శ్రేష్ఠకామన యొక్క కిరణాలు విశ్వకళ్యాణకారీ అయ్యి నలువైపుల వ్యాపింపచేస్తారు. అప్పుడు ఎంత విరోధి ఆత్మలైనా తమ పశ్చాత్తాపం యొక్క అగ్నిలో స్వయం కాలిపోతూ అశాంతిని అనుభవం చేసుకుంటారు మరియు మీరు శీతలదేవీలుగా అయ్యి దయ, కరుణ యొక్క శీతల కిరణాల ద్వారా విరోధి ఆత్మలను కూడా శీతలంగా చేస్తారు. ఆ సమయంలో వారు మీకు భక్తులై ఓ మాతా! ఓ మాతా! అంటూ విరోధికి బదులు మీ భక్తులు అయిపోతారు. వీరే మీ అంతిమ భక్తులు. కనుక విరోధి ఆత్మలకు



Created by Universal Document Converter

కూడా అంతిమంలో భక్తి యొక్క బిందువు తప్పకుండా ఇస్తారు. వరదాని అయ్యి భక్త భవ! యొక్క వరదానం ఇస్తారు. ఎందుకంటే విరోధులైనా మీ యొక్క సోదరాత్మలే కదా!

**29-10-1981**

**137** సత్యయుగంలో విశ్వ మహారాజులు లేదా రాజవంశీయులు ఒకసారి ధరించిన వస్త్రాలు మరలా ధరించరు. దేవాత్మలు కలియుగం చివరిలో అష్టశక్తులు కోల్పోతారు, అప్పుడే శివబాబా వచ్చి, కోల్పోయిన శక్తులను ప్రసాదిస్తారు. కనుక ఈ సమయంలో మీ తనువు, మనస్సు, ధనాన్ని సఫలం చేసుకోండి! సఫలం చేసుకోండి! సఫలం చేసుకోండి - సఫలతను పొందండి. కొంతమంది పిల్లలు శివబాబాకు ఇవ్వటంలో వయ్యారాలు చూపిస్తున్నారు. శివబాబా ఏదొక విధి ద్వారా బలవంతంగా తీసుకోగలరు కానీ దాని ఫలం ఉండదు. గుర్తుంచుకోండి! అవినాశి తండ్రికి ఇవ్వటం అంటే, అవినాశి ఖజానాలో దాచుకోవడం. ఒకటికి కోటి రెట్లు అయ్యి అన్ని యుగాల్లో, అన్ని జన్మలందు తిరిగి శివబాబా ఇచ్చేస్తారు. భగవంతుని పేరుతో చేస్తే భగవంతుని నుండి సహయోగం తప్పక లభిస్తుంది. భగవంతుని పేరుని వాడుకోకూడదు, భగవంతుని పేరుని ప్రత్యక్షం చేయాలి. సదా స్మృతి ఉంచుకోండి, నేను భగవంతుని సేవాదారిని, నేను చేసానని కాదు, భగవంతుడు నా ద్వారా చేయించాడు అనే భావనలో కష్టం - నష్టం, వ్యతిరేకం - విఘ్నం అన్నీ సమాప్తి అయిపోతాయి. అప్పుడు సదా ఆనంద స్వరూపులుగా తయారు అవుతారు. భగవంతుని పిల్లలై భగవంతుని వేరు చేసి సేవ చేస్తే శిక్షలు కూడా అనుభవించవలసి వస్తుంది.

**23-11-1981**

**138** లౌకికంలో ఉంటూ అలౌకిక పాత్రను అభినయించే డబల్ పాత్రధారులు యొక్క మహిమ ఈరోజు చేస్తున్నారు. డబల్ పాత్రధారుల యొక్క ఒక విశేషత వర్ణన చేస్తున్నారు. కొంతమంది పిల్లలు ఎంత అనాసక్తంగా ఉంటున్నారంటే సంపాదించుకుంటున్నారు, ఆ సంపాదన ద్వారా ఆ సంపాదన ద్వారా సుఖసాధనాలను ఎంతగా కావాలంటే అంతగా సమకూర్చుకోవచ్చు, కానీ సాధారణంగా తింటున్నారు, సాధారణంగా నడుస్తున్నారు మరియు సాధారణంగా ఉంటున్నారు. మొదటి అలౌకిక సేవ కొరకు విశేషంగా ధనం తీస్తారు. లౌకిక కార్యం చేస్తారు, లౌకిక ప్రవృత్తి, లౌకిక సంబంధ, సంప్రదింపులు నిలుపుకుంటారు. విశాలబుద్ధి కలిగి ఉంటారు కనుక వారిని కూడా కోపగించుకోనివ్వరు. కానీ ఈశ్వరీయ సంపాదన యొక్క రహస్యాన్ని తెలుసుకుని రహస్యయుక్తంగా అయ్యి ధనం తీస్తారు. ఈ విశేషతలో గోపికలు (అక్కయ్యలు) కూడా తక్కువ కాదు. ఈవిధమైన గుప్త గోపికలు కూడా ఉన్నారు. లౌకికంలో ఆఫ్ పార్టనర్ అంటారు. కానీ బాబాతో వ్యాపారం చేయటంలో ఫుల్ పార్టనర్ అవుతున్నారు. ఇటువంటి సత్యమైన మనస్సు కలిగిన, విశాల హృదయులైన గోపికలు కూడా ఉన్నారు, పాండవులు కూడా ఉన్నారు. చెప్పాను కదా! ఈరోజు ఇటువంటి పిల్లల యొక్క పేర్లు లెక్క పెడుతున్నారు. అలాగే ఎకానమీ మరియు ఏక్‌నామీ పిల్లల యొక్క మాలను కూడా చూస్తారు - తమ సర్వ ఖజానాలు, సమయం, శక్తులు మరియు స్థూలధనం,



Created by Universal Document Converter

లౌకిక పొదుపు చేసి అలౌకిక కార్యంలో ఏవిధంగా ఉపయోగిస్తున్నారు అని. తమ విశ్రాంతి సమయాన్ని కూడా తమ కోసం ఉపయోగించుకోవటం లేదు. ధనం యొక్క సంపాదన ఉన్నప్పటికీ కూడా 75 శాతం అలౌకిక కార్యంలో ఉపయోగిస్తున్నారు, నిమిత్తమాత్రంగా లౌకిక కార్యాన్ని నిలుపుకుంటున్నారు. ఈవిధమైన త్యాగవంతులైన పిల్లలు సదా అవినాశి భాగ్యవంతులు అవుతారు. కానీ, ఈ విధమైన యుక్తీయుక్త పాత్రను అభినయించేవారు ఎక్కువ సంఖ్యలో లేరు. వ్రేళ్ళతో లెక్కపెట్టగలిగేంత మంది ఉన్నారు. అయినప్పటికీ డబల్ పాత్రను అభినయించే విశేష ఆత్మల యొక్క మహిమ తప్పకుండా వర్ణన చేయబడుతుంది. గుప్తదానమే మహాదానం. గుప్త మహాదాని యొక్క విశేషత - త్యాగాన్ని కూడా త్యాగం చేస్తారు. శ్రేష్ఠ కర్మకి ప్రత్యక్షఫలంగా సర్వుల ద్వారా మహిమ లభిస్తుంది. గౌరవం, పదవి అనే సీట్ లభిస్తుంది. ఈ సిద్ధి తప్పక లభిస్తుంది. ఎందుకంటే ఈ సిద్ధులు మార్గం యొక్క అజ్ఞాపత్రాలు కానీ అంతిమ గమ్యం కావు. అందువలన వీటిని త్యాగం చేసే త్యాగవంతులుగా, భాగ్యవంతులుగా అవ్వండి. దీనినే మహాత్యాగం అంటారు. ఇప్పుడిప్పుడే చేసారు, ఇప్పుడిప్పుడే తినేస్తే జమ ఏమవుతుంది? ఎందుకంటే సంగమయగం ప్రత్యక్ష ఫలం ఇచ్చే యుగం. భవిష్య ఫలం అయితే అనాది నియమం అనుసరించి లభించవలసిందే కానీ సంగమయగం వరదాని యుగం. ఇప్పుడిప్పుడే చేసారు ఇప్పుడిప్పుడే లభిస్తుంది. కానీ, ఇప్పుడిప్పుడే తినేయకూడదు. ప్రసాదంగా భావించి పంచి పెట్టేయండి లేదా బాబా ముందు భోగ్ చేసేయండి. అప్పుడు ఒకటికి కోటిరెట్లు జమ అవుతుంది. కనుక వ్యాపారం చేయటంలో తెలివైనవారిగా అవ్వండి. అమాయకులుగా అవ్వద్దు. విన్నారు కదా! వీరు రెండవ నెంబర్ వారు మంచిది! మూడవ నెంబర్ గురించి కూడా వింటారా? మూడవ నెంబర్‌వారు - సేవలో సహయోగిగా తక్కువగా అవుతారు. కానీ మొదట సీట్ తీసుకోవాలి అనుకుంటారు. సర్వ ఖజానాలు స్వయం యొక్క విశ్రాంతికి ఉపయోగిస్తారు.

139 మొదటి నెంబర్ వారు - ఏక్‌నామీ మరియు ఎకానమీ ఆత్మలు, రెండవ నెంబర్ వారు - సంపాదించుకుంటారు, తినేస్తారు మరియు మూడవ నెంబర్ వారు - సంపాదన తక్కువ, తినటం ఎక్కువ. ఇతరుల సంపాదన కూడా తినేసేవారిగా ఉంటారు. (1) శ్రేష్ఠ ఆత్మల భాగ్యం యొక్క లెక్క (2) త్యాగవాన్ పిల్లలు ప్రత్యక్ష ఫలాన్ని, సర్వప్రాప్తులను త్యాగం చేస్తారు, కానీ మూడవ నెంబర్ పిల్లలు వారి యొక్క లెక్క కూడా స్వయం స్వీకరిస్తారు. సంపాదించేవారు కాదు, కేవలం తినేవారిగా ఉంటారు. అందువలన నెంబర్‌వన్ పిల్లలు బరువు దించుకునేవారు, వీరు బరువు పెంచుకునేవారు. ఎందుకంటే శ్రమ చేసిన సంపాదనతో తినటం లేదు. ఇలా తినే, త్రాగే ఆత్మలను కూడా చూసారు.

**29-12-1981**

140 వైద్యులతో - కర్మభోగం యొక్క ఖాతాను పూర్తి చేసుకునేటందుకు స్థూల ముందు మరియు కర్మయోగిగా తయారుచేసే ఆత్మిక మందు కూడా ఇవ్వాలి. ఇప్పుడు అందరూ తమ కర్మలఖాతాను అనుభవించి సమాప్తి చేసుకుంటారు. మనస్సు ద్వారా లేదా శరీరం ద్వారా



Created by Universal Document Converter

అయినా పూర్తి చేసుకుంటారు. ఆత్మలన్నీ ముక్తిధామానికి వెళ్ళిపోతాయి కదా! అప్పుడు ఇక రోగులు ఉండరు, వైద్యులు ఉండరు. ఈ అభ్యాసం అయితే అంతిమం వరకు పని చేస్తుంది. వైద్యులు కూడా ఏమీ చేయలేని రోజులు వస్తాయి, అంతమంది రోగులు ఉంటారు. ఇక ఆ సమయంలో కేవలం మీ దృష్టి ద్వారా వారికి అల్పకాలికంగా వరదానాన్ని ఇచ్చి శాంతిని ఇవ్వగలరు అంతే! చాలామంది చనిపోతారు కూడా, చనిపోయిన వారిని కాల్చే సమయం కూడా ఉండదు. ఎందుకంటే ఇప్పుడు అతిలోకి వెళ్ళాలి కదా! అతి నుండి అంతం అయిపోతుంది. ఈనాటి వార్తలను బట్టి చూడండి - కొన్ని రోగాలు ఎంత తొందరగా వ్యాపిస్తున్నాయి. ఆ రోగానికి మందు కనిపెట్టే లోగానే కొందరు చనిపోతారు. అతిలోకి వెళ్తుంది కదా! ఎప్పుడైతే ఇలా జరుగుతుందో అప్పుడు డాక్టర్స్ కూడా అనుకుంటారు - మాకంటే శ్రేష్ఠమైనది ఏదో ఉంది. ఇప్పుడైతే అభిమానం కారణంగా ఆత్మ లేదు, ఏమీ లేదు అని అంటారు. అంతా వైద్యం ద్వారానే జరుగుతుంది అంటారు. మున్ముందు వారు కూడా అనుభవం చేసుకుంటారు. కొంచెం కూడా అదుపు చేయలేనప్పుడు ఇక దృష్టి ఎక్కడికి వెళ్తుంది? ఇప్పుడు ఇంకా క్రొత్త క్రొత్త రోగాలు కొన్ని రానున్నాయి. ఆ క్రొత్త రోగాలు క్రొత్త పరివర్తనను తీసుకు వస్తాయి. శాంతిశక్తి ముందు విజ్ఞానశక్తి తప్పక వంగుతుంది. విజ్ఞానంలో గొప్ప గొప్పవారు కూడా అప్పుడు నిరాశ అయిపోతారు. శాంతిశక్తి ఆత్మలైన మీ యొక్క కిరణాలు ఎక్కడైతే కనిపిస్తాయో అక్కడికే దృష్టి వెళుతుంది. మీ అణువుతోనే వారు అణుబాంబులు తయారు చేసారు. మిమ్మల్నే కాపీ చేసారు. ఆత్మ (అణువు) శక్తి లేకపోతే, అణుబాంబులు తయారు చేసేవారు ఎవరు?

## ---1982---

**22-01-1982**

**141** కామవికారం యొక్క అంశం - సదా బ్రహ్మాచారిగా ఉంటున్నారు కానీ ఏ ఆత్మపట్లనైనా విశేష తగుల్పాటు రూపంలో సూక్ష్మ స్నేహం ఉంటే, ఈ అదనపు స్నేహం అనేది కామవికారం యొక్క అంశం.అందరి పట్ల స్నేహమనేది సరియైనదే కానీ ఎగ్రస్ట్రా స్నేహమనేది కామం యొక్క అంశం.

క్రోధం యొక్క సూక్ష్మరూపం - అసహ్యించుకోవడం మరియు శాపం ఇవ్వటం. ఇతరాత్మల క్రోధం మిమ్మల్ని పడవేసేదిగా ఉండకూడదు.

లోభం యొక్క అంశం - ఇది అవసరం అందుకే కావాలి అని అంటారు. కానీ ఇది లోభం యొక్క సూక్ష్మరూపం ఎందుకంటే అవసరానికి కూడా హద్దు ఉంటుంది కదా!

మోహం యొక్క సూక్ష్మరూపం - ఇష్టమనిపించడం. **36** రకాల భోజనం ఇష్టం అనిపించాలి, ఎండిపోయిన రొట్టెలు కూడా ఇష్టం అనిపించాలి. భోజనాన్ని ఔషధంగా భావించాలి.

అహంకారం యొక్క సూక్ష్మరూపం - బాబా ఇచ్చిన విశేషతను నాదిగా భావించటం.



Created by Universal Document Converter

**12-03-1982**

142 సమయం తక్కువగా ఉన్న కారణంగా, ప్రాప్తి ఎక్కువగా పొందవలసిన కారణంగా, తనువు, మనస్సు ధనాన్ని వెనువెంట ఎక్కువగా ఉపయోగించుకోండి. ఎందుకంటే కొద్ది సమయంలో ఎక్కువ మార్కులు పొందే విధి ఈ సమయంలోనే ఉంటుంది. ధనానికి కూడా మార్కులు ఉంటాయి. ఆ మార్కులు జమ చేసుకోవడం ద్వారా నెంబరు ముందుకు వెళుతుంది. లౌకిక వ్యాపార వ్యవహారాలలో ఉంటూ, ఇంత బిజీ అయితే డ్రామా మిమ్మల్ని ఉద్యోగం చేయనివ్వదు. విడిపించేస్తుంది.

**14-03-1982**

143 కొన్నిసార్లు యోగంలో టచింగ్ వస్తుంది. ఆ టచింగ్; బాబా టచింగ్ అవునా కాదా అనేది ఎలా తెలుస్తుందంటే బాబా యొక్క టచింగ్ శక్తిశాలీగా ఉంటూ, ఆ శక్తి మనకు అనుభవం చేయిస్తుంది. ప్రయత్నం చేసిన వెంటనే సఫలత కూడా వస్తుంది.

144 కొంతమంది పిల్లలు నాలుగైదు సంవత్సరాలు జ్ఞానంలో ఉండి, తర్వాత వెనుకకు వెళ్ళిపోవడానికి కారణం ఏమిటి? కారణాలు - (1) సేవలో బిజీగా ఉంటూ స్వ పురుషార్థం యొక్క సమానత లేని కారణంగా వెనకకు వెళ్ళిపోతున్నారు. (2) తమలో దాచుకున్న ఒక బలహీన సంస్కారం నిమిత్త ఆత్మలకు చెప్పి తొలగించుకోలేని కారణంగా విరాతరూపంగా మారి వెళ్ళిపోతున్నారు. స్వయం సంస్కారాల యొక్క గొడవ వేరు, ఇతరుల సంస్కారాల యొక్క గొడవ వేరు. ఇతరుల సంస్కారాలతో గొడవ జరుగుతుంటే, దానినుండి వేరయిపోవడమే మంచిది. ఏ స్థానంలోనైనా సేవాఫలితం రావడంలేదు అంటే మొదట పరిశీలించుకోండి. ఆ ప్రదేశం యొక్క తేదాయా? లేక మీలో ఏదో లోపం ఉన్న కారణంగానా? మీలో లోపం ఉన్న కారణంగా అయితే మీ మనస్సు లోలోపల తినేస్తూ ఉంటుంది. అటువంటి సమయంలో ఒకరికొకరు సహయోగి అయ్యి ఫుల్‌ఫోర్సుతో తీవ్రపురుషార్థులుగా అయ్యి సేవ చేయండి.

**19-03-1982**

145 ఆత్మ యొక్క దర్పణం కర్మ. అనగా మీ ఆత్మను ఇతరులు చూడలేరు. సూక్ష్మశక్తియైన ఆత్మ స్థూలకర్మేంద్రియాల ద్వారా చేసే పనులను బట్టి అంచనా వేసి శ్రేష్ట ఆత్మ లేదా బలహీన ఆత్మ, త్యాగీ ఆత్మ లేదా స్వార్థపూరితమైన ఆత్మ, భక్తి ఆత్మ లేక జ్ఞానీ ఆత్మ అనేది తెలుసుకోవచ్చును.

**22-03-1982**

146 ధర్మశక్తి అంటే స్వయంలో ధారణాశక్తిని అనుభవం చేసుకుని కార్యంలోకి తీసుకురావడం. ధర్మశక్తి కల్గిన ధర్మాత్మల కర్తవ్యం - మనుష్య ఆత్మలను పరివర్తన చేయడం. ఈవిధంగా సాధారణ మానవుల నుండి కొందరు భౌద్ధులుగా, కొందరు క్రైస్తవులుగా, కొందరు మత సాంప్రదాయులుగా అయ్యారు. ధర్మశక్తి అంటే స్వయాన్ని మరియు ఇతరులను పరివర్తన చేసే శక్తి మరియు పరిపక్వతా శక్తి. ఉదాహరణకు, క్రీస్తును శిలువ వేసేటప్పుడు అచంచల స్థితిలో ఉండటమే పరిపక్వత. దాని ఆధారంగా ఎందరో మానవులు ఆ మతంలోకి పరివర్తన అవుతున్నారు.



Created by Universal Document Converter

**01-04-1982**

సేవలో ఇతరాత్మలను బాబాతో సంబంధం జోడింపచేయడం అనేది నియమం (శ్రీమతం) లేదా సేవలో బాబా పేరును ఉపయోగించి తమ దగ్గరగా చేర్చుకోవడం (స్వమతం) ఒక విధమైన సేవ. అందుకే రెండు రకాల మాలలు తయారయ్యాయి. రెండు రకాల మాలల్లో కూడా నెంబర్ ఉంటుంది.

**03-04-1982**

అన్నీ వదిలివేశాము ఏదొక కర్మేంద్రియం విచలితం అవుతుంది. అది కూడా సమయానికి సరైపోతుందని నిర్లక్ష్యంగా ఉండకండి. ఎందుకంటే ఆ చిన్న లోపం బాబావారిగా కానివ్వదు. ఏ వస్తువుపై మమకారం ఉన్నా కానీ త్యాగం అనరు. ఈ దేహం బాబాకి తాకట్టు వస్తువుగా భావించాలి.

**06-04-1982**

147 దాసి ఆత్మ పరీక్షలు వచ్చేటప్పుడు అలజడిని అనుభవం చేసుకుంటుంది. అధికారీ ఆత్మ పరీక్షలను మజాతో దాటివేస్తుంది.

## ---1983---

**09-01-1983**

148 శరీరానికి అనారోగ్యం వచ్చినప్పుడు ఇది పాతది పనికిరాని శరీరం అని భావించకండి. దానిని కొట్టినట్లు అవుతుంది. సరైపోతుంది సరైపోతుందని సంతోషంగా ఉండండి. అప్పుడు మీకు సహయోగి అయిపోతుంది.

149 ఒక విషయం అందరూ ధృఢంగా అర్థం చేసుకోండి. బ్రాహ్మణాత్మల ఖాతాలు బ్రాహ్మణాత్మల ద్వారా ఇక్కడే పూర్తవుతాయి. బ్రాహ్మణుల మధ్య ఇలా జరుగుతుంది ఏమిటి అని భయపడకండి. వారి ద్వారా మా ఖాతా పూర్తవుతుందని సంతోషంగా ఉండండి. ఉదాహరణకు - మీరు సత్యంగా నడుస్తున్నారు, వృద్ధి జరుగుతుంది. మీ తోటివారికి ఈర్ష్య వచ్చి, మీ గురించి వ్యతిరేకంగా అందరికీ చెప్తూంటారు. ఇక్కడ గమనించవలసిన కర్మల గుహ్యగతి ఏమిటంటే మీరు ఎంత సత్యంగా ఉన్నా అమృతవేళ నుండి రాత్రి నిద్రించేవరకు ఎలా ఉండాలో బాబా సూక్ష్మ నియమాలు తెలియజేశారు అనగా మనస్సుని విశ్వకళ్యాణం యొక్క చింతనలో ఉంచమని చెప్పారు. దానికి బదులుగా వ్యర్థ చింతనలో ఉంచితే సూక్ష్మ పాపఖాతా తయారైపోతుంది. మీరు సత్యమే, కానీ ఈ పాపఖాతా వ్యర్థ, వ్యతిరేక చింతన చేసేవారికి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఈవిధంగా అక్కడక్కడ ఇతరుల సూక్ష్మ పాపఖాతాను తనదిగా స్వీకరించేవారిగా తయారవుతారు. అప్పుడు ఆ ఆత్మ అందరి పాపాలను స్వీకరించి కరుడుకట్టిన పాపాత్మగా తయారవుతుంది. కానీ, ఆ ఆత్మను కూడా మీ సూక్ష్మ శుభభావన ద్వారా పరివర్తన చేసినప్పుడు బాబా యొక్క ఆశను పూర్తి చేసిన వారిగా అవుతారు.

**01-03-1983**

150 ఇప్పుడు సేవ కోసం వెతుక్కుంటూ నలువైపులా వెళుతున్నారు. సమయం అతిలోకి వెళ్ళినప్పుడు



Created by Universal Document Converter

వారు వెతుక్కుంటూ మీ వద్దకు వస్తారు. సేవ చేసేటప్పుడు కొంతమంది పేరు పదవి ఉన్న ఆత్మలు జ్ఞానంలోకి వస్తారు. వారి ద్వారా కొద్దిమంది ఆత్మలు సేవాకేంద్రానికి వస్తారు, బాబా పిల్లలుగా తయారవుతారు అప్పుడు వారి పుణ్యంలో కొంతభాగం ఆధారమైన ఆత్మలకు జమ అయిపోతుంది. ఆ పుణ్యం వారిని బాబావైపు లాగుతూ ఉంటుంది. ఇది సూక్ష్మ నియమం. అందువలన సెంటర్‌కు వచ్చిన ఆత్మలతో కూడా సేవ చేయించండి.

**21-03-1983**

151 వర్తమాన సమయంలో ప్రపంచంలో వున్న దు:ఖం, చింతలు, సమస్యలు అనేక రకాలుగా ఆత్మల మనస్సులను గాయపరుస్తున్నాయి. ఆ అగ్ని వారిని జీవించి ఉండగానే కాల్చేస్తున్నట్లుగా అనుభవం చేయిస్తుంది. జీవించలేరు, చనిపోనూలేరు. మీరు ప్రతీ ఇంటిలో సేవాకేంద్రం తయారు చేసుకున్నారు. కానీ వర్తమాన సమయంలో ప్రతీ ఇంటిలో ఒక చైతన్య బ్రాహ్మణాత్మ ఉండాలి. అనగా ప్రతీ వీధివీధికి జ్ఞాన స్థానం ఉండాలి. ఇటువంటి సేవ చేసే వారే ధైర్యవంతులు, సుపుత్రులు. ఇతరులను మీరు ముందు ఉంచటంలోనే మీరు ముందుకు వెళ్తూ ఉంటారు.

**27-03-1983**

సంగమయుగంలో ప్రతీరోజూ గొప్పరోజు. చెడురోజు లేదు.

**30-03-1983**

సెంటర్‌లో ఉండటం గొప్ప విషయం కాదు, ఏ స్థానంలో వున్నా విశేష పాత్రధారియై, విశేష కార్యం చేయాలి - అదే అద్భుతం.

**03-04-1983**

152 సంగమయుగంలో సర్వ శ్రేష్ఠ కర్మ జరుగుతుంది. కానీ ఆ శ్రేష్ఠ కర్మలో హద్దు యొక్క కామన ఉంచుకోవడం అంటే మీకు మీరు బంగారు సంకెళ్ళు వేసుకోవటం. సంకెళ్ళు ఏ లోహంతో చేసినా కానీ బందనే కదా! ప్రాప్తినివ్వడానికి శివబాబా పిల్లలను ముందు పెట్టారు. ఆ ప్రాప్తిని ఇప్పుడిప్పుడే స్వీకరించకుండా అందరికీ పంచిపెట్టాలి.

**24-04-1983.**

ఆత్మ పవిత్రతా శక్తి ద్వారా ఏది కావాలంటే అది చేయగలదు.

**30-04-1983**

పూజకు ఆధారం నాలుగు సబ్జక్టుల్లో పవిత్రత. సత్య-త్రేతాయుగాల్లో ఉన్నత కుటుంబంలో జన్మకు కూడా ఆధారం నాలుగు సబ్జక్టుల్లో పవిత్రత.

**09-05-1983**

153 ఏ పూజ్యాత్మ పట్ల అయినా అపవిత్ర దృష్టి వస్తుందంటే, బాబా స్మృతి యొక్క పునాది బలహీనంగా ఉన్నట్లే! ఇది మహా మహా మహా పాపం. ఈ మహా పాపం ఎప్పుడూ ప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేయించదు. ఈ సేవాదారులు చాలా మంచివారు, ఈ శిక్షకులు చాలా మంచివారు అనే దైహిక దృష్టి కూడా ఉండకూడదు. బాబా ద్వారా నిమిత్తమైన



Created by Universal Document Converter

వారిగా భావించాలి. సేవాధారి ఆత్మల యొక్క ముఖ్య లక్షణం - త్యాగం మరియు తపస్సు.

**11-05-1983**

**154** ఏ ఆత్మపట్లనైనా కానీ సదా శ్రేష్ఠ భావన మరియు శ్రేష్ఠ కామన ఉంచుకోవటం అన్నింటికంటే గొప్ప పుణ్యం. ఏ ఆత్మకు ఏ వస్తువు అప్రాప్తి ఉంటుందో దానిని ప్రాప్తింప చేసే కార్యం చేయాలి - అదే పుణ్యం. విరోధి ఆత్మ మీ ఎదురుగా వచ్చినప్పుడు ఆ ఆత్మకు సహనశక్తి దానం చేసి పుణ్యాత్మగా తయారు చేయండి. అదేవారి కోసం మీరు చేయవలసిన పుణ్యకార్యం. పుణ్యాత్మకి ఎప్పుడూ ఇతరుల నుండి తీసుకోవాలనే కోరిక ఉండదు. పుణ్యాత్మ ఎప్పుడూ ఇతరుల నుండి గౌరవం, మర్యాద ఏదీ కోరుకోదు, స్వీకరించదు. ఎందుకంటే పుణ్యాత్మకు తెలుసు స్వీకరించడం అంటే మోసపోవటం. మోసపోవటం అంటే శివబాబా ఇచ్చే సదాకాలిక ప్రాప్తి నుండి వంచితం అవ్వడం.

**19-05-1983**

**155** ఇప్పుడు చేసే సేవ జన్మజన్మాంతరాల సేవ నుండి ముక్తి చేస్తుంది. నా కుటుంబ సభ్యులు జ్ఞానంలోకి రావటం లేదని ఆలోచించకండి. నాది అనే భావనతో ఎందుకు ఆలోచిస్తున్నారు? ఆ భావన వారిని కూడా దూరం చేసేస్తుంది. వారిని కూడా సోదర ఆత్మలుగా భావించి సేవ చేయండి. స్వర్గం కూడా తయారుగా ఉంటుంది. విశ్వబ్రహ్మ ఆర్డరు చేయగానే మహల్స్ తయారైపోతాయి. స్వర్గం అనేది ఈశ్వరీయ గారడీ యొక్క ప్రాలబ్ధ నగరం.

**01-06-1983**

**156** ప్రపంచంలో ఇది క్రొత్తజ్ఞానం అని ఎప్పుడైతే ప్రత్యక్షం అవుతుందో అప్పుడే జ్ఞానదాత ప్రత్యక్షం అవుతారు. ఈ క్రొత్తజ్ఞానాన్ని ప్రపంచం నలువైపులా వెదజల్లండి. కోట్లలో కొద్దిమందే వస్తారు కానీ ధ్వని నలువైపులా రావాలి. మురళీతో ప్రేమ ఉన్న వారికి, కేవలం పరివారంతో ప్రేమ ఉన్నవారికీ తేడా ఉంటుంది కదా!

**07-12-1983**

**157** ఒకే మురళీ కొద్దిమందిని రాజులుగా మరియు కొద్దిమందిని ప్రజలుగా తయారుచేస్తుంది. ఎలాగనగా, ఒకరు విధిపూర్వకంగా లీనం అయ్యి వినేవారు - వారే విశ్వ మహారాజులు, రెండవవారు నియమ పూర్వకంగా కొంచెం లీనం చేసుకుని వర్ణన చేసేవారు. మురళీపై గౌరవం అనగా ఒక్కొక్క మహావాక్యం 2500 సం॥ల సంపాదనకు ఆధారం. ఒక మహావాక్యం మిస్ అయితే కోట్ల సంపాదన పోయినట్లే. మురళీ బ్రాహ్మణ జీవితానికి శ్వాస. ప్రతీ మురళీలో కర్మల గుహ్యగతి ఉంటుంది. మురళీపై సంలగ్నత కలిగిన క్రొత్తవారు ఆఖరున వచ్చినా ముందుకు వెళ్ళి మొదటి నంబర్ తీసుకోవచ్చు.

## ---1984---

**18-02-1984**

**158** హద్దులో నాది అనేది విఘ్నాలను తీసుకువస్తుంది. బేహద్‌లో నాది అనేది విఘ్నవినాశకులుగా తయారుచేస్తుంది మరియు అనేక వలయాల నుండి విడిపిస్తుంది.



Created by Universal Document Converter

**07-03-1984**
సమస్యగా కావటం, సమస్యలో చిక్కుకోవడం ఈ రెండింటి ద్వారా పాపం తయారవుతుంది. మాతకు పవిత్రత విషయంలో భర్తకు సమస్యగా అవుతుంది. ఇటు భర్తను వదలుకోలేదు, అటు బాబాను వదలుకోలేదు. బాబా జ్ఞానంలో ఉంటూ భర్తను కూడా ప్రేమతో బాబాకు దగ్గర చేయాలి. ఒకవేళ భర్త బాబాకు దగ్గర అవ్వని పక్షంలో, లోకధర్మంగా నడచుకోవాలి. అప్పుడు ఇరువురికీ పాపం అంటదు.

**12-4-1984**

159 దు:ఖం నుండి విడిపించేవారు, మోసం నుండి రక్షించేవారు, దయాహృదయుడు బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా హోలీహంసలు అందరినీ చూస్తున్నారు. ప్రతీ ఒక్క హోలీహంస ఎంతవరకూ పవిత్రంగా అయ్యారు? ఎంత వరకూ హంసగా అయ్యారని. పవిత్రత అంటే హోలీగా అయ్యే శక్తి ఎంత వరకూ జీవితంలోకి అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధ సంప్రదింపుల్లోకి తీసుకువచ్చారు అని. ప్రతీ సంకల్పం పవిత్రతాశక్తితో ఉందా? పవిత్రత యొక్క సంకల్పం ద్వారా ఏ అపవిత్ర సంకల్పం గల ఆత్మని అయినా పరిశీలించి పరివర్తన చేయగలుగుతున్నారా? పవిత్రతాశక్తితో ఏ ఆత్మ దృష్టి, వృత్తి, కృతి మూడింటినీ మార్చగలుగుతున్నారా? ఈ మహాన్ శక్తి ముందు ఏ అపవిత్ర సంకల్పం కూడా యుద్ధం చేయలేదు. కానీ ఎప్పుడైతే స్వయం సంకల్పం, మాట, కర్మతో ఓడిపోతారో అప్పుడు ఇతరుల వ్యక్తి లేదా తరంగాలలో ఓడిపోతారు. ఎవరి సంబంధ సంప్రదింపుల్లోనైనా ఓడిపోయారంటే స్వయం బాబాతో సర్వసంబంధాలు జోడించటంలో ఓడిపోయినట్లే. అప్పుడే సంబంధ సంప్రదింపుల్లో ఓడిపోతారు. పవిత్రతలో ఓడిపోతున్నాం అంటే దానికి బీజం ఏదో ఒక వ్యక్తికి లేదా వ్యక్తి యొక్క గుణాలకు, స్వభావానికి, వ్యక్తిత్వానికి, విశేషతకి ప్రభావితం అయిపోతున్నారు. వ్యక్తి యొక్క వ్యక్తిత్వానికి ప్రభావితం అవ్వటం అంటే ప్రభావితం అవ్వటం కాదు, నాశనం అవ్వటం. వ్యక్తికి, వ్యక్తిగత విశేషత లేదా గుణం, స్వభావం బాబా ఇచ్చిన విశేషత అంటే దాత యొక్క దానం. వ్యక్తి పై ప్రభావితం అవ్వటం అంటే మోసపోవటం. మోసపోవటం అంటే దు:ఖం పొందటం. అపవిత్రతా శక్తి ఎండమావులతో సమానమైనది. అది సంబంధ సంప్రదింపుల్లో చాలా మంచిగా అనుభవం అవుతుంది. ఆకర్షిస్తుంది. నేను మంచికి ప్రభావితం అవుతున్నాను అనుకుంటారు. అందువలన మాటలు కూడా ఇలా మాట్లాడతారు లేదా ఆలోచిస్తారు. వీరు చాలా మంచిగా అనిపిస్తున్నారు లేదా వీరి గుణాలు, స్వభావం మంచిగా అనిపిస్తున్నాయి. యోగం చేయటం బాగుంది, వీరి ద్వారా శక్తి లభిస్తుంది, సహయోగం లభిస్తుంది. స్నేహం లభిస్తుంది.... ఇలా అల్పకాలిక ప్రాప్తి వస్తుంది కానీ మోసపోతున్నారు. ఇచ్చేటటువంటి దాతను అంటే బీజాన్ని పునాదిని సమాప్తి చేసేస్తున్నారు. రంగురంగుల కొమ్మలను పట్టుకుని ఊగుతున్నారు. అప్పుడు ఏమవుతుంది? పునాది లేకుండా కొమ్మ ఊగుతుందా? పడేస్తుందా? ఎప్పటి వరకైతే బీజం అంటే దాత, విధాతతో

సర్వసంబంధాల యొక్క సర్వప్రాప్తుల రసాన్ని అనుభవం చేసుకోరో అప్పటి వరకూ ఒక్కొక్కసారి వ్యక్తితో, ఒక్కొక్కసారి వైభవంతో, ఒక్కొక్కసారి వాయుమండలంతో ఇలా రకరకాల కొమ్మలతో అల్పకాలిక ప్రాప్తి యొక్క ఎండమావులతో మోసపోతూ ఉంటారు. ఇలా ప్రభావితం అవ్వటం అంటే అవినాశి ప్రాప్తి నుండి వంచితులవ్వటం. పవిత్రతా శక్తితో ఎప్పుడు ఏ స్థితి కావాలంటే అది, ఏ ప్రాప్తి కావాలంటే అది, ఏ కార్యం సఫలత పొందాలంటే దానిలో సఫలత అన్నీ మీ ముందు దాసీ సమానంగా హాజరవుతాయి. కలియుగం అంతిమంలో రజో ప్రధాన పవిత్రతాశక్తి ధారణ చేసేవారు పేరుకి మహాత్ములు. ఇప్పటికే ప్రకృతిని దాసీ చేసుకునే ఋజువు చూపిస్తున్నారు. ఇప్పటి వరకూ పేరు మహాత్మ అని నడుస్తుంది. ఇప్పటికీ పూజ్యులే. అపవిత్ర ఆత్మలు తలవంచుతున్నారంటే ఆలోచించండి. అంతిమం వరకూ కూడా పవిత్రత ఎంత శక్తిశాలిగా ఉంటుంది. ఈ శ్రేష్ఠ పవిత్రతాశక్తి ముందు అపవిత్రత తలవంచటం కాదు కానీ మీ పాదాల క్రింద ఉంటుంది. అపవిత్రత అనే అసురీశక్తి శక్తిస్వరూపం యొక్క పాదాల క్రింద ఉన్నట్లు చూపిస్తారు కదా! పాదాలక్రింద ఉన్నవారు ఎలా ఓడింపచేస్తారు? బ్రాహ్మణ జీవితంలో ఓడిపోవటం అంటే కేవలం పేరుకే బ్రాహ్మణులు అంటారు. దీనిలో సోమరితనం అవ్వద్దు. బ్రాహ్మణ జీవితానికి పునాది పవిత్రతా శక్తి. పునాది బలహీనంగా ఉంటే **21** జన్మల ప్రాప్తి అనే భవనం ఎలా నిలబడుతుంది? పునాది కదులుతూ ఉంటే అచంచలంగా ఉండదు మరియు వర్తమాన యుగం యొక్క శ్రేష్ఠ జన్మ యొక్క మహాన్ ప్రాప్తిని కూడా అనుభవం చేసుకోలేరు. యుగం యొక్క శ్రేష్ఠ జన్మ యొక్క మహిమను పాడే జ్ఞానులుగా అయిపోతారు. అంటే తెలివి ఉంది కానీ స్వయం అలా లేరు. వారిని జ్ఞానీ భక్తులు అంటారు. బ్రాహ్మణులుగా అయ్యి సర్వప్రాప్తులు, సర్వశక్తుల యొక్క వరదానాన్ని లేదా వారసత్వాన్ని అనుభవం చేసుకోకపోతే వారిని ఏమంటారు? వంచితాత్మా లేదా బ్రాహ్మణాత్మా? ఈ అపవిత్రత యొక్క రకరకాల రూపాలను మంచిగా తెలుసుకోండి. మరియు స్వయంపై స్వయమే కఠిన దృష్టి ఉంచుకోండి. అలా నడిపించకండి. నిమిత్తమైన ఆత్మల ముందు బాబా ముందు దాటేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది అయితే ఇలా అవుతూనే ఉంటుంది. ఇలా ఎలా తయారయ్యారు అని లేక ఇది అపవిత్రత కాదు మహానత, సేవకి సాధనం అని అంటున్నారు. ప్రభావితం అవ్వటం లేదు సహయోగం తీసుకుంటున్నాం, వీరు సహయకారి అందువలన ప్రభావితం అవుతున్నాం అని అంటున్నారు. అంటే బాబాని మర్చిపోయారు, మాయాచక్రంలో పడిపోయారు. మరలా స్వయాన్ని విడిపించుకోవటానికి నేను చేయలేదు, వీరు చేసారు అంటున్నారు. కానీ బాబాని మర్చిపోతే బాబా ధర్మరాజు రూపంలో లభిస్తారు. తండ్రి యొక్క సుఖాన్ని ఎప్పుడూ పొందలేరు. అందువలన దాచవద్దు, దాటేయవద్దు. ఇతరులను దోషిగా చేయకండి. ఎండమావుల ఆకర్షణలో మోసపోవద్దు. పవిత్రత అనే పునాదిలో బాప్‌దాదా ధర్మరాజు రూపంలో ఒకటికి **100** రెట్లు, కోట్ల రెట్లు శిక్ష ఇస్తారు. దీనిలో మోసం ఎప్పుడూ జరగదు. దీనిలో దయాహృదయులుగా ఉండరు. ఎందుకంటే ఎవరికో ప్రభావితం అయిపోయి తండ్రి యొక్క సంబంధాన్ని తెంచేసుకున్నారు.



Created by Universal Document Converter

పరమాత్మ ప్రభావం నుండి తొలగిపోయి ఆత్మల ప్రభావంలోకి రావటం అంటే బాబాని గుర్తించలేదు, గ్రహించలేదు. అటువంటి వారి ముందు బాబా తండ్రి రూపంలో కాదు, ధర్మరాజు రూపంలో ఉంటారు. ఎక్కడ పాపం ఉంటుందో అక్కడ బాబా ఉండరు. అందువలన సోమరిగా అవ్వద్దు. దీనిని చిన్న విషయంగా భావించకండి. ఎవరికైనా ప్రభావితం అవ్వటం కూడా కామన అంటే కామవికారం యొక్క అంశం. కామన లేకుండా ప్రభావితం అవ్వరు. ఆ కామన కూడా కామవికారం, మహా శత్రువు. ఇది రెండు రూపాలలో వస్తుంది. కామన చేస్తే ప్రభావితం చేస్తుంది లేదా అలజడి చేస్తుంది. అందువల్లనే సూక్తి పెడతారు కదా! కామ వికారం నరకానికి ద్వారం అని. ఈవిధంగా ఇప్పుడు మీ జీవితం పట్ల ఈ ధారణని తయారుచేసుకోండి. ఏ రకమైన అల్పకాలిక కామన అయినా ఎండమావులు సమానంగా మోసం చేసేది. కామన ఉంది అంటే మోసపోవటం. కఠిన దృష్టి ఉంచుకుని ఈ కామనపై కాళీరూపంగా అవ్వండి. స్నేహీగా అవ్వ వద్దు. మంచివారు కొంచెం కొంచెం ఉంది అది కూడా బాగయిపోతుంది అని అనకూడదు. వికర్మలపై విరాతరూపం ధరించండి, ఇతరుల పట్ల కాదు, మీ పట్ల. అప్పుడే వికర్మలను వినాశనం చేసుకుని ఫరిస్తాగా కాగలరు. యోగం కుదరటం లేదు అంటే పరిశీలించుకోండి. తప్పకుండా దాచిన వికర్మ ఏదో తన వైపు ఆకర్షిస్తుంది. బ్రాహ్మణాత్మగా అయి ఉండీ యోగం కుదరకపోవటం అనేది ఉండదు. బ్రాహ్మణులు అంటే ఒకని వారే మరియు ఒకరే. అప్పుడు బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ఏమి లేనప్పుడు ఎక్కడికి వెళ్తుంది?

కేవలం బ్రహ్మచర్యమే కాదు, కామవికారానికి పిల్లలు ఇంకా ఉన్నారు. బాప్‌దాదాకి ఒక విషయం గురించి చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది. బ్రాహ్మణులు అంటే అది కులకళంక విషయం. అనటం అక్కయ్యగారు లేదా అన్నయ్యగారు అని. కానీ చేసేదేమిటి? లౌకిక సోదరిపై కూడా ఒకవేళ ఏదైనా చెడు దృష్టి సంకల్పంలో ఉంటే వారిని కులకళంకితులు అంటారు. అయితే ఇక్కడ ఏమంటారు? ఒక్క జన్మకి కాదు అనేక జన్మలకు కళంకం తీసుకువచ్చేవారు. రాజ్యభాగ్యాన్ని కాలదన్నుకోవటం అవుతుంది. ఇటువంటి కోటిరెట్లు వికర్మలు ఎప్పుడూ చేయకూడదు. అర్థం చేసుకోండి, రక్షించుకోండి. ఈ పాపం యమదూత, అలాగే అంటి పెట్టుకుని ఉంటుంది. ఇప్పుడు అనుకుంటున్నారు చాలా మజాలో ఉంటున్నాం ఎవరు చూసారు? ఎవరికి తెలుసు? అని. కానీ పాపంపై పాపం పెరిగిపోయి ఈ పాపమే తినటానికి వస్తుంది. బాప్‌దాదాకి తెలుసు దాని ఫలితం ఎంత కఠినమో! చాలా చాలా దాహంతో శరీరం వదులుతుంది. సదా ఎదురుగా ఈ పాపాల యొక్క యమదూతలు ఉంటారు. అంత కఠినమైన అంతం ఉంటుంది. అందువలన వర్తమానంలో పొరపాటున కూడా అటువంటి పాపం చేయకూడదు. బాప్‌దాదా కేవలం ఎదురుగా కూర్చున్న పిల్లలకు చెప్పటం లేదు. నలువైపులా ఉన్న పిల్లలని సమర్థంగా తయారు చేస్తున్నారు. తెలివిగా, జాగ్రత్తగా తయారుచేస్తున్నారు. అర్థమైందా? ఇప్పటి వరకూ ఈ విషయాలలో చాలా బలహీనంగా ఉన్నారు.



Created by Universal Document Converter

**29-04-1984**

160 సంగమయుగంలో శివబాబా కోసం కేటాయించిన మూడు అడుగుల స్థలం (అనగా మీ ఇంటిలో పూజగదిలా) సత్యయుగంలో మహల్ కంటే గొప్పది.

**03-05-1984**

161 బ్రాహ్మణ జీవితం ఆధారంగానే శాఖలన్నీ విస్తారాన్ని పొందుతాయి. బ్రాహ్మణాత్మలు మొత్తం రకరకాల వంశావళికి పూర్వీకులు.

**10-12-1984**

162 వర్తమాన సమయంలో జనులు అకాల మృత్యువుల యొక్క వాతపడుతున్నారు. తుఫాన్లు, భూకంపాలు అకస్మాత్తుగా వచ్చి అనేక మందిని చనిపోయేలా చేస్తున్నాయి. ఎందుకు ఇలా జరుగుతున్నాయంటే ఆత్మలందరూ ద్వాపర కలియుగాల్లో చేసిన వికర్మలు లేక పాపఖాతాలు ఏవైతే ఉన్నాయో అవి ఇప్పుడు సమాప్తి చేసుకోవాలి. ఎందుకంటే ఇప్పుడు సర్వ ఆత్మలు పరంధామం ఇంటికి తిరిగి వెళ్ళిపోవాలి. ఈ జన్మలో ఈ ఆత్మలు ఆ రెండు యుగాల పాపఖాతాలను ఒక జన్మలో పూర్తి చేసుకోకపోతే, రెండవజన్మకు ఖాతా వెంట వచ్చేస్తుంది. కానీ కల్పం యొక్క కాలచక్రం పూర్తి కానున్న తరుణంలో, ఆ ఖాతాలన్నీ ఆ ఆత్మలు ఇక్కడే అనుభవించి పరంధామం చేరాలి. ధర్మరాజపురిలో శిక్షలు ఆత్మ ఒంటరిగా అనుభవిస్తుంది. సామూహికంగా అనుభవించదు.

## ---1985---

**02-01-1985**

చిన్న మనవడు, మనుమరాలి సంబంధం కూడా బాబాతో జోడించాలి. ఎందుకంటే అంతిమ సమయంలో వాళ్ళే జ్ఞాపకం వస్తారు.

**21-01-1985**

163 సత్యయుగంలో ఎప్పుడు ఏ ప్రమాదాలు జరుగవు ఎందుకంటే సంగమయుగంలో శ్రేష్ఠకర్మల యొక్క ప్రాలబ్ధమే సత్యయుగపు ప్రాప్తి.

**27-02-1985**

164 ధనం పైసా పైసా జమ చేసుకోవటంలోనే శివబాబా స్మృతి నిండి ఉంటుంది. ఒకవేళ ఎక్కువ ధనం లభించినా మాయ వచ్చి, బాబాను, బాబా సేవను మర్చిపోతారు. అందువలన ఎక్కువ ధనవంతులు బాబాకు అధికారి పిల్లలవ్వరు. మనస్సుతో జమ చేసుకున్నది మనోభిరాముని వద్దకు చేరుకుంటుంది. పైపైకి చూపించడానికి చేసేది మనోభిరాముని వద్దకు చేరదు. మనస్సుతో చేసేవారే కోటానుకోట్లకు రాజ్యాధికారిగా అవుతారు. చూపించడానికి చేసేవారు ఏ ప్రాప్తి పొందలేరు. ఏది ఉపయోగించినా మీరు సేవ కోసమే ఉపయోగించాలి కానీ మీ విశ్రాంతి కోసం మాత్రం కాదు. ఒకవేళ ఇక్కడ మీ విశ్రాంతి కోసం సంపాదించుకున్నా లేక జమ చేసుకున్నా ఇక్కడ విశ్రాంతి చక్కగా తీసుకుంటారు,



Created by Universal Document Converter

అక్కడ ఇతరులకు విశ్రాంతి ఇవ్వడానికి నిమిత్తం అవుతారు. వీరే దాసదాసీలు. కావున ఎవరైతే ప్రేమతో, సత్యమైన మనస్సుతో అన్నీ సేవలో ఉపయోగిస్తారో, వారే అనేక ఆత్మల ఆశీర్వాదాలు తీసుకుంటారు. అనగా వారే మీ భక్తులైపోతారు. **63** జన్మలకు సేవ యొక్క రిటన్ మీకు బాబాతో లభిస్తుంది. కానీ ఆ ఆత్మల ద్వారా కూడా లభిస్తుంది. కొంతమంది సంబంధంలోకి వస్తారు. కొంతమంది భక్తులు అవుతారు, మరి కొంతమంది ప్రజలవుతారు. ఈశ్వరుని దృష్టి కారణంగా, వారే విశ్వమహారాజు అవుతారు.

మనల్ని తయారుచేసిన వారు బాబా కనుక ఎప్పుడూ బాబాని మర్చిపోకూడదు. బాబాని మర్చిపోతే పాపం వస్తుంది.

**06-03-1985**

**165** ఆదిలో జరిగినవి అంతిమంలో జరుగుతాయి అనగా సాక్షాత్కారాలు మరియు అద్భుతాలు. అంతిమంలో శివబాబా అందరికీ ఒక సందేశాన్ని ఇస్తారు – ఈ చోటు వదిలివేయండి, ఈ చోటు వదిలేయండి అని ఇప్పటి నుండి మీ బుద్ధి లైను స్పష్టంగా ఉంటే, ఆ ఆహ్వానం మరియు సందేశం మీకు తప్పకుండా అందుతుంది. టీచర్స్ మేము చేరుకుంటామనా అని ఆలోచిస్తున్నారా? మంచిది. శివబాబా మీకు అక్కడి నుండే ఒక డైరెక్షన్ ఇస్తారు. ఏమని? అక్కడ ఏదో విశేషకార్యం ఉంది. ఇతరులకు శక్తినిచ్చి వెంట తీసుకురావాలని. ఇది బాబా సలహా ప్రకారం జరుగుతుంది, మన్మతంతో కాదు, తగుల్పాటు కాదు. అయ్యో నా సెంటర్ అని జ్ఞాపకం రాకూడదు. ఫలానా జిజ్ఞాసువుని వెంట తీసుకు వెళ్ళాలి, వీరు చాలా గొప్పవారు, సహాయకారులు... ఇలా తగుల్పాటు భావన మీకు ఉంటే మీరు కూడా ఆగిపోతారు. రక్షణా స్థలానికి వెళ్ళలేరు. ఆ వినాశన సమయంలోనే శరీరాలను వదిలేస్తారు. ఇటువంటి అంతిమ పరీక్షలో విజయం పొందాలంటే, ఇప్పటినుండే మనకు ఒక్క బాబా తప్ప బుద్ధిలో ఇంకెవ్వరూ ఉండకూడదు. సేవ యొక్క సహయోగి అయిన కారణంగా, వేరేవారితో బుద్ధి చిక్కుకుంటుంది. కానీ వారిని నిమిత్తం చేసింది కూడా శివబాబాయే! వారిలో సత్యత ఉంటే, మీకు అందినట్లుగానే వారికి కూడా శివబాబా యొక్క సందేశం అందుతుంది.

**02-12-1985**

మనసా బంధనలోనున్న ఆత్మకు అనుభూతి శక్తి ఉండదు.

**11-12-1985**

**166** సేవ చేసేటప్పుడు అందరి ధ్యాస శివబాబా వైపుకు మరలించాలి. బాబాను చూడకుండా మిమ్మల్ని చూస్తే అది సేవ కాదు. ఇది గురుశిష్యుల సేవగా తయారవుతుంది. గురువులు ఇతరులను వారికి శిష్యులుగా చేసుకుంటారు కానీ, భగవంతుడైన శివబాబా వద్దకు చేర్చలేరు. అదేవిధంగా నా విశేషత కారణంగా వీరు నాకు సహయోగి అయ్యారు ఇలా సంకల్పమాత్రంగా ఆలోచించనట్లయితే అది సేవకాదు పుణ్యం కాదు మరియు పాపంగా మారిపోతుంది.

**16-12-1885**

కేవలం బ్రాహ్మణులుగా అయ్యాము, బ్రహ్మకుమారీ కుమారులుగా పిలవబడదానికి అధికారి



Created by Universal Document Converter

అయ్యాము వీరిని సదా బాబాకు సహయోగి అనరు. కానీ, లౌకిక అలౌకిక కుటుంబాలకు అతీతంగా అయినవారే శివబాబా కార్యానికి ప్రియులు.

## ---1986---

**13-01-1986**

ఏమైనా కానీ హద్దు యొక్క ప్రాప్తిని త్యాగం చేయవలసివచ్చినా ఏ విషయాలు మీకు అడ్డుగా వచ్చినా సంతోషాన్ని వదలకండి.

**15-01-1986**

167 అమాయకులు అంటే శివబాబాకు చాలా ఇష్టం. ప్రపంచం యొక్క బాహ్యార్ముఖత మరియు చతురత అస్సలు ఇష్టం ఉండవు. మీ వంశావళికి కేవలం మీకు 21 జన్మలే కాకుండా ద్వాపర కలియుగాల్లో అంతిమం వరకు ఏ లోటు ఉండదు. అనగా దాన పుణ్యాలు చేసేటంత ధనం కూడా ఉంటుంది. కలియుగం చివరిలో నల్లధనం లేకపోయినా కానీ, అదుక్కునే వారిగా కాకుండా పప్పు-రొట్టె తినేవారిగా ఉన్నారు. శివబాబా మీకు అంతిమం వరకు సహయోగి అవుతారు.

**16-02-1986**

168 అదుక్కునే సంస్కారం ఏవిధంగా ఉంటుందంటే వీరు ఇంత ఇస్తే, నేను అంత ఇస్తాను. వీరు చేస్తే నేను చేస్తాను. వీరు స్నేహం ఇస్తే నేను స్నేహం ఇస్తాను. వీరు గౌరవం ఇస్తే, నేను గౌరవం ఇస్తాను. ఇది రాయల్ భికారీ స్థితి మరియు చేయిచాచి అడగటం వంటిది. దీనిలో నిష్కామి యోగిగా అవ్వండి. అప్పుడే మీ గోల్డెన్ సంతోషం యొక్క అల విశ్వాత్మలకు చేరుకుంటుంది.

**18-02-1986**

సేవలో మీ సమయాన్ని ఉపయోగిస్తే మీ విఘ్నాలన్నీ సహజంగా తొలగిపోతాయి.

**25-02-1986**

బ్రాహ్మణులు అన్ని ధర్మాలలో ఉన్నారు. బ్రాహ్మణులు లేని ధర్మం ఏదీ లేదు. అందుకు ఇప్పుడు అన్ని ధర్మాలనుండి వస్తున్నారు. వారు ఏదొక కర్మలఖాతా వలన వెళ్ళారు. తిరిగి వచ్చేస్తున్నారు.

**16-03-1986**

169 స్నేహం చాలా పెద్ద అమూల్యమైన రత్నం. స్నేహంతో ఇచ్చిన వస్తువుకి ఎక్కువ విలువ ఉంటుంది. ఆ వస్తువులో స్నేహం నిండి ఉంటే కోటానుకోట్లు జమ అయిపోతుంది. బహుమతిలో స్వార్థం ఉంటే ఏమీ జమ అవ్వదు.

**11-04-1986**

170 బ్రహ్మాబాబా యొక్క అంతిమ సమయంలో స్థితి ఉపరామ్ మరియు పరోపకారి. స్వయంపట్ల



Created by Universal Document Converter

ఏమీ స్వీకరించలేదు. వస్తువులు, స్థానం, స్వీకరించలేదు. స్థూలంగానూ సూక్ష్మంగాను పిల్లలను ముందు పెట్టారు. ఇదే పరోపకారీ స్థితి మరియు సంపన్నత, సంపూర్ణత.

171 ప్రతీ కర్మలో శరీరం యొక్క జ్ఞానం, ఆత్మజ్ఞానం రెండూ కలసి ఉండాలి. ఆత్మ శక్తిశాలీగా ఉంటే చాలు, శరీరం ఎలా ఉన్నా పర్వాలేదు అనుకోకూడదు. శరీరం మంచిగా లేకపోతే యోగం కుదరదు, ఆత్మను తనవైపుకు ఆకర్షితం చేసేసుకుంటుంది.

## ----1987----

**20-02-1987**

172 పవిత్రత యొక్క అర్థం సదా బాబాను తోడుగా ఉంచుకోవడం మరియు బాబా యొక్క సాంగత్యంలో సదా నడవాలి. "బాబా నావాడు" అని తోడుగా చేసుకున్నారు - ఇది అవసరమే, కానీ ప్రతీ సమయం బాబా సాంగత్యం ఉండాలి. దీనినే సంపూర్ణ పవిత్రత అంటారు. సంగఠన యొక్క తోడు, పరివారం స్నేహం యొక్క మర్యాద - ఇది వేరే విషయం. ఇది కూడా అవసరమే కానీ బాబా కారణంగానే ఈ సంగఠన యొక్కస్నేహం మరియు తోడు అనేది మర్చిపోకూడదు. పరివారం యొక్క ప్రేమ, కానీ ఆ పరివారం ఎవరిది? బాబాది. బాబా లేకపోతే పరివారం ఎక్కడి నుండి వస్తుంది? పరివారం యొక్క ప్రేమ, పరివారం యొక్క సంగఠన చాలా మంచిది కానీ పరివారం యొక్క బీజాన్ని మర్చిపోకూడదు. బాబాని మర్చిపోయి పరివారాన్ని తోడుగా చేసుకుంటున్నారు. మధ్యమధ్యలో బాబాని వదిలేస్తే కనుక ఖాళీస్థానం అయిపోయింది. అక్కడ మాయ వస్తుంది. అందువలన స్నేహంలో ఉంటూ, స్నేహం ఇస్తూ తీసుకుంటూ సమూహాన్ని మర్చిపోవద్దు. దీనినే పవిత్రత అంటారు. అర్థం చేసుకోవటంలో తెలివైన వారు కదా!

173 సేవలో సదా స్వచ్ఛమైన బుద్ధి, స్వచ్ఛమైన వృత్తి, స్వచ్ఛమైన కర్మ సఫలతకి సహజ ఆధారం. ఏదైనా సేవాకార్యం ప్రారంభించే ముందు పరిశీలించుకోండి - బుద్ధిలో ఏ ఆత్మపట్ల అయినా స్వచ్ఛతకి బదులు ఒకవేళ జరిగిపోయిన విషయాలు కొద్దిగా స్మృతి ఉన్నా ఆ వృత్తి, దృష్టి ద్వారా చూడటం, మాట్లాడటం జరుగుతుంది. కనుక సేవలో స్వచ్ఛత ద్వారా సంపూర్ణ సఫలత ఏదైతే పొందాలో అది పొందలేరు. జరిగిపోయిన విషయాలు లేక వృత్తులు మొదలైనవి అన్నీ సమాప్తి చేయటం - ఇది స్వచ్ఛత. జరిగిపోయిన వాటి సంకల్పం కూడా సృష్టిని తయారుచేస్తుంది.

**29-10-1987**

174 జ్ఞానధనం ద్వారా స్థూల ధనం స్వతహాగా లభిస్తుంది. జ్ఞానధనం ప్రకృతిని కూడా దాసీ చేసేస్తుంది. సంకల్పం చేయనవసరం లేకుండానే సర్వ అవసరాలు స్వతహాగా పూర్తి చేసేస్తుంది. జ్ఞానధనం రాజులకు రాజులుగా చేసేస్తుంది. ఇంత శక్తి జ్ఞాన ధనంలో ఉంది.



Created by Universal Document Converter

**02-11-2987**

175 చతురత యొక్క అనుభూతి చేసుకున్న ఆత్మ పరివర్తన కాలేదు. చతురత కలిగిన ఆత్మ తమ పనిని సిద్ధి చేసుకోవడానికి, తన పేరును మంచిగా చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. కొంతమందికి మనస్సు ఇది మంచిది కాదు అని చెబుతుంది. వివేకం (తెలివి) ఇది యధార్థం కాదు అని చెబుతుంది. కానీ బయటిరూపంలో తమని తాము మహారథీగా చెప్పుకోవడానికి తమ పేరుని ఏదోవిధంగా తక్కువ చేసుకోకుండా ఉండటానికి, వివేకాన్ని హత్య చేస్తారు. ఈ వివేకాన్ని హత్య చేయటం కూడా మహాపాపం. ఎలాగైతే హత్య చేయటం పాపమో, అదేవిధంగా ఇది కూడా పాపఖాతాలో జమ అయిపోతుంది. ప్రతీ సెకను ప్రతీ ఆత్మ యొక్క మనస్సు యొక్క సంకల్పాలు చార్టు బాబా ఎదురుగా ఉంటుంది. స్థితి, తిది, స్థానం, సమయం మరియు ఏమేమి చేసారు అన్నీ శివబాబాకు తెలుసు.

**19-11-1987**

176 వర్తమానంలో సైన్సుకి అల్పకాలికంగా భిన్నభిన్న రూపాల్లో దు:ఖాన్ని, రోగాన్ని సమాప్తి చేస్తుంది. పవిత్రతా శక్తి అంటే "శాంతిశక్తి" ఈ రెండిటినీ సమాప్తి చేసేస్తుంది. కనుక ఈ శాంతిశక్తి సమయానికి ముందే మీరు జమ చేసుకోండి. మున్ముందు వైద్యశాలలు, వైద్యులు ఖాళీ లేకుండా అయిపోతారు. రోగులు క్యూ పెరిగిపోతుంది. క్రొత్తక్రొత్త రోగాలు మందులతో తగ్గక, శాంతిశక్తి జమ చేసుకున్న మీ ముందుకు వస్తారు. మీ దగ్గర ఆవిధమైన క్యూ మున్ముందు ఉంటుంది.

177 వర్తమాన సమయంలో అల్పకాలిక సిద్ధి చేసేవారు, అల్పకాలిక పవిత్రత ద్వారా కొన్ని అద్భుతాలు చేస్తున్నారు. ఇది సదా నడవదు. ఎందుకంటే అంతిమంలో పరంధామం నుండి వచ్చిన ఈ ఆత్మలకు పవిత్ర-ముక్తిధామం నుండి వచ్చిన కారణంగా మరియు డ్రామా నియమం ప్రమాణంగా సత్వ ప్రధాన స్థితి ప్రమాణంగా, అంతిమంలో సంగమయుగంలో పవిత్ర ఆత్మల నుండి పొందిన పవిత్రతాశక్తి యొక్కఫల స్వరూప ఆధారంగా వారికి సిద్ధులు లభిస్తాయి. కానీ అది సదాకాలికంగా నడవదు. ఇది శివపరమాత్మ విధి ద్వారా పొందిన సిద్ధి కాదు. అందువలన కొద్ది సమయంలోనే అనగా అతి తక్కువ జన్మలలోనే లేదా ఒక్క జన్మలోనే సతో, రజో, తమో - మూడు సిధ్దులు పొంది, సిద్ధి యొక్క ప్రాప్తులు పోగొట్టుకుంటారు. అక్కడక్కడ స్వార్థంతో కూడిన గురువులు, మఠాధిపతులు, స్వామీజీలు ఈ కోవకు చెందుతారు. కావున అల్పకాలిక సిద్ధుల వెనుక పడకుండా, సదాకాలిక సిద్ధుల ప్రదాత శివ పరమాత్మతో మనస్సు యొక్క సంలగ్నతను జోడింపజేయండి. అన్ని ప్రాప్తులు సదాకాలికంగా పొందుతారు.

**18-11-1987**

178 మీరు వాణీ ద్వారా జ్ఞానం చెప్పినప్పుడు వారికి ఇష్టం లేక వాదోపవాదాలకు దిగుతారు. అప్పుడు మీరు వారు కూడా శివబాబా ఎదురుగా శాంతిశక్తితో కొన్ని నిముషాలు కూర్చోపెడితే, ఆ వాదోపవాదాలు సమాప్తి అయిపోతాయి. శాంతిశక్తిలో ఇంత అద్భుతమైన శక్తి దాగివుంది.



Created by Universal Document Converter

అందుకే ట్రాఫిక్ కంట్రోల్‌కు బాబా ప్రాధాన్యత ఇచ్చారు. ప్రవృత్తిలో ఉన్నా, అప్పుడప్పుడు మధ్యలో సమయం తీసి శాంతిశక్తి అభ్యాసం చేసి శాంతిశక్తిని జమచేసుకోండి.

**12-11-1987**

179 ధైర్యం ఉన్న పిల్లలకే శివబాబా సహాయం చేస్తారు. ఈ విధివిధానం డ్రామాలో లేని పక్షంలో అందరూ విశ్వం యొక్క మొదటి రాజు అయిపోతారు. కానీ అక్కడ ఒక్కటే సింహాసనం ఉంటుంది. నెంబర్‌వన్ అయ్యే విధానం ఈ విధి కారణంగా తయారైంది. లేనిపక్షంలో అందరూ శివబాబాని నిందించేవారే! శివపరమాత్ముడు అందరి కొరకు సంపూర్ణ సహాయకారుడు అయినప్పటికీ నిస్సహాయుడిగా ఉంటాడు. ఎందుకంటే ఎంత ధైర్యం పెట్టుకుంటారో అంత అనేక రెట్లు సహాయకారి అవుతారు. ఒక్క సంవత్సరం పిల్లవాడు అయినా, సమర్పణ అయినా, కుటుంబంలో ఉన్నా ఈ విధి ద్వారా సహాయానికి పాత్రులవుతారు. ఈ ఈశ్వరీయ విధానం అర్థం చేసుకున్నారు కదా!

**14-12-1987**

180 దయాసాగరుడుగా శివబాబా ఉన్న సమయంలో బాబా మనల్ని క్షమిస్తారు, సహాయకారిగా కూడా అవుతారు. కానీ, అంతిమ సమయంలో కర్మలఖాతా పూర్తి చేస్తారు. ఆ సమయంలో సద్గతి ఇవ్వడానికి సద్గురువు హోదా ద్వారా కర్మలఖాతాని పూర్తి చేస్తారు. శివబాబాను అమాయకుడు అనుకుంటారు కానీ కాలుడికి కాలుడు మహాకాలుడు శివబాబా! పిల్లల్ని సంపూర్ణంగా చేయడానికి అన్నీ తెలిసినా అమాయకునిగా ఉంటున్నారు ఎందుకు? పిల్లలను ముందుకు తీసుకు వెళ్ళటానికి.

## ---1988---

**14-01-1988**

కొంతమంది ఆత్మలు శ్రేష్ఠ అజ్ఞాకారి పిల్లల యొక్క కార్యంలో అసంతుష్టతను అనుభవం చేసుకుంటున్నారు. ఎందుకంటే శ్రేష్ఠ అజ్ఞాకారీ పిల్లలు ఎప్పుడు శివబాబా యొక్క శ్రీమతం అనే అజ్ఞని దాటరు. సంగఠనలో ఉన్న కొద్దిమంది ఆత్మలు బుద్ధి ప్రమాణంగా పెద్దవారుగా కావాలని కోరుకుంటారు. ఆ కోరిక అజ్ఞాకారీ ఆత్మ ద్వారా పూర్తికాదు. అప్పుడు వారు అసంతుష్టతను అనుభవం చేసుకుంటారు. వెనుకటి జన్మల స్వభావ సంస్కారాల కారణంగా అజ్ఞాకారీ ఆత్మల సంగఠన వారికి సంతుష్టత అవ్వదు. అక్కడక్కడ 5 శాతం అసంతుష్ట ఆత్మలు ప్రతీ సంగఠనలో ఉంటారు. ఈ ఖాతాలో వర్తమాన జీవితంలో, సంలగ్నత అనే అగ్ని స్వరూపం యొక్క స్థితి లేకుండా భస్మం అవ్వవు.

**18-01-1988.**

181 కేవలం ఉపన్యాసం చెప్పటమే సేవ కాదు, పాత్రలు శుభ్రం చేయటం కూడా గొప్పతనమే. యోగయుక్త స్థితిలో స్థితులై పాత్రలు శుభ్రం చేసేవారు కూడా శ్రేష్ఠపదవిని పొందుతారు. అది నోటితో చెప్పే ఉపన్యాసం, ఇది స్థితితో చేప్పే ఉపన్యాసం.



Created by Universal Document Converter

**30-01-1988**

182 ఎవరైనా గౌరవిస్తే సంతోషించడం సహనశీలతకాదు. ఎవరైనా శత్రువులై, క్రోధితులై అపకారీ శబ్దాల వర్షం కురిపించినా, ఆ సమయంలో సంకల్పంలో కానీ ముఖకవళికల్లో కానీ అసంతృప్తత అనుభవం అవ్వకుండా ఉండటమే "సహనశీలత". మహావీర్ హనుమంతునికి చేతిలో పెద్ద పర్వతం తీసుకువెళుతున్నట్లు చూపిస్తారు. అదేవిధంగా పెద్ద విషయాలు చిన్నవిగా చేసుకోండి.

**03-02-1988**

183 వాస్తవానికి సేవ అనేది మాయాజీత్‌గా చేస్తుంది. కానీ మాయ ఎందుకు వస్తుంది? **30, 40** సెంటర్సు ఉన్నాయని సంతోషపడిపోకండి. సెంటర్స్‌తో పాటు మాయ కూడా పెరిగిపోతుంది. ఈవిధమైన సేవలు బాబా రికార్డులో జమ అవ్వవు. నా హక్కు, నా హక్కు అంటున్నారుథ కానీ బాబా యొక్క హక్కు ఎక్కడికి వెళ్ళిపోయింది? అదే మాయ.

**16-02-1988**

184 ఒకవేళ స్మృతిలో తయారు చేసిన ఆహారాన్ని స్మృతిలో తినకపోతే స్థితిని క్రిందకు తీసుకు వచ్చేస్తుంది. ఉదాహరణకు ఆసుపత్రిలో రోగి జాయిన్ అయినప్పుడు నర్సులు ధ్యాసతో మందులు ఇస్తారు జబ్బు కొంత నయం అవుతుంది. కొన్ని మందులు ఇచ్చి, రోజూ వాడుకోమని ఇంటికి పంపిస్తారు. ఆ మందులు రోజు వాడని పక్షంలో వ్యాధి తిరగబెడుతుంది. అదేవిధంగా స్మృతిలో తయారు చేయాలి. స్మృతిలో భుజించాలి. అప్పుడు అది ప్రసాదంగా మారి మనస్సుకి, శరీరానికి శక్తినిస్తుంది. స్మృతిలో తీసుకున్న భోజనం, సత్యమైన ధన సంపాదనకే దోహదం చేస్తుంది.

**20-02-1988**

185 చేసి చేయించేవారు శివబాబా ఒక్కరే! ఎవరి బుద్ధికైనా సంకల్పం ఇచ్చి విశ్వకార్యం చేయిస్తారు. పొందేవారు పిల్లలే, శివబాబా ఏమీ పొందరు కనుక పిల్లలే సేవ చేయాలి. రాత్రి పది గంటల వరకు సేవ చేస్తే అమృతవేళ అలసట వస్తుంది. నియమ ప్రమాణంగా కూర్చుంటారు కానీ శక్తి రాదు.

అవ్యక్త వతనం యొక్క సాధనాలు ప్రకృతికి అతీతమైనవి అందుకే అవి పాడవ్వవు, చెడిపోవు. ద్వాపరయుగంలో కూడా మొదటి భక్తులుగా బ్రాహ్మణాత్మలే పూజలు మొదలుపెడతారు.

**07-03-1988**

186 ప్రపంచం ఎప్పుడైతే అన్ని విషయాల్లో అతిలోకి వెళ్ళిందో అప్పుడే అంతమైపోతుంది. ఆ సమయానికి ముందు మీకు బేహద్ వైరాగ్య వృత్తి సదాకాలికంగా ఉంటుంది. మిగిలిన ఆత్మలకు అల్పకాలిక వైరాగ్యం అతి సహజంగా వస్తుంది. శివబాబా యొక్క పరిచయం లేని కారణంగా శివబాబాను స్మృతి చేయలేరు కానీ, అందరికీ తండ్రి, రచయిత ఒక్కరే అని తండ్రి యొక్క లీలలు గానం చేస్తూ ఉంటారు.



Created by Universal Document Converter

**19-03-1988**

భగవంతుడు ఒక్కడే! అనే మూల సిద్ధాంతం ద్వారా కొంతమంది ద్వాపర కలియుగాల్లో పరోక్షంగా శివబాబా నుండి శక్తిని సంపాదించి సిద్ధి పొందారు.

**23-03-1988**

187 నలువైపులా ఇప్పుడు ఈ మాట రావాలి - "నా బాబా" అని. బ్రహ్మాకుమారీ బాబా కాదు, మన బాబా అని అందరూ అనాలి. అప్పుడే పరంధామం యొక్క తలుపులు తెరుచుకుంటాయి. ఎప్పుడైతే మన బాబా అని అన్నారో అప్పుడు అందరికీ ముక్తి యొక్క వారసత్వం లభిస్తుంది. ఈవిధంగా విశ్వంలో అన్ని ఆత్మలకు ఆత్మిక తండ్రి శివబాబా వచ్చారు అని సందేశం ఇవ్వండి.

**31-03-1988**

188 మీరు ఉపన్యాసం చెప్పేటప్పుడు, జ్ఞానం యొక్క గుహ్య విషయాలను స్పష్టంగా వినిపించాలి. ఎవరూ మీ మహిమ చేయడం కాదు. మిమ్మల్ని పొగడటం కాదు, పరమాత్మ జ్ఞానాన్ని సిద్ధి చేసేవారిగా తయారు చేయండి. మీరు మైట్ అవ్వండి, వారిని మైక్‌గా చేయండి.

## ----1989----

**11-11-1989**

189 దివ్యజన్మ తీసుకున్న మీరు తనువు ద్వారా సాధారణ కర్మ చేయకూడదు. బుద్ధి ద్వారా బాబాను స్మృతి చేస్తూ బుద్ధిని దివ్యబుద్ధిగా తయారు చేసుకోవాలి. ధనాన్ని సామాన్య రీతిలో ఉపయోగించుకోకూడదు. ఎందుకంటే సాధారణ కర్మలు ప్రాప్తినివ్వవు. శ్రేష్ఠ కర్మలు వర్తమానానికి మరియు భవిష్యత్తుకు కూడా ప్రాప్తినిస్తాయి. ఈరోజు ఎవరికీ దు:ఖం ఇవ్వలేదు కదా అని సంతోషించడం కాదు, ఎంతమందికి జ్ఞానం ద్వారా సుఖాన్ని ఇచ్చాను అని పరిశీలించుకోండి. అదే భవిష్యత్తుకు జమ అవుతుంది.

**15-11-1989**

190 ఆత్మకు శివబాబా నుండి టచింగ్ ఎప్పుడు వస్తుందంటే - విశాలబుద్ధి లేనప్పటికీ, సత్యమైన మనస్సు వున్న కారణంగా, సమయం ప్రమాణంగా, డ్రామా ప్లాన్ అనుసారంగా తండ్రి అయిన యజమాని రాజీ అయిన కారణంగా బుద్ధికి టచింగ్ వస్తుంది. శివబాబా టచింగ్‌లో అద్భుతమైన శక్తి, సర్వుల సహయోగం ఉంటుంది. ఇదే శివబాబా టచింగ్‌కు నిదర్శనం.

191 ఏకవ్రత (ఒకనితోనే సర్వసంబంధాలు) ఆత్మలంటే శివబాబాకు చాలా ఇష్టం. ఇటువంటి వరదానీ ఆత్మలను వరదానాల యొక్క ప్రాప్తితో ప్రతీ సమయం సంపన్నంగా చేసేస్తారు. పాస్-విత్-ఆనర్‌గా కూడా చేసేస్తారు. పాస్-విత్-ఆనర్‌గా అవ్వని వారందరికీ ధర్మరాజుపురిలో శిక్షలు ఉంటాయి.

**27-11-1989**

192 చిన్నచిన్న విషయాల్లో బుద్ధిని మనస్సుని ఉపయోగిస్తున్న కారణంగా సూక్ష్మ సేవ



Created by Universal Document Converter

ఏకాంతప్రియులుగా అవ్వలేక పోతున్నారు. ఏకాంత ప్రియ ఆత్మ ఎంత హడావిడి పరిస్థితుల్లో ఉన్నా కానీ ఒకటి లేదా రెండు నిమిషాలు తీసి శివబాబాతో ఏకాంతాన్ని అనుభవం చేసుకుంటుంది. ఈ ఏకాంతం మనస్సు, బుద్ధికి శక్తినిస్తుంది. ఎలాగైతే సాగరంపై అలలు నిరంతరం ధ్వని చేస్తూ ఉంటాయి. కానీ లోతులకు వెళ్ళితే ధ్వని ఉండదు. అదేవిధంగా మనం జ్ఞాన సాగరంలో లీనమైతే సూక్ష్మసేవ పెరిగిపోతుంది. ఆ సూక్ష్మసేవ ఇతర ఆత్మలకు ప్రత్యక్ష ఫలం యొక్క అనుభవం చేయిస్తుంది.

**193** టీచర్స్‌కు సేవలో చాలా గొప్ప మహత్త్యం ఉంది. శివబాబాకి ఆ యొక్క ప్రత్యక్షత ప్రమాణం చూపించకపోతే ఆ టీచర్ యోగ్య టీచర్ యొక్క లిస్ట్‌లోకి రారు, అంటే సామాన్య టీచర్‌గా ఉండిపోతారు.

**194** సంగమయుగంలో ప్రతీ ఖజానా బేహద్ సేవలో ఉపయోగించే స్వర్ణిమ అవకాశం లభించింది. కావున సంపాదనలో ఎక్కువభాగం అలౌకిక కార్యంలో ఉపయోగించండి. అప్పుడు శివబాబా కల్పం అంతా అనేక రెట్లు మీకు ఇస్తారు.

**13-12-1989**

**195** యోగంలో కూర్చున్నప్పుడు ఆత్మాభిమాని స్థితికి బదులు సేవా స్మృతి రాకూడదు. ఎందుకంటే అంతిమ సమయంలో అశరీరి అవ్వడానికి బదులు సేవ యొక్క సంకల్పం నడిస్తే సెకను యొక్క పేపర్‌లో ఫెయిల్ అయిపోతారు. ఆ సమయంలో నిరాకారి, నిర్వికారి, నిరహంకారి స్థితిలో ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేదా మరేదీ గుర్తు రాకూడదు.

**31-12-1989**

**196** నెంబర్‌వన్ ప్రజలు తక్కువలో తక్కువ బాబా యొక్క స్నేహాన్ని అనుభవం చేసుకుంటారు అంటే సహయోగిగా ఉంటారు. కానీ సమర్పణ అవ్వరు. కేవలం సదా బాబాతో స్నేహంతో ఉంటారు, పరివారం లేదా అక్కయ్యలు అన్నయ్యలతో కాదు. ఇప్పుడు ఎవరైతే సేవ చేస్తున్నారో వారితో స్నేహీగా అవుతున్నారు. కానీ, బాబా యొక్క స్నేహం అనుభూతి చేసుకోవాలి అప్పుడే వారు నంబర్‌వన్ ప్రజలు అవుతారు.

## ---1990---

**06-01-1990**

**197** తనువు యొక్క స్వచ్ఛత అంటే తనువుని ఆత్మకి మందిరంగా బావించి ప్రతీ స్థూలకర్మేంద్రియాన్ని పవిత్రంగా ఉంచుకోవడం. ఉదాహరణకు నోటి మాటలు మధురంగా ఉండాలి, కఠినంగా ఉండకూడదు. మనస్సు యొక్క స్వచ్ఛత అనగా మీ పురుషార్థంలో వచ్చే జయాపజయాలు బాబా ముందు దాచకుండా తెలియజేయాలి. సేవ కూడా స్వచ్ఛమైన మనస్సుతో చేయాలి. ఎన్ని మేళాలు చేసినా, ఎన్ని కోర్సులు చెప్పినా స్వచ్ఛత లేకపోతే ఫలితం ఉండదు. స్వచ్ఛబుద్ధి ఉన్న ఆత్మ ఏదైనా శ్రేష్ఠకార్యం చేసేముందు జరిగిపోయిన వ్యర్థ విషయాలు జ్ఞాపకం ఉంచుకోదు. ఇదే సేవలో సత్యత. జరిగిపోయిన విషయాలను జ్ఞాపకం చేసుకోవటం వలన వ్యర్థసంకల్ప రచన జరుగుతుంది.



Created by Universal Document Converter

198 యోగ్యటీచర్ యొక్క భండారా నిండుగా ఉండాలంటే ప్రతీ ఒక్కరినీ ఆత్మగా భావించి ఆహ్వానించాలి. ఆర్థిక స్థితిగతులు లేక వారి యొక్క హోదాలను చూసి మన మనస్సు వారు సహయోగులు అవుతారు అనే కోరిక వైపు ఆకర్షించకూడదు. వారందరినీ శివబాబా వైపుకు ఆకర్షింప చేయడమే ఆత్మీయత. ఆత్మిక ఆకర్షణ సేవను, సేవాకేంద్రాన్ని, సాధనాలను, సహజంగా మరియు స్వతహాగా పెంచుతుంది.

**10-01-1990**

199 ఒక్కొక్కసారి మనం సాధారణ కర్మ లేదా వ్యర్థ కర్మ చేస్తూ ఉంటాం. అది ఒప్పో తప్పో మనకు తెలియక పరవశం అయిపోతూ ఉంటాము. అటువంటి పరిస్థితుల్లో సిద్ధి పొందాలంటే, బాబా ఎవరినైతే నిమిత్తం చేసారో, వారి ఆజ్ఞకు విలువ ఇవ్వాలి అనగా వారి ఆజ్ఞను పాటించాలి. నిమిత్తమైన వారికి చెబితే ఎవరికైనా చెబుతారోమో అని మోసపోవద్దు. నిమిత్త ఆత్మ ఆజ్ఞకు విలువిచ్చినప్పుడు అది ఒకవేళ ఏదైనా చెడు పనిగా మారిపోతే మీకు భాధ్యత ఉండదు మరియు పాపం కూడా ఉండదు. ఇది శివబాబా యొక్క గ్యారంటీ! వాస్తవానికి నిమిత్త ఆత్మ అనగా త్యాగి, తపస్వీ ఆత్మ.

**14-01-1990**

200 వ్యర్థం చాలా నష్టం చేస్తుంది. శారీరకశక్తి కూడా తరిగిపోతూ ఉంటుంది. (1) వ్యర్థం మాట్లాడేవారు చిన్న విషయాన్ని పెద్దదిగా చేసి చెప్తారు (2) హద్దుదాటి వేళాకోళం చేసుకోవడం కూడా వ్యర్థంలోకి జమ అవుతుంది (3) అక్కడి ఇక్కడి సమాచారాలు వినడం, వినిపించడం కూడా వ్యర్థ ఖాతాలో జమ అవుతుంది. (4) సేవా-సమాచారం, సేవ చేసే సహయోగుల యొక్క బలహీనతలను ఆలోచించడం, తెలియజేయడం కూడా వ్యర్థ ఖాతాలో జమ అవుతుంది. ఈ విషయాలు వాయుమండలాన్ని కలుషితం చేసేస్తాయి.

**22-01-1990**

ఎన్ని సెంటర్సు తెరిస్తే, ఎంత సేవ చేస్తే అంత రాజుగా అవుతామని అనుకోవద్దు. సేవలో హద్దు యొక్క నామరూపాలు ఉండకూడదు అప్పుడే విశ్వమహారాజుగా అవుతారు.

**19-03-1990**

201 ఏ కార్యం చేసినా తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం ఉండాలి. ఈరోజుల్లో రెండు రకాల వ్యక్తులు ఉన్నారు. చాలా ఆర్భాటంగా చేస్తే బయటి వారు అనుకుంటారు - వీరి వద్ద చాలా ధనం ఉంది అని, అలాగని సాధారణంగా చేస్తే విలువ ఉండదు. కావున మధ్యస్థంగా చేయాలి. జ్ఞాన పుస్తకాలు తయారుచేసినా అవి చిన్నవిగా, మధురంగా, సారయుక్తంగా ఉండాలి. విస్తారంలోకి వెళితే బుద్ధికి భారం అయిపోతుంది.

**25-03-1990**

202 ఆధారాన్ని పునాదిగా చేసుకోకూడదు. సాధన - సాధనాలు రెండింటి సమానతలో ఉంచుకోవాలి. కేవలం యోగంలో కూర్చోవటాన్ని సాధన అనరు. సాధన అంటే శక్తిశాలి స్మృతి. సేవ నాలుగు రకాలుగా చేయాలి మరియు ధ్యాస పెట్టాలి. (1) స్వసేవ



Created by Universal Document Converter

(2) విశ్వసేవ (3) మనసా సేవ (4) యజ్ఞసేవ. యజ్ఞసేవ అనగా ఏ స్థానంలో ఉన్నాకానీ అది యజ్ఞకుండంగా భావించాలి. కేవలం మధువనం, సెంటర్స్ మాత్రమే యజ్ఞకుండాలు కావు. యజ్ఞసేవ అంటే కర్మణా ద్వారా ఏదొక అలౌకిక సేవ చేయటం. కొంతమంది అనుకుంటున్నారు - మాకు ధనం లేదు అందువలన ధనం సంపాదించుకోవడానికి ఉద్యోగం చేయాలి అనుకుంటున్నారు. కానీ సమర్పిత ఆత్మ యజ్ఞంలో ధ్యాసతో ఎంత ధనాన్ని పొదుపు చేసినా లేక ఇతరులకు ప్రేరణ ఇచ్చి ధనాన్ని అర్పణ చేయించినా, స్వయం కోసం ఉపయోగించకుండా, విశ్వసేవలో ఉపయోగిస్తే వారికి ధనసేవలో భాగం వచ్చేస్తుంది.

స్వసేవ - స్వ అంటే ఆత్మ. ఆత్మ పరివర్తన కోసం చేసే తీవ్ర పురుషార్థమే స్వసేవ. ఈ సేవలో అమృతవేళ నుండి రాత్రి నిద్రించే వరకు బాబా ఇచ్చే శ్రీమతంలో దాగి వున్న సూక్ష్మనియమాలు ఉల్లంఘన చేయకూడదు. వాటిని ధారణ చేసి శక్తిశాలిగా తయారవ్వాలి.

మనసాసేవ - ఆత్మలో వున్న సూక్ష్మశక్తియైన మనస్సు విశ్వంలో జరిగే అలజడుల సంగరనలో వృత్తి (సంకల్పం) ద్వారా శాంతిని వెదజల్లటమే మనసా సేవ. ఇది అన్ని సేవలోకెల్లా చాలా సూక్ష్మమైనది మరియు వేగవంతమైనది.

విశ్వసేవ - ఏదొక విజ్ఞాన సాధనాల ద్వారా తమోగుణీ ఆత్మలకు శివబాబా సందేశాన్ని ఇవ్వటమే విశ్వసేవ. ఉదహరణకు పుస్తకాలు, సి.డిలు మొదలైనవి. ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ పైన తెలిపిన నాలుగు సేవల్లో ఏ రెండు సేవలైనా సంపూర్ణంగా చేసినట్లయితే మిగిలిన రెండు సేవల్లో మార్కులు జమ అవుతాయి. కానీ ఇచ్చట సంపూర్ణం అనేది ముఖ్య విషయం. ఉదాహరణకు - లౌకిక కార్యంలో ధనం ఒక్కటే ఎక్కువగా పుష్కలంగా సంపాదించినప్పుడు అన్ని సదుపాయాలు సహజంగా పొందుతారు.

ఎవరైతే విశేషంగా ప్రగతి భట్టీ పెట్టుకుంటారో, శివబాబా పరంధామం నుండి ప్రతీ సెకను ఆ భట్టీలో ఉన్న ఆత్మలను ఆశీర్వదిస్తారు. ఎందుకనగా లక్ష్యం ఉంది కానీ లక్షణాలు లేవు. ఆశీర్వాదాలు అనగా దివ్యగుణాలను ప్రసాదించడం. ఇది చాలా గొప్ప భట్టీ ఇది ఎవరికి వారు పెట్టుకొనవచ్చు.

**31-03-1990**

అజ్ఞానీ ఆత్మలు శివబాబాను తెలుసుకోలేని కారణంగా ధర్మపితలను లేదా గురువులను లేదా వారి ఇష్టదేవతలను భగవంతునిగా భావించి పిలుస్తున్నారు. కానీ మీకు తెలుసు ఈ సమయంలో శివబాబా తప్ప ఇంకెవ్వరి ద్వారా ప్రాప్తి లభించదు. ఎందుకంటే బాబా సంపూర్ణ దయాసాగరుడు, జనన మరణాలకు అతీతుడు. కావున పైన తెలియజేసిన వారిలో ఎవరొకరి ద్వారా శివబాబాయే ప్రాప్తిని ఇస్తుంటారు.



Created by Universal Document Converter

## ---1991---

**10-04-1991**

203 దానం కంటే పుణ్యం గొప్పది. పుణ్యకర్మ నిస్వార్థ సేవ యొక్క కర్మ. దానం బయటకు కనిపిస్తుంది. పుణ్యకర్మ మనస్సులో జరుగుతుంది. పుణ్యకర్మ అంటే మనస్సులో కల్గిన దయ భావన ద్వారా ఏ ఆత్మకు ఏ సమయంలో ఏది అవసరమో అది సహయోగం ఇవ్వడం. దు:ఖం తీసుకోకండి దు:ఖం ఇవ్వకండి - ఇదే పుణ్యాత్మ యొక్క లక్షణం. తపస్వీ ఆత్మగా కూడా అవుతారు. నిందను కూడా ప్రశంసగా భావించడమే పుణ్యాత్మ యొక్క దివ్యగుణం.

**26-10-1991**

204 తపస్సు సర్వ అవసరాలను సమయానికి సహజంగా పూర్తి చేస్తుంది.

**04-12-1991**

205 ఈ యజ్ఞము ఆది నుండి అంతిమం వరకు నడిపించేది శివబాబా. ముమ్ముందు అక్కడి వారిని ఇక్కడికి, ఇక్కడివారిని అక్కడికి కూడా మారుస్తాను (టీచర్స్‌ని). పాండవులను కూడా మారుస్తాను. మీదా ఏమిటి? బాప్‌దాదా ఇచ్చారు, బాప్‌దాదా తీసుకుంటారు. ఈ విషయంలో నష్టోమోహులుగా ఎవరెడీగా ఉండాలి.

మనస్సుతో నిండుగా ఉండే వారు స్థూలసాధనాలు లేకపోయినప్పటికి శివబాబా వున్నారు, వారిలోనే అన్ని దాగి ఉన్నాయి అనే సంతోషంతో హృదయం నిండిపోతుంది. మనస్సు యొక్క నిండుదనం లేనివారు స్థూలసాధనాలు ఉన్నా సంతృప్తిగా ఉండరు.

206 నిజాయితీ ఆత్మలకు గుర్తు ఏ శివబాబా ఖజానాను వ్యర్థం చేయదు. ఒకవేళ జ్ఞాన ధనాన్ని కూడా సమయం అనుసరించి సర్వాత్మలపట్ల లేక స్వయం పట్ల ఉపయోగించకపోతే ఆ ఖజానా ఎప్పటికీ పెరుగదు. ఉదాహరణకు వడ్డీ వ్యాపారస్తులు బీరువాలో ఉంచుకుంటే వడ్డీ పెరుగదు కదా.

## ---1992---

**02-03-1992**

207 అల్పకాలిక విజయంలో చాలాకాలం యొక్క ఓటమి నిండి ఉంది. అదేవిధంగా అల్పకాలిక ఓటమిలో సదాకాలిక విజయం నిండి ఉంది. ఉదాహరణకు లౌకికంలో కొంతమంది ఈవిధంగా భావిస్తారు. - అన్యాయంగా అక్రమంగా సంపాదించినవారే పైకి వస్తున్నారు అని. కానీ వారికి ఈ ఒక్క జన్మలోనే ప్రాప్తులన్నీ సమాప్తి అయిపోతాయి. విద్యార్థిగా స్కూలులో జాయిన్ అవ్వటంతోనే ఉద్యోగిగా అవ్వాలనుకోరాదు.

**16-03-1992**

208 ఒకవేళ ఎవరైనా జ్ఞానం నుండి తొలగిపోతే శివబాబా వారిపై కూడా ఆశ పెట్టుకుంటారు, ఈరోజు కాకపోతే, రేపు అయినా తిరిగివస్తారు అని. నిమిత్తంగా సాకారంలో బ్రహ్మ అయినా కానీ యోగం శివబాబాతోనే జోడిస్తున్నారు కదా. వారసత్వ కూడా శివతండ్రి నుండే



Created by Universal Document Converter

తీసుకోవాలి కదా. అంతిమంలో పరిస్థితులు ఆధారంగా తిరిగి శివబాబా దగ్గరకే వస్తారు. బాబా ఎప్పుడూ వెళ్ళిపోయినవారికి శాపం ఇవ్వరు, శుభ ఆశ పెట్టుకుంటారు. ఇదే భగవంతునిలో ఉన్న విశేషమైన దయాగుణం.

ఇతరుల యొక్క తనువు మనస్సు ధనాలను సేవలో ఉపయోగించే అవకాశం ఇవ్వండి. ఈ మూడింటిలో ఏదొకటి ఉపయోగించినా, ఆ శక్తుల ద్వారా సేవ చేస్తే, సత్యయుగ ప్రజలలోకి వచ్చేస్తారు.

**08-04-1992**

209 సేవలో యోగం కూడా కలసి ఉండాలి. యోగం అనగా స్వచ్ఛబుద్ధి. సేవలో నిమిత్త భావన నిర్మాన భావన తప్పక ఉండాలి. సేవలో అయథార్థ బావన యొక్క మురికి కలిస్తే, సేవా సఫలతలో రత్నాలతో పాటు రాళ్ళు కూడా వచ్చేస్తాయి. మీ అందరి లోపం కారణంగా విశ్వకార్యం సంపన్నం అవ్వకుండా ఆగిపోయింది.

మున్ముందు ఈవిధమైన సమయం రాబోతుంది - చేసేవారిని, తయారయ్యేవారిని మాత్రమే బాబా కలుసుకుంటారు. కేవలం చెప్పేవారిని కాదు. పది రెట్లు ఎక్కువ మారి పరివర్తన అవ్వండి. మీరు మారకపోతే శివబాబా మారవలసి వస్తుంది.

**21-11-1992**

210 కర్మలగుహ్యాగతి ఏమిటంటే ఎవరి చెడు అయినా పొరపాటైనా మనస్సులో ఉంచుకుని వర్ణన చేస్తూ ఇతరులకు వినిపిస్తున్నారు అంటే అది తిరిగి పదిరెట్లయి మీ దగ్గరకు కొంతసమయం తర్వాత వచ్చేస్తుంది. ఏవిధంగానైతే నూతిలో అరిస్తే తిరిగి ప్రతిధ్వనిస్తుందో అదేవిధంగా మీ వ్యర్ధం తిరిగి మీ వద్దకు వచ్చేస్తుంది. ఒకవేళ మీరు వారిని మంచిగా చేయాలని అనుకుంటే నిమిత్త స్థానంలో చెప్పండి, ఇంకెవ్వరికీ చెప్పకండి. మీరు చెప్పారు ఇతరులు విన్నారు, మీకు వారికీ పాపం తయారైపోతుంది. ఇది చాలా రహస్యమైన కర్మల గుహ్యాగతి. ఈ విషయం మాకు తెలియదని శివబాబాను నిందించకండి.

## ----1993----

211 **18-11-93**

హద్దులోని కోరికలు అంటే ఏమిటో తెలియనివారిగా ఉండాలి, వారినే రాజు అని అంటారు. హద్దు యొక్క కోరిక ఉత్పన్నం అయ్యిందంటే రాజుకి బదులు అడుక్కునే భికారిగా అయిపోతారు.

212 **25-11-1993**

జ్ఞాన స్వరూపం అంటే ప్రతీ సంకల్పం, మాట, కర్మ శక్తివంతంగా ఉంటాయి. జ్ఞానం అనగా ప్రకాశము వ్యర్ధం అనగా అంధకారం. జ్ఞాన స్వరూపం అంటే ప్రతీ సమయం, ప్రతీ సంకల్పం సమర్ధంగా ఉండాలి. సమయానికి యోగ ప్రయోగం చేయాలి మరియు ప్రయోగం విజయవంతం అవ్వాలి అదే జ్ఞాన స్వరూప స్థితి.



Created by Universal Document Converter

213 1. యోగం ద్వారా మొదట మన సంస్కారాలని మార్చుకోవటంలో ప్రయోగం చేయాలి.
2. ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితుల్లో యోగాన్ని ప్రయోగించి విజయీ అవ్వాలి. పురుషోత్తమ బ్రాహ్మణాత్మలకి ప్రకృతి దాసి. కానీ యజమాని దాసి ప్రభావంలోకి రావటం లేదు కదా!
3. వికారాలపైన విజయం పొందటంలో యోగాన్ని ప్రయోగం చేయాలి. ప్రయోగి ఆత్మల ముందు పంచవికారాలనే విష సర్పాలు కంఠహారంగా అయిపోతాయి. బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణుల అశరీరి తపస్వీ స్వరూపానికి స్మృతిచిహ్నమే శంకరుడు. యోగ ప్రయోగం ద్వారా సర్పాలపై విజయం పొందిన దానికి మరో స్మృతిచిహ్నం కృష్ణుడు సర్పాలపై నాట్యం చేయటం. ఎవరైనా విజయం పొందితే ఏమి చేస్తారు? నాట్యం చేస్తారు కదా! అలాగే ఇది కూడా వికారాలపై విజయం పొందిన దానికి రెండవ స్మృతిచిహ్నం.

214 ప్రతీ క్షేత్రంలో అనేకత, అధర్మం, తమోప్రదాన స్థితి ... ఈ మూడూ పెరిగిపోయాయి.

215 బాబాతో పాటు వ్యక్తులు మరియు సాధనాలు కూడా కావాలి అనుకునేవారికి బాబాతో సగమే స్నేహం ఉన్నట్లు. బాబా యొక్క స్నేహం ద్వారా సర్వ ప్రాప్తులు పొందదానికి బదులు వ్యక్తుల ద్వారా అల్పకాలిక ప్రాప్తిని కోరుకుంటారు. ఎంతగా అంటే అదే అవసరం అనేటంతగా. దానిని తగుల్పాటు అని కూడా తెలుసుకోలేరు. వారే కేవలం స్నేహం చేసే ఆత్మలు.

216 స్నేహం నిలుపుకునే పిల్లలు బాబా యొక్క సర్వ ఆశలను పూర్తి చేస్తారు. బాబాతో లీనమై ఉంటారు. లీనమై ఉండేవారు బాబా నుండి వేరవ్వలేరు. ఏ రకమైన తోడు వారిని ఆకర్షితం చేయలేదు. వీరికి బాబాయే ప్రపంచం. స్నేహాన్ని నిలుపుకునేవారికి బాబా నుండి విశేష సహాయం, ఉత్సాహ ఉల్లాసాలు లభిస్తాయి.
ఒక్క బాబాతో సర్వ సంబంధాల యొక్క తోడు యొక్క అనుభవాన్ని పెంచుకోండి. స్థూల జీవితంలో స్థూల రూపంలో ప్రతీ పరిస్థితిలో సహయోగం ఇచ్చేవారు బాబా. ఈ అనుభవాన్ని పెంచుకోండి. శివబాబా నిరాకారుడు, బ్రహ్మాబాబా ఆకారి కనుక సాకారంలో సహాయం అందించలేరు అనుకోకండి. సాకార స్వరూపంలో కూడా బాబా తోడుని అనుభవం చేసుకోండి. ఈ అనుభూతిని లోతుగా అర్థం చేసుకోండి. స్వయాన్ని దీనిలో గట్టిగా చేసుకోండి. అప్పుడు ఇక ఏ వ్యక్తి, సాధనం మిమ్మల్ని ఆకర్షితం చేయలేవు.

**23-12-93**

217 వ్రతము అనగా దృఢ సంకల్పం. పవిత్రతయే మన వ్రతం. వ్రతం ద్వారానే వృత్తి మారుతుంది. శాంతి తక్కువగా ఉంది అంటే పవిత్రత తక్కువగా ఉన్నట్లే.

218 శక్తి స్వరూపంగా అవ్వటంలో మరియు బాబా సమానంగా అవ్వటంలో విఘ్నం వేసేది ఏమిటంటే వ్యర్థం ఆలోచించటం, చూడటం, మాట్లాడటం. వ్యర్థం ఉన్నవారికి ఆత్మ స్మృతి ఉండదు, వ్యక్తులు మరియు విషయాలే స్మృతి వస్తాయి.

219 నేను పొరపాటు కాదు వాళ్ళదే పొరపాటు అంటున్నారు పిల్లలు. కానీ దానిని ఎలా మార్చాలి అనేది రావటం లేదు. తప్పు ఉన్నవారిని మార్చాలా లేక సరిగ్గా ఉన్నవారిని మార్చాలా?



Created by Universal Document Converter

ఇద్దరినీ మార్చాలి. మారటం అంటే ఆధ్యాత్మిక భాషలో ముందుకి వెళ్ళటం అని అర్థం. కనుక మీరు మారుతున్నారు అంటే ముందుకి
వెళ్తున్నారు అని అర్థం.

## ---1994---

**17-11-1994**

220 రోజంతటిలో మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేయండి ఎంతబిజీగా వున్నా కానీ, మధ్యమధ్య ఒక్క సెకను అయినా కానీ అశరీరిగా అయ్యే అభ్యాసం చేయండి. ఈ అభ్యాసం చేయడానికి నేను బిజీగా ఉన్నాను అని ఎవరు అనలేరు కదా. దీనికొరకు ఒక్క సెకను తీయవలసిందే, అభ్యాసం చేయవలసిందే! ఒకవేళ ఎవరితో మాట్లాడుతున్నా కానీ, ఎవరితో పనిచేస్తున్నా కానీ వారితో కూడా ఒక్క సెకను ఈ అభ్యాసం చేయించండి. ఎందుకంటే సమయప్రమాణంగా ఈ అశరీరి స్థితి యొక్క అనుభవం లేదా అభ్యాసం ఎవరిలో ఎక్కువగా ఉంటుందో వారు ముందు నెంబరు తీసుకుంటారు. ఎందుకంటే వినిపించాను కదా - సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. అశరీరిగా అయ్యే అభ్యాసం ఉంటే వెంటనే సమయం యొక్క సమాప్తి యొక్క వైబ్రేషన్సు వస్తాయి. అందువలన ఇప్పటి నుండి ఈ అభ్యాసాన్ని పెంచండి. తరువాత చేస్తాం అని అనకండి. ఎంతగా చాలా కాలాన్ని కలుపుకుంటారో అంత రాజ్య భాగ్యం యొక్క ప్రాప్తిని కూడా ముందు తీసుకుంటారు. మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేస్తూ ఉంటే స్వతహాగానే శక్తిశాలీ స్థితిని సహజంగానే అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు చిన్న చిన్న విషయాల కోసం పురుషార్థం చేయవలసి వస్తుంది అప్పుడు అవన్నీ సమానంగా అయిపోతాయి.

221 కర్మలో బిజీ అయితే, కర్మ శ్రేష్టంగా అవ్వదు. కర్మలో స్మృతి ఉంటేనే శ్రేష్ఠంగా అవుతుంది.

**05-12-1994**

222 యధార్థ వైరాగ్యవృత్తి యొక్క సహజ అర్థం - ఆత్మల యొక్క సంప్రదింపుల్లోకి వచ్చినా, సాధనాల యొక్క సంబంధంలోకి వచ్చినా, సేవ యొక్క ఛాన్సులో ఛాన్సలర్ అయ్యే భాగ్యం లభించినా కానీ సర్వుల సంబంధంలో సంప్రదింపుల్లో ఎంత అతీతమో అంత ప్రియంగా ఉండాలి. వీటి బ్యాలెన్స్ (సమానత) ఉండాలి. కానీ జరిగేది ఏమిటి? ఒక్కొక్కసారి అతీతం యొక్క శాతం పెరిగిపోతుంది. ఒక్కొక్కసారి అతిప్రియం యొక్క శాతం పెరిగిపోతుంది. అతిప్రియం అంటే నిమిత్తభావం నిర్మాణ భావంగా ఉండాలి. కానీ ఈ అతిప్రియం యొక్క స్థితి నిమిత్తం మరియు నిర్మాన భావానికి బదులు "నీది" అనే భావంలోకి తీసుకు వచ్చేస్తుంది. ఇది "నాదే" - ఈ స్థానం నాదే, ఈ సర్వసాధనాలు నావే, నా భాగ్యానుసారం లభించాయి, ఇంత శ్రమతో ఈ సాధనాలను, స్థానాన్ని లేదా సేవను లేదా ఏ సేవా సహయోగులను (విధ్యార్థులను) ఇంత శ్రమచేసి ఇంతవరకు తీసుకు వచ్చాను. నా శ్రమకు ఏ విలువ



Created by Universal Document Converter

లేదా? ఇలా నిమిత్తభావం మరియు నేను అనే భావం రెండింటికీ తేడా ఉన్నదా? లేక రెండూ ఒకటేనా? ఈ నేను అనేది రాయల్ రూపంగా పెరిగిపోతుంది.

**9-3-94**

223 ఇతరుల సోమరితనం యొక్క ప్రభావం మీ మీద పడకూడదు, మీ దృఢత యొక్క ప్రభావం ఇతరులపై పడాలి. నేను చేయాలి అనుకోవటమే దృఢత. దృఢత ఉంటే సఫలత వస్తుంది, దృఢత లేకపోతే బలహీనత వస్తుంది.

224 అక్కడక్కడా భక్తులు శివుని ప్రతిమకి కిరీటం పెడతారు; ఎందుకు? ఎందుకంటే బాబా మిమ్మల్ని కిరీటధారిగా తయారుచేశారు. బాబాకి కిరీటం ఉండదు ఎందుకంటే కిరీటాన్ని మస్తకానికి (శిరస్సు) ధరింపచేస్తారు. నిరాకారి బాబాకి మస్తకం ఉందా? శరీరమే లేకపోతే మస్తకం ఎలా ఉంటుంది! ఇది కేవలం స్నేహానికి గుర్తు.

225 ఎందుకు? ఏమిటి? ఎలా?ఈ ప్రశ్నలతోనే వ్యర్ధ సంకల్పాల వరుస పెరిగిపోతుంది. త్రికాలదర్శులు కనుక ఎలా అనకూడదు, ఇలా అనాలి. వై వై (ఎందుకు?) అనేదానికి బై బై (వీడ్కోలు) చెప్పి ఫ్లయ్ ఫ్లయ్ (ఎగరాలి) అనాలి.

226 మనస్సులో దృఢ సంకల్ప దీపం వెలిగించండి. బాబా చెప్పినట్లు చేస్తాము అని దృఢ సంకల్పం చేయటమే దీపం వెలిగించటం. బాబా సమానంగా అవ్వటంలో ఏవైతే విఘ్నాలు వేస్తున్నాయో వాటిని కట్ చేయండి. అదే కేక్ కట్ చేయటం. అందరి మనస్సులో బాబా ప్రత్యక్షతా జెండా ఎగరవేయండి, ఇదే జెండా ఎగురవేయటం. సదా సంతోషం అనే నాట్యం చేస్తూ ఉండండి. మాయ ఎవరొకరి ద్వారా మీ సంతోషాన్ని పోగొట్టాలి అని చూస్తుంది కానీ ఎవరు ఏ రకంగా మీ సంతోషాన్ని తక్కువ చేసినా లేదా తక్కువ చేయాలని ప్రయత్నించినా మీరు ఎంత వరకు జీవించి ఉంటారో అంతవరకు సంతోషంగానే ఉండాలి. సంతోషంగా ఉండండి మరియు సంతోషం అనే మిఠాయి అందరికీ పంచండి. స్థూల మిఠాయితో నోరు మాత్రమే మధురం అవుతుంది కానీ సంతోషమనే మిఠాయితో తనువు, మనస్సు, హృదయం అన్నీ సంతోషం అయిపోతాయి. మధురమైన బాబా, నా బాబా అనే పాట నిరంతరం పాడుకుంటూ ఉండండి.

**14-4-94**

227 వ్యర్థం అంటే ఏమిటో తెలియని అమాయకులు అవ్వండి. వ్యర్ధ విషయాలు తయారు చేయటంలో తెలివైనవారిగా ఉండకండి, వ్యర్ధ విషయాలు చూడకండి, వ్యర్ధ విషయాలు మాట్లాడకండి. బాబాని చూడండి, బాబా సమానంగా అవ్వండి. శ్వాస, మాట, కర్మ అన్నింటిలో వ్యర్థం అంటే ఏమిటో తెలియకూడదు. అప్పుడు దివ్యత స్వతహాగానే అనుభవం అవుతుంది. వ్యర్థంతో అమాయకులు అయిపోతే తయారైన సేవావేదిక మీకు లభిస్తుంది. ఇప్పుడు మైక్ అయ్యారు కానీ మైట్ అవ్వాలి. విషయాలనే మేఘాలు చూసి భయపడకండి, సెకనులో దాటేసే విధి తెలుసుకోండి. ఆత్మ అయ్యి రథం (శరీరం) ద్వారా చేయించటం - ఇదే పురుషార్ధం. మీరు అర్జునులు అనగా అలౌకిక జనులు.



Created by Universal Document Converter

228 బలహీన సంకల్పాలు ఉత్పన్నం చేయకండి. వాటి పాలనలో చాలా సమయం వ్యర్థం అయిపోతుంది. వ్యర్థ సంకల్పాలు చాలా త్వరగా ఉత్పన్నం అవుతాయి. ఒక్క సెకనులో 100 సంకల్పాలు వచ్చేస్తాయి. వాటిని తొలగించుకోవడానికి చాలా శ్రమ పడుతుంది. అంతేకాదు ఆ సమయం అంతా బాబా ఆశీర్వాదాల నుండి వంచితం అయిపోతారు. కనుక శుద్ధ సంకల్పాలు చేయండి. బలహీన ఆత్మ ఎవరైనా మీ ఎదురుగా వస్తే ఆ శుశుద్ధ సంకల్పాలు ఛత్రచ్ఛాయగా పనిచేయాలి. వారి రక్షణకి సాధనంగా అవ్వాలి. మొదట అభ్యాసం చేసే సమయంలో యుద్ధం జరుగుతుంది. వ్యర్థ సంకల్పం శుద్ధ సంకల్పాన్ని సమాప్తి చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇదే పాండవ కౌరవ యుద్ధం. కానీ దృఢ సంకల్పం గల వారికి తోడు - శివబాబా.

229 స్నేహం కోసం తలతీసి ఇచ్చేయడానికైనా సిద్ధం అని అంటారు కానీ బాబా అంటున్నారు - మీ తల తీయకండి, మీలో ఉన్న రావణుని తల తీసేయండి. అన్ని తలలు తీసేయండి, రెండు లేదా మూడు ఉంచకండి. రావణుని తలపై గాడిద మూర్ఖత్వానికి గుర్తు.
సంకల్పం అనే విమానంలో మధువనం చేరుకోండి.

## ---1995---

**09-01-1995**

230 ఒక్క బ్రహ్మాబాబాను మాత్రమే కర్మలో అనుసరించండి. ఏ అక్కయ్యను అన్నయ్యను అనుసరించవద్దు. ప్రతీ వారిలో విశేషతలను చూడండి. దారి చూపించేవారు శివబాబా ఒక్కరే!

**19-01-1995**

231 మనస్సుతో తోడు నిలుపుకోకపోతే మధువనంలో ఉన్నా దూరంగా ఉన్నట్లే. సాకారంగా తోడు ఉండటం అనేది సామాన్యం.

**16-03-1995**

232 సేవ నేను చేస్తున్నాను. పేరు మరొకరికి వస్తుంది. ఇలా హద్దులోని పేరు వెనుక వెళ్ళకండి. బాబా యొక్క హృదయంలో సదా మీపేరు శ్రేష్ఠంగానే ఉంటుంది. బాబా హృదయంలో సదా మీపేరు ఉన్నప్పుడు ఇక ఏ సేవలోనైనా, కార్యంలోనైనా, ఏ విషయంలోనైనా మీపేరు లేకపోతే ఏమైంది? బాబా దగ్గర అయితే ఉంది కదా! భక్తి మార్గంలో హనుమంతుని చిత్రం చూపిస్తారు కదా! ఆయన హృదయంలో ఏమి ఉంటుంది? రాముడే ఉంటాడు.

233 మెజారిటీ ఈ పేరు గౌరవం మర్యాదలే పడవేస్తున్నాయి. మరియు ఈ పేరు గౌరవం మర్యాదలే నషాని కూడా ఎక్కిస్తున్నాయి. అయితే ప్రాప్తి రూపంలో చూడండి. ఒకవేళ ఏ కారణంగా అయినా మీ పేరు గుప్తంగా ఉంది. మీరు అనుకుంటారు నా పేరు ఉండాలి అని. మీది యథార్థమే అయినా కానీ ఏదొక ఆత్మతో కర్మలఖాతా కారణంగా లేక వారి



Created by Universal Document Converter

సంస్కారాల కారణంగా మీ పేరు లేదు. మీది ఒప్పు, వారిది తప్పు. అయినా కానీ వారిపేరు ఉంది. మీ పేరు లేదు అనుకోండి, అయినా కానీ పర్వాలేదు. విజయీమాలలో మీ పేరు నిశ్చితం అయిపోయి ఉంటుంది. అందువలన దీని గురించి కూడా చింతించకండి. ఈ రూపంలో మాయ ఎక్కువగా వస్తుంది. అందువలన ఇప్పుడు పొరపాటున మీ పేరు మిస్ అయిపోయినా ఏమీ ఫర్వాలేదు కానీ విజయీమాలలో మీ పేరు మిస్ అవ్వలేదు. ముందు మీ పేరే ఉంటుంది. ఇలా మీ పేరు యొక్క మహిమను జ్ఞాపకం ఉంచుకోండి. నా పేరు బాబా హృదయంలో ఉంది, విజయీమాలలో ఉంది. అంతిమం వరకూ నా పేరు సేవ చేస్తుంది. అలాగే గౌరవం ఎంత గొప్పది? భగవంతుడు కూడా మిమ్మల్ని తనకంటే ముందు ఉంచుతున్నారు. ముందు పిల్లలు అంటారా లేక ముందు బాబా అంటారా? ముందు పిల్లలే అంటే స్వయం భగవంతుడు మీకు గౌరవం ఇచ్చారు.

**25-11-1995**

**234** అంతిమ సమయంలో ధారణా స్వరూప ఆత్మలకు మార్కులు లభిస్తాయి. సేవకు ఒక మార్కు, ధారణకు పది మార్కులు ఒకవేళ మీరు జ్ఞానం చెప్పలేరు. మీ ధారణ ఇతరులకు ప్రేరణ ఇచ్చేదిగా ఉంటే సేవా ఖాతాలో మార్కులు జమ అయిపోతాయి. ఉదాహరణకు ఒక మాత చదువు రాదు, జ్ఞానం చెప్పలేదు. ఆ కుటుంబంలో ఎన్ని నిందలు వచ్చినా సహనశక్తిని ధారణ చేస్తే అది చూసి ఆ కుటుంబంలోని వారు పరివర్తన అవుతారు. ఇదే ధారణ అంటే. దానికి మార్కులు జమ అవుతాయి.

**235** మీరు సత్యమే అయినా కానీ మీకు అవకాశం లభించలేదు. ఈ విషయం బాబా హృదయంలో నోటు అయిపోతుంది. అడిగి అవకాశం తీసుకుని సేవ చేస్తే మంచిదే. కానీ వారికి మార్కులు కట్ అయిపోతాయి. ధర్మరాజు యొక్క సూక్ష్మ లెక్కలు చాలా గుహ్యమైనవి. ఒకవేళ మీకు అవకాశం లభించింది కానీ ఇతరులు యోగ్యమైనవారు, వారు కూడా అవకాశం కావాలనుకుంటున్నారు, కానీ దొరకలేదు. మీకు లభించిన అవకాశం వారికి యిస్తే ఆ పుణ్యంలో సగం వాటా మీకు లభిస్తుంది.

**04-12-1995**

**236** కొంతమందికి వారి లౌకిక స్థానంలో గొడవలు అశాంతిగా ఉన్న కారణంగా సెంటర్‌కు వస్తారు. అక్కడ శక్తిశాలీ వాతావరణం ఆకర్షితం చేస్తుంది లేదా బ్రాహ్మణ ఆత్మల ప్రేమ, పవిత్రత కూడా ఆకర్షిస్తాయి. మంచి సాంగత్యం దొరుకుతుంది. ప్రపంచం యొక్క వాయుమండలం కంటే ఇక్కడి సాంగత్యం మంచిగా ఉంటుంది. జ్ఞానం, పరివారం, వాయుమండలం బాగుంటుందని వస్తారు. వీరు రెండవ నంబరు ఆత్మలు అనగా త్రేతాయుగంలోకి వచ్చే ఆత్మలు. బాబా యజ్ఞసేవ అని మాత్రం అని రారు.

**237** సెంటర్‌లో నున్న విద్యార్థికి సూక్ష్మంగా లోభం యొక్క మాయ ఏవిధంగా వస్తుందంటే ఇంత సేవ చేసినా నన్ను చూడలేదు, కనీసం మంచినీరు అయినా ఇవ్వలేదు, ఇక్కడ సహయోగం చేసినా ఒక్కటే మానివేసినా ఒక్కటే అని అనుకుంటారు. కానీ వీరు బాబాను



Created by Universal Document Converter

చూడలేదు, నిమిత్త ఆత్మ యొక్క గౌరవాన్ని ఆశించిన కారణంగా, బాబా నుండి సహయోగం పొందరు.

**238** టీచర్స్‌కు లోభం రూపంలో మాయ ఎలా వస్తుందంటే – సెంటర్ మంచిగా ఉండాలి, సహయోగులు మంచిగా ఉండాలి అని భావిస్తారు. బాగా సహయోగం ఇచ్చేవారు వెళ్ళిపోతే గుండె దడదడ కొట్టుకుంటుంది. ఆ సమయంలో ఆ జిజ్ఞాసి సహయోగియా లేక శివబాబా సహయోగియా? బాబా సహయోగి అని పూర్తి నిశ్చయం మనస్సులో ఉంటే, ఒకరు వెళ్ళిపోతే, పదిమందిని శివబాబా పంపిస్తారు అనే విషయాన్ని గ్రహించి నిశ్చింతగా ఉంటారు.

**239** చాలాచోట్ల అక్కడి విషయాలు ఇక్కడి విషయాలు సేకరించి ఉపన్యాసం చెప్పే వారిని అనగా మురళీలో విషయాలు కాక ఇతర విషయాలను ఉపన్యసించే వారిని ముందు పెడతారు. వారు యోగంలో దృఢంగా లేకపోయినా కానీ వారినే ముందు పెడతారు. వారు భగవంతుని విద్యార్థులు అయినప్పటికీ భగవంతుని మహావాక్యాలు ఉపయోగించలేని కారణంగా, వారికి మార్కులు కట్ అయ్యి మంచి నంబర్ తయారవ్వదు. ఎందుకంటే శివబాబా అంతిమంలో నెంబర్ ఇచ్చేటప్పుడు – వీరు ఇన్ని ఉపన్యాసాలు చెప్పారు, వీరు ఇంతమంది విద్యార్థులను, ఇన్ని సెంటర్స్‌ను తయారుచేసారు అని చూడరు. కానీ ఎంతమందిని యోగ్యంగా తయారు చేసారు? ఎంతగా స్వయం శక్తిశాలిగా ఉన్నారు దానిని బట్టి నెంబరు ఇస్తారు.

**240** సర్వశక్తివంతుడు తోడుగా ఉన్నారు అనే నిశ్చయమే యథార్థమైన నిశ్చయం. ఈ ఒక్క విషయం అనుభవం చేసుకుంటే అన్ని విషయాల్లో పాస్ అయిపోతారు. తెలివైనవారు ఎప్పుడూ మోసపోరు. యోగికి గుర్తు – సదా స్వచ్ఛమైన స్పష్టమైన బుద్ధి కలిగి ఉండాలి. ధారణా స్వరూప ఆత్మకు గుర్తు – ప్రతీ సంకల్పంలోను ప్రతీ కార్యంలోను డబల్ లైట్‌గా ఉంటారు.

**241** టీచర్స్ అయినా, మధువనం అయినా, మధువనం యొక్క ఉపసేవాకేంద్రాలైనా, మీ జోన్‌లో ఉపసేవాకేంద్రాలైనా బ్రాహ్మణులుగా పిలువబడే వారందరూ గొడవలు పెట్టుకొని, బ్రాహ్మణుల పేరుని, శివబాబా పేరును పాడు చేయకండి. క్షత్రియులుగా పిలుచుకోండి. బ్రాహ్మణులంటే విజయీలు. వ్యర్థ సంకల్పాలు అనేవి మీ మనస్సులో జరిగే గొడవ. గొడవలనేవి మీ మధ్యలోనే, మీ స్థానంల్లోనే వస్తాయి. వాటితో స్వయం వేరవ్వండి లేదా ఎగిరే కళతో ఎగిరిపోండి. గొడవలనేవి పర్వతం వంటివి. ఆ పర్వతానికి మీ తల బాదుకుంటే, పర్వతం పగులదు కానీ తల పగులుతుంది. నిర్విఘ్న సేవాకేంద్రానికే శివబాబా నుండి మార్కులు లభిస్తాయి. ఈవిధంగా మీరు గొడవలనుండి ముక్తి అయితే, మీవెంట అందరూ ముక్తిధామానికి చేరుకుంటారు.

**22-12-1995**

**242** అనారోగ్య సమయంలో శరీరాన్ని నడిపించడానికి, శక్తిని నింపుకోవడానికి ఔషధం తీసుకుంటున్నాను అనే స్మృతిలో ఔషధం వేసుకుంటే, రెండు మూడు రోజుల్లో అనారోగ్యం సరైపోతుంది.



Created by Universal Document Converter

243 ఆది నుండి ఇప్పటివరకూ బ్రాహ్మణులకి ఉన్న నియమం ఏమిటంటే - జీవనవిధానం పూర్తిగా సాధారణంగా ఉండకూడదు. పూర్తిగా రాయల్‌గా ఉండకూడదు. మధ్యస్థంగా ఉండాలి. బ్రహ్మాబాబా చాలా సాధారణంగా కనిపించేవారు మరియు ఉండేవారు కానీ ఇప్పుడు సాధనాలు ఉన్నాయి మరియు సాధనాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. అయినా కానీ ఏ కార్యం చేసినా మధ్యస్థంగా చేయాలి. మీరు ఏం చేశారో ఎవ్వరికీ తెలియదు అని అనకూడదు. మరియు వీరికి ఇప్పుడే రాజరికం వచ్చేసింది అని కూడా అనుకోకూడదు.

## ---1996---

**18-01-1996**

244 బ్రాహ్మణులు అవ్వడం అంటే మంచిదే మంచిది. కలలో కూడా అనుకోని విషయాలు వస్తాయి. అజ్ఞానకాలంలో లేని విషయాలు వస్తాయి. ఉదాహరణకు అజ్ఞానంలో ఉన్నప్పుడు వ్యాపారంలో దెబ్బ తినలేదు, జ్ఞానంలోకి వచ్చిన తర్వాత వ్యాపారంలో అలజడి వచ్చింది అనుకోండి, అయితే జ్ఞానం వదిలేద్దాం అని భయపడుతున్నారా? కానీ ఏ పరిస్థితి వచ్చినా ఆ కొంచెం సమయం దానిని శిక్షకునిగా భావించండి. శిక్షకుడు ఏమి చేస్తాడు? శిక్షణ యిస్తాడు. అలాగే పరిస్థితి కూడా విశేషంగా మిమ్మల్ని రెండు శక్తుల యొక్క అనుభవీగా చేస్తుంది. 1) సహనశక్తి, అతీత స్థితి, నష్టోమోహా (2) ఎదుర్కొనే శక్తి యొక్క పాఠం చదివిస్తుంది. ఈ పరిస్థితి ఈ రెండు పాఠాలనూ చదివించడానికి వచ్చింది అని ఇకముందు దానికోసం నేర్చుకోండి. మేము నిమిత్తులం, నాది అంటూ ఏదీ లేదు అని అంటున్నారు. మోసపూరితంగా అనడం లేదు కదా! మనస్సుతో అంటున్నారా? నిమిత్తులేనా? లేక కొంచెం గృహస్థిలా? ఒక్కొక్కసారి ట్రస్టీగా అవుతున్నారా?

**27-02-1996**

245 సత్యతాశక్తితో నడిచే మహారథీలే సత్యమైన మహారథీలు. పరిస్థితిని చూసి సత్యతను కొంచెమైనా వదిలితే, సహనశక్తి లోపంగా ఉంది అని గుర్తించండి. సహనశక్తి చాలా గొప్పశక్తి, అంతిమంలో ఈ శక్తియే మిమ్మల్ని పాస్‌విత్‌ఆనర్ చేస్తుంది. కొంతమంది అనుకుంటున్నారు - సత్యంగా ఉంటే సఫలత రావడం లేదు, చతురంగా ఉంటే సఫలత వస్తుందని భావిస్తున్నారు. అల్పకాలిక ఫలాన్ని స్వీకరిస్తే పేరు గౌరవం వస్తుంది, ఉపన్యాసం చెప్పేవారి, సెంటర్‌ను సంభాళించే వారి జాబితాలో ఉంటారు. కానీ గుర్తుంచుకోండి - మొత్తం కల్పం యొక్క ప్రాలబ్ధాన్ని ఇక్కడే సమాప్తి చేసేసుకుంటారు. అందుచేత బుద్ధి చతురతతో నడవాలా లేక సత్యతతో నడవాలా మీరు నిర్ణయం చేసుకోండి. గౌరవ మర్యాదలు కావాలంటే బాబా పేరును ప్రఖ్యాతి చేయండి అప్పుడు మీకు పేరు లభిస్తుంది. మీకు శివబాబా ద్వారా లభించిన అన్ని స్థూల సూక్ష్మ ఖజానాలు విశ్వ సేవలో సఫలం చేసుకుని సఫలత పొందండి.



Created by Universal Document Converter

## ---1997---

**18-01-1997**

**246** ఇతరులు బాబాను తెలుసుకున్న తర్వాత యోగశక్తి లేకపోయినప్పటికీ, జన్మజన్మల పాపాలు తొలగించుకోలేనప్పటికీ, బాబా వచ్చారు అనే గ్రహింపు ద్వారా వారసత్వానికి అధికారి అయిపోతారు. బాబా బేహద్ తండ్రి కనుక అందరికీ వారసత్వం తప్పకుండా ఇవ్వాలి.ఒక్క రోజైనా మనస్సుతో శివబాబాను ఆత్మిక తండ్రిగా అంగీకరిస్తే స్వర్గ వారసత్వానికి అధికారి అయిపోతారు.

**23-02-1997**

**247** లౌకిక కార్యం (ఉద్యోగం) ఎంతవరకు చేయాలి అని ఆలోచించకండి. మీరు వద్దనుకున్నా ఉద్యోగం చేయవలసి వస్తుంటే ఆ లౌకిక కార్యాన్ని అలౌకిక కార్యార్థం చేయండి, అప్పుడు మీరు సమర్పణ అయినట్లే.

**03-04-1997**

**248** క్రోధాన్ని జ్ఞాని ఆత్మలు శస్త్రంగా భావిస్తున్నారు, కానీ క్రోధం జ్ఞాని ఆత్మలకు మహా శత్రువు. క్రోధం యొక్క సూక్ష్మరూపం ఈర్ష్య, ద్వేషం, అసహ్యం. క్రోధాన్ని జయించిన ఆత్మ పురుషార్థం చేయకుండానే లోభం, అహంకారాన్ని సహజంగా జయించేస్తుంది. అందుకు విశేషంగా శివబాబా క్రోధం జయించడానికి ధ్యాస ఇప్పిస్తున్నారు. క్రోధం వచ్చే సమయంలో నా బాబా, నా మధురమైన బాబా, నా ప్రియమైన శివబాబా అనుకుంటే క్రోధం సమాప్తి అయిపోతుంది.

**249** కొంతమంది బ్రాహ్మణాత్మలు కొన్ని కొన్ని సమయాల్లో మహారథీల యొక్క బలహీనతలను చూసి వారే అలా చేస్తున్నారు అని విమర్శిస్తున్నారు. కానీ మహారథీలకి ఎక్కువ సమయం యొక్క అభ్యాసం మరియు తపస్సుకి అదనపు మార్కులు ఇచ్చి పాస్‌విత్‌ఆనర్ చేసేస్తారు, కానీ మీరు నిరీక్షణలో ఉండిపోతారు. అందువల్లనే ఎడ్వాన్స్ పార్టీలోనికి వచ్చేవారు చాలా గుప్తంగా ఉంటారు. ఎవరైతే బాబాతో స్నేహము, యోగంలో శక్తిశాలీగా ఉంటారో వారే ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళతారు.

**13-11-1997**

**250** మనోబలం ద్వారా విశ్వమనే గోళంపై ఉన్నత స్థితిలో స్థితులై శివబాబా నుండి శక్తిని గ్రహించి, విశ్వానికి ఇస్తున్నట్లుగా అనుభవం చేసుకుంటే, ఈ సేవకు ప్రాలబ్ధం అనేక రెట్లు తయారైపోతుంది. బేహద్ శక్తి ఇవ్వడం ద్వారా వాయుమండలం సహజంగా స్వతహాగా తయారైపోతుంది.

**14-12-1997**

**251** ఎంతెంత వినాశన సమయం సమీపంగా వస్తుందో అంతంత క్రొత్తక్రొత్త విషయాలు సంస్కార రూపంలో కర్మలఖాతా పూర్తి చేసుకోవడానికి బయటకు వస్తాయి. అవి సమాప్తి అవ్వడానికి వస్తున్నాయి కనుక భయపడకండి.



Created by Universal Document Converter

**31-12-1997**

252 మీ దగ్గర ఏవైతే ఉన్నాయో వాటిని సఫలం చేసుకోండి. బాబాకు అవసరం లేదు. కానీ మీ కోసం, మీ భవిష్యత్తు కోసం జమ చేసుకోండి. శివబాబా అయితే దాత, తీసుకునేవారు కాదు. నేను మరియు నాది అనే భావన వస్తే స్వతహాగా జమాఖాతా నుండి తొలగి, వ్యర్థఖాతాలో జమ అయిపోతుంది. ఇది స్వతహాగా నడిచే సూక్ష్మ యంత్రాంగం. ఇది చాలా వేగంగా పనిచేస్తుంది, మీకు తెలియదు కూడా. సత్యమైన మనస్సున్న వారు మాత్రమే తెలుసుకోగలరు. బాబా చేయించారు, బాబా సేవ, నా సేవ కాదు అనే భావన ద్వారా కోటిరెట్లు జమ అవుతుంది.

## ----1998----

**18-01-1998**

బేహద్ వృత్తి లేకుండా శక్తిని ఇచ్చే సేవ చేయలేరు.

**31-01-1998**

253 గీతా పాఠశాల తెరిచిన వెంటనే పుణ్యాత్మగా లెక్కింపబడతారు. కానీ కొన్నికొన్ని చోట్ల సేవ వృద్ధి పొందేసరికి కుటుంబ పోషణ కొరకు గీతాపాఠశాలను నిమిత్తం చేసుకుంటున్నారు. ఆ భావన ఉన్న గీతాపాఠశాలలు సత్యమైన గీతాపాఠశాలలుగా గుర్తింపబడవు.

254 నోటి యొక్క మౌనంతో పాటు, మనస్సు యొక్క మౌనం కూడా చాలా అవసరం. నోటి యొక్క మౌనం అయితే ప్రపంచంవారు కూడా పెట్టుకుంటున్నారు.

255 పరమాత్మకు ప్రియమైన వారే విశ్వానికి ప్రియం అవుతారు, ఎందుకంటే పరమాత్మ విశ్వమంతటికీ ప్రియుడు. బాబాకి ఇష్టమైతే ఇతరులకి ఈరోజు కాకపోతే రేపైనా ఇష్టమవుతాం.

**30-03-1998**

256 శివబాబాకు అవసర సమయంలో ఎవరైతే సహయోగి అవుతారో, వారికి కోటానుకోట్ల భాగ్యం లభిస్తుంది. గుజరాత్‌లో మాతలు తినేది దాచుకుని సెంటర్‌కు అద్దె కట్టేవారు. మాతలే టీచర్స్‌గా సెంటర్‌ను నడిపించుకునే వారు. వారికి వర్తమాన సమయంలో ఒకటికి కోటిరెట్లు పుణ్యం జమ అయ్యి ఉంది.

**21-11-1998**

257 పురుషార్థానికి ప్రాలబ్ధం - జీవన్ముక్తి, సెంటరుకు నిమిత్తంగా అవ్వడం లేక మంచి స్పీకర్‌గా అవ్వటం లేక డ్రామానుసారం వేర్వేరు సేవలకు నిమిత్తం అవ్వడం, ఇది ప్రాలబ్ధం కాదు. వీటిల్లో ఉంటూ ఏ బంధన లేకుండా ఉండటమే ప్రాలబ్ధ జీవితం.

**12-12-1998**

258 ముున్ముందు టీచర్స్‌కు ఇలాంటి పరీక్షలు రానున్నాయి - మధువనం వారు మధువనం వదిలేయాలి, సెంటర్‌లోని వారు సెంటర్లను వదిలివేయాలి. విదేశీయులు విదేశాలను వదిలివేయాలి. బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యే ముందు ఈ విషయాన్నింటికీ చాలా దూరంగా,



Created by Universal Document Converter

అశరీరిగా అయ్యే పాత్రను పోషించారు. ఈ విషయంలో బ్రహ్మాబాబాను ఫాలో అవ్వండి. విజయం పొందుతారు.

259 బ్రాహ్మణ ఆత్మల్లో వ్యర్థం వ్యతిరేకత ఉంటే మాల తయారవ్వదు.

## ----1999----

**30-03-1999**

260 విశ్వంలో ఒకవైపు భ్రష్టాచారం, ఒకవైపు హత్యాచారం యొక్క అగ్ని అంటుకుని ఉంది. ఇది ముమ్ముందు ఇంకా తీవ్రం అవుతుంది. ఆ అగ్నిని ఆర్పాలంటే మీ యోగాగ్ని జ్వాలా రూపంలో ఉండాలి. ఆ జ్వాల ఒకవైపు భస్మం చేస్తుంది, మరోవైపు శీతలం చేస్తుంది.

బ్రాహ్మణులు ఎవరూ బికారులు కారు. ఒకరికొకరు సహయోగి అవ్వాలి కానీ దానం ఇవ్వకూడదు, ఇదే నెంబర్‌వన్ సేవ.

**23-10-1999**

261 ఒక గంట సాధనాలను ఉపయోగించినప్పుడు 5 సెకన్లు సాధన కోసం తీయండి. అప్పుడు మీకు శారీరక మానసిక అలసట తొలగిపోతుంది. ఇన్ని సాధనాలు ఆదిలో లేవు, అంతిమంలో కూడా ఉండవు. కావున వీటిని పునాదిగా చేసుకోకండి.

## ----2000----

**30-03-2000**

262 ఏదైనా పొరపాటు జరిగినప్పుడు సత్యమైన మనస్సుతో పొరపాటును పొరపాటుగా బాబా ముందు సత్యంగా తెలియజేయాలి. నా ద్వారా ఈ పొరపాటు జరిగింది బాబా, ఇక ముందు చేయను అని చెప్పండి, అప్పుడు మనస్సు ఖాళీ అయిపోతుంది. ఆ ఖాళీ మనస్సులో మనోభిరాముడు స్థిరం అవుతారు. చెప్పకుండా ఉంటే, రోజురోజుకి మనస్సు మురికిగా అవుతుంది. మన సంస్కారంలో తేలికతనం ఉండాలి. అప్పుడు అందరి సంస్కారాలను కలుపుకునే పరీక్షలో తేలికగా పాస్ అయిపోతారు.

**25-11-2000**

263 బ్రహ్మాబాబా యొక్క చిత్రంతో ప్రేమ ఉందా లేక చరిత్రతో ప్రేమ ఉందా అని పరిశీలించుకోండి. చరిత్రతో ప్రేమ ఉంటే బాప్ సమాన స్థితిని తయారు చేసుకుంటారు మరియు ప్రతీ జన్మలో ఉన్నత కుటుంబంలో జన్మిస్తారు. ఒకటి - సత్యమైన ప్రేమ, రెండు - ధైర్యం వీటి ద్వారా శివబాబా సహయోగి అయిపోతారు.

**16-12-2000**

264 కొంతమంది పిల్లలు అడుగుతున్నారు - ఈరోజు మేము సఫలం చేసుకున్నాము కానీ రేపో ఎల్లుండో వినాశనం అయిపోతే, మేము ఇచ్చింది ఉపయోగపడకపోతే అది సఫలం అయినట్లా? కాదా? కనుక చేద్దామా వద్దా ? ఆలోచించి చేద్దాం, లెక్కతో చేద్దాం, కొద్దికొద్దిగా



Created by Universal Document Converter

చేద్దాం ఇలాంటి సంకల్పాలు చాలా బాబా దగ్గరకి చేరుకుంటున్నాయి. ఈరోజు మీరు మీ యొక్క తనువును సేవలో సమర్పణ చేసారు. మనస్సుని నిరంతరం విశ్వపరివర్తన యొక్క వైబ్రేషన్స్ వ్యాపింప చేయటంలో నిమగ్నం చేశారు. ధనం ఇచ్చారు అయినా కానీ ఇవన్నీ ప్రాప్తి ముందు ఏమీ గొప్ప కాదు. ఈరోజు మీరు అర్పణ చేసారు, రేపే వినాశనం అయిపోతే అవి సఫలం అయినట్లా లేక వ్యర్థం అయినట్లా? ఒకవేళ సేవలో ఉపయోగించలేదు అది సఫలం అయినట్టా? కాదా? మీరు ఎవరి దగ్గర సఫలం చేసుకున్నారు? బాప్‌దాదా దగ్గర సఫలం చేసుకున్నారు కదా. బాప్‌దాదా అయితే అవినాశి, వినాశనం అయితే అవ్వరు. అవినాశి బాబా దగ్గర అవినాశి ఖాతాలో ఈరోజు మీరు జమ చేసుకున్నారు, ఒక గంట ముందు జమ చేసుకున్నా కానీ, అవినాశీ బాబా దగ్గర మీ యొక్క ఖాతా ఒకటికి కోటిరెట్లు జమ అయిపోతుంది. ఒకటి కోటి రెట్లు ఇవ్వడానికి బాబా బందింపబడి ఉన్నారు. బాబా అయితే వెళ్ళిపోరు కదా. పాత సృష్టి అయితే వినాశనం అయిపోతుంది. అందువలన వినాశన సమయంలో మనస్సుతో చేసినా, బలహీనతతో చేసినా, చూపించడానికి చేసినా వారికి పూర్తిగా లభించదు కానీ తప్పకుండా లభిస్తుంది. కానీ పూర్తిగా జమ అవ్వదు. దాత కనుక ఇస్తారు కానీ పూర్తిగా జమ అవ్వదు.

ఇప్పుడు సమయం అకస్మాత్తుగా రానున్నది ఒకగంట ముందు కూడా వినాశ ఘడియలు చెప్పరు, చెప్పరు, చెప్పరు.

## ---2001---

**04-02-2001**

**265** భయమనేది చాలా పెద్ద భూతం. ఏ విషయంలోను భయపడకూడదు. సత్యాన్ని నిర్భయంగా తెలియజేయాలి. ఎందుకంటే స్వచ్ఛమైన బుద్ధికి, సత్యమైన మనస్సుకి భగవంతుడు రాజీ అయిపోతారు. కావున మీ ధైర్యం ద్వారా ఆ సమయంలో స్వయం భగవంతుడు మీకు సహయోగి అయిన కారణంగా మీకు ఏ ఇబ్బందులు కలుగవు.

**20-02-2001**

**266** జ్ఞానీ ఆత్మ జ్ఞానంలో ముందుకు వెళ్ళేకొలది ఒక పదవి ఏర్పడుతుంది. ఆ పదవి ఆ ఆత్మ యొక్క విశేషత కారణంగా భగవంతుడు బహుమతిగా ఇచ్చారు. ఇచ్చిన వానిని మరచిపోయి, నాది అనే దేహాభిమానంలోకి వస్తే చాలా నష్టం పొందుతారు. ఆ విశేషతను భగవంతుడు ఇచ్చినదిగా భావించి అందరికీ పంచి పెట్టాలి.

**267** ప్రకృతి కూడా మనుష్య ఆత్మలను అలజడిలోకి తీసుకువస్తుంది. కారణమేమనగా, ఆత్మలోనున్న సంకల్పాలను వాయుమండలం గ్రహించి ప్రకృతి వరకు చేరుకుంటాయి. ఎవరైతే శుభభావనతో విశ్వకళ్యాణసేవలో వృత్తిని శుద్ధంగా ఉంచుకుంటారో, వారికి ప్రకృతి వర్తమాన సమయంలోనే దాసి అయిపోతుంది. మీరు ముందుగానే ప్రకృతీజీత్ అయిన కారణంగా అంతిమ వినాశ సమయంలో మీ పాదాలు స్వతహాగానే రక్షణా స్థానం వైపుకు నడిచేస్తాయి.



Created by Universal Document Converter

**04-11-2001**

రాజయుక్త ఆత్మ స్వయంలో కోపంలోనికి రాదు మరియు ఇతరులపట్ల కోపగించుకోదు. ఏ ఆత్మ అయితే అనుభూతి శక్తితో నిండి ఉంటుందో, ఆ ఆత్మ శివబాబాను విశ్వం ముందు సాక్షాత్కారం చేయించగలదు.

**25-11-2001**

**268** మీకు ఎవరైనా ఏ విషయంలోనైనా దు:ఖం ఇచ్చినట్లయితే దానిని మీరు మనస్సుతో స్వీకరించకండి. అప్పుడే మీకు ఇతరుల నుండి ఆశీర్వాదాలు వస్తాయి. ఆశీర్వాదాలు అనేవి పుణ్యఖాతాను వేగవంతంగా జమచేస్తాయి. ముఖ్యంగా మాతలు ఈ విషయాన్ని జ్ఞాపకం ఉంచుకుని తప్పకుండా పాస్ అవ్వాలి. ఏవిధంగానైనా ఎక్కడైనా అగ్ని అంటుకుని ఉంటే నీళ్ళు చల్లి ఆర్పుతారు. అదేవిధంగా, ఏదైనా ఆత్మ వికారానికి వశమైనప్పుడు, మీ ముఖ్య కర్తవ్యం ఏమిటంటే ఆ ఆత్మలో కూడా పరివర్తన రావాలి అనే శుభభావన ద్వారా సహయోగం ఇవ్వాలి.

ఏ స్థానంలో మీరు పాత్రను అభినయిస్తున్నా, అనగా మధువనం అయినా, ఏ సేవాకేంద్రం అయినా, లేక ఇంటిలోనైనా దానిని ఈశ్వరీయ యజ్ఞ స్థానంగా భావించి, సేవ చేస్తే పుణ్యఖాతా జమ అవుతుంది. ఆ పుణ్యఖాతా వర్తమానంలో పూజ్యులుగా, భవిష్యత్తులో విశ్వ మహారాజుగా అయ్యే ఫలాన్ని ఇస్తుంది.

**15-12-2001**

**269** మనసా సేవ అనేది ఉన్నతోన్నతమైన సేవ. దేహం ఒక స్థానంలో ఉన్నప్పటికి, మనస్సుని విశ్వఆత్మల యొక్క దు:ఖాన్ని తొలగించటంలో నిమగ్నం చేయాలి. ఈ సేవ క్రొత్తవారైనా లేక పాతవారైనా, అందరూ చేయవచ్చు. మనసాసేవ చేయటం ద్వారా స్వయానికి కూడా చాలా లాభం ఉంటుంది. ఎందుకంటే, ఏ ఆత్మకైతే మీరు మనసా సేవ చేసారో, ఆ ఆత్మ నుండి మీకు తప్పక ఆశీర్వాదాలు జమ అవుతాయి. ఆ ఆశీర్వాదాలు స్వ పురుషార్థాన్ని సహజంగా ముందుకు తీసుకు వెళుతుంది. ఈవిధంగా, రెండు రకాలుగా మీ పుణ్యఖాతా పెరిగిపోతూ ఉంటుంది. ఉదాహరణకు ఎక్కడో ఒక స్థానంలో ఎవరికో యాక్సిడెంట్ జరిగి శరీరాన్ని వదలివేసారు, కానీ ఆ ఆత్మ తన మృతశరీరం చుట్టూ తిరుగుతూ, శరీరంపై మమకారంతో తిరిగి శరీరంలో ప్రవేశించాలని చాలా ప్రయత్నిస్తుంది కానీ ప్రవేశించలేదు. ఆ సమయంలో లౌకిక గవర్నమెంటువారు భిన్నభిన్న రూపాలలో సహయోగులవుతారు. కానీ వాయుమండలంలో ఉన్న ఆ ఆత్మను వారు చూడలేరు, సహయోగి అవ్వలేరు మరియు ఆ ఆత్మ యొక్క దు:ఖాన్ని పోగొట్టలేరు. బాబా పిల్లలైన మనం మాత్రమే దయాహృదయంతో, కళ్యాణకారి భావనతో, సోదర ఆత్మగా భావించి, బాబా! ఈ ఆత్మకు వేరొక తల్లి గర్భం ద్వారా మరో జన్మను ప్రసాదించమని సంకల్పం చేసి, మా పుణ్యఖాతాలో ఒక్క బిందువు తీసి సత్యయుగంలో తొమ్మిది లక్షల ఆత్మల మాలలో వచ్చే భాగ్యాన్ని ప్రసాదించమని కోరుకుంటాం, ఇదే మనసాసేవ. మనసాసేవలో ప్రకృతి కూడా పరివర్తన అయిపోతుంది.



Created by Universal Document Converter

ఈ చిన్న అయుష్షు గల యుగంలో స్వర్గంలో మీతో పాటు వచ్చే వారసులను, ప్రజలను తయారుచేసుకోవచ్చు.

**31-12-2001**

**270** మాతలకు ఒక గొప్ప మహిమ డ్రామాలో దాగివుంది. కుటుంబంలో ఉంటూ, అగ్నిమరియు దూది కలసి వున్నా గాని, అంటుకోకుండా ఉండటం ఒక గొప్ప విషయం కదా. అదేవిధంగా పవిత్రతను పాటించటం వలన అసంభవాన్ని సంభవం చేసారు కనుక పెద్ద పెద్ద గురువులు మీ పాదాలపై వంగి హృదయంతో జై జై నాదాలు పలుకుతారు. ఇటువంటి మాతల ద్వారానే స్వర్గద్వారాలు తెరుచుకుంటాయి.

## ---2002---

**18-01-2002**

**271** బ్రహ్మాబాబా శరీరం విడచిన తర్వాత కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాతో ఈవిధంగా ఆత్మిక సంభాషణ చేసారు - మీరు ఇంత తొందరగా ఎందుకు వెళ్ళిపోయారు మాకు తెలియకుండా అని అడిగారు. అప్పుడు బ్రహ్మాబాబా చెప్పారు - నేను కూడా శివబాబాను ఇదే ప్రశ్న అడిగాను. శివబాబా ఇచ్చిన సమాధానం ఏమిటంటే ఒకవేళ నేను నీకు శెలవు తీసుకుని రమ్మనమని చెబితే, నువ్వు పిల్లలను వదలిపెడతావా లేక నిన్ను పిల్లలు వదలిపెడతారా అని అన్నారు. దీని సూక్ష్మ అర్థం ఏమిటంటే బ్రహ్మాబాబా కూడా నష్టోమోహ అనే పరీక్షలో **95** మార్కులే తెచ్చుకున్నారు. కానీ ఆది నుండి అంతిమం వరకు శివబాబా యొక్క యజ్ఞానికి సహయోగి అయిన కారణంగా, డ్రామా ప్లాన్ అనుసారంగా, అదనపు మార్కులు ఇచ్చి పాస్‌విత్‌ఆనర్ చేసారు.

**03-02-2002**

**272** ప్రతీ బిడ్డ యొక్క రిజిస్టర్ బాబా దగ్గర సూక్ష్మవతనంలో ఉంటుంది. మీరు సేవ చేసేటప్పుడు ఈ విషయంపై చాలా ధ్యాస పెట్టుకోవాలి. అది సంతోషం. ఈ సంతోషం యొక్క ప్రభావం సేవాస్థానంపై, సేవాసహయోగులపై, ఏ ఆత్మలైతే సేవనందుకున్నారో, వారు కూడా సంతోషం పొందినప్పుడే యధార్థమైన సేవ అవుతుంది. ఈ మూడు విషయాలలో ఏది లోపించినా అది స్వార్థంతో కూడుకున్న సేవ. ఈవిధంగా పరిశీలన చేసుకోండి. సేవలో ఏదైనా సమస్య వస్తే ఒక్క సెకను సాక్షీ దృష్టితో, మార్గమధ్య దృశ్యంగా భావించి, ఆ సమస్య అనే తుఫానును కూడా కానుకగా భావించి దాటివేయాలి. ఈ అభ్యాసం ముందుముందు చాలా అవసరం.

**24-02-2002**

**273** అన్నింటికంటే తీవ్ర వేగవంతమైన సేవ ఏమిటి అంటే - వృత్తిద్వారా తరంగాలను వ్యాపింపచేయాలి. ఈ సేవ రాకెట్ కంటే తీవ్రమైనది, వేగవంతమైనది. వాయుమండలాన్ని పరివర్తన చేయగల శక్తిగలది. వృత్తి ద్వారా ఉన్న స్థానం నుండే ఏ ఆత్మకైనా వారి



Created by Universal Document Converter

మనోకామనలను పూర్తి చేయ గలము. ఈ సంగమయుగంలో ఈ సూక్ష్మశక్తియే ద్వాపర కలియుగాల్లో భక్తులకు దేవతా చిత్రాల ద్వారా శివబాబాయే వారి మనోకామనలను పూర్తి చేస్తున్నారు. అందువలనే, అన్నిధర్మాల వారు, అన్ని మతాల వారు, భగవంతుడు ఒక్కడే అని కీర్తిస్తున్నారు.

ఏ బ్రాహ్మణాత్మ అయినా కానీ స్వయం యొక్క వృత్తిలో ఏ ఆత్మ పట్లనైనా వ్యతిరేక తరంగాలు ఉంటే విశ్వకళ్యాణం చేయలేరు. వృత్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయలేరు. ఎంతసేవయైనా చేయండి, రోజుకు ఏడు, ఎనిమిది ఉపన్యాసాలు చెప్పండి, యోగ శిబిరాలు పెట్టండి, ఎన్నో రకాల కోర్సులు చెప్పండి, కానీ, ఎవరిపట్లనైనా మీ వృత్తిలో పాత అశుద్ధ తరంగాలు ఉంటే, ఈ సేవ చేయలేరు. జడ్జి బాబా కదా! మరి మీరు ఎందుకు నిర్ణయం చేస్తారు? వారిని పరివర్తన చేయటంలో సహయోగులవ్వండి, కానీ వర్ణించి ఇతరులకు చెప్పటంలో సహయోగులు అవ్వకండి. ఎందుకంటే, ఇది తప్పని మీకు తెలుసు. తప్పును తప్పుగా అర్థం చేసుకుని అంగీకరించండి కానీ ఇతరులకు వ్యాపింప చేయకండి. ఆలోచనా తరంగాలు వాయుమండలాన్ని తయారు చేస్తాయి. ఈ వాయుమండలం ద్వారా ఇతర ఆత్మల పరివర్తనకు ఆటంకం కలుగుతుంది. వాచా ద్వారా, శిక్షణ ద్వారా పరివర్తన అనేది చాలా తక్కువ వేగంతో జరుగుతుంది. విన్న విషయాలను మరిచిపోతారు కానీ వాయుమండలం ద్వారా మీ వృత్తి యొక్క తరంగాలు, ఇతర ఆత్మల మనస్సులో శాశ్వతంగా ముద్రించబడతాయి.

బాబా ప్రత్యక్షత ఈ విధి ద్వారా జరుగుతుంది. సేవాకేంద్రం అయినా, ఏ సేవాస్థానం అయినా, ప్రవృత్తిలో ఉంటున్నా, వాయుమండలం, శక్తివంతంగా ఉండాలి. ఈవిధంగా విశ్వం నలువైపులా వాయుండలం సంపూర్ణ నిర్విఘ్నంగా, దయాహృదయంగా, శుభకామన, శుభభావనతో నిండిపోయినట్లయితే శివబాబా ప్రత్యక్షతలో ఏ ఆలస్యం జరగదు.

**11-03-2002**

స్థూలమైన బహుమతి కంటే మీ మనస్సు యొక్క ప్రేమభావన బాబా వద్దకు ముందుగా చేరిపోతుంది.

**28-03-2002**

**274** శ్రీమతంపై నడవటం కూడా ఒక సబ్జక్టు. శ్రీమతానికి గౌరవం ఇవ్వకపోతే మార్కులు కట్ అయిపోతాయి. శ్రీమతంలో మన్మతం కలిపితే అంతిమంలో మనస్సుతో పశ్చాత్తాప పడవలసి వస్తుంది. శ్రీమతం యొక్క విధి ప్రకారం మీరు సేవ చేసినట్లయితే, కొంచెం సమయంలో మీ దగ్గర క్వాలిటీ ఆత్మలు తయారవుతారని బాప్‌దాదా గ్యారంటీ ఇస్తున్నారు. మీరు అడగకుండానే వారు సహయోగం చేస్తారు.

**275** నిమిత్త భావన, నిర్మల భావన, నిర్మాణ భావన పుణ్యఖాతాను జమ చేస్తుంది. అభిమానంతో మాట్లాడిన మాటలు ఇతరులకు దు:ఖాన్ని ఇస్తాయి. అప్పుడు పాపఖాతా జమ అవుతుంది.



Created by Universal Document Converter

**08-10-2002**

276 నియమాలు తప్పకుండా చెప్పండి కానీ వెనువెంట ఆత్మిక ప్రేమను కూడా ఇవ్వండి. పొదుపు అనేది చాలా మంచి విషయం. కానీ ఆ పొదుపు చేసిన ఖజానాలను విశాల హృదయంతో విశ్వంలో ప్రతీ ఆత్మకు పంచిపెట్టండి.

**25-10-2002**

స్థాపన (1937) యొక్క పాత్రకు కొద్ది సమయం ముందు నుండే విజ్ఞానం యొక్క ఆవిష్కరణలు తీవ్రతరం అయ్యాయి. విజ్ఞానసాధనాల ద్వారా బాబా జ్ఞానాన్ని ప్రత్యక్షం చేయండి.

277 శారీరక రోగం అనేది కూడా ఒక పరీక్ష. దీనిలో కూడా పాస్ అవ్వాలి. సేవలో మీ అవకాశాన్ని ఇతరులు కావాలని కోరుకున్నప్పుడు వారికి ఆ అవకాశాన్ని ఇస్తే, మీకు పుణ్యఖాతా జమ అవుతుంది.

**30-11-2002**

278 సంగమయుగం యొక్క సమయంలో ఎంత ఎక్కువ సమయం శివబాబా హృదయ సింహాసనాధికారిగా అవుతారో, అంతగా సూర్యవంశంలోకి వస్తారు. మరియు చంద్రవంశం యొక్క మాలలోనికి వెళ్ళకుండా గుప్తంగా సూర్యవంశం యొక్క రాజ్యవంశంలోనే ఉంటారు. ఒకవేళ ఇప్పుడు సంగమయుగంలో అప్పుడప్పుడు హృదయసింహాసనాధికారిగా ఉంటే సూర్యవంశం యొక్క రాయల్ కుటుంబంలో కూడా కొద్ది సమయం మాత్రమే ఉంటారు.

**15-12-2002**

మాతలు వస్త్రపు జెండా ఎగురవేయటం కాదు, మీ మనస్సు నుండి, భగవంతుడు వచ్చారు, మేల్కొనండి, మేల్కొనండి అని ధ్వని రావాలి.

279 పరిస్థితుల ప్రభావం వలన ఉద్యోగం చేయవలసి వస్తే, దానిని శివబాబా వద్దని చెప్పరు. కానీ, అలౌకిక బ్యాలెన్సు కొంచెం ఎక్కువగా ఉంటే చాలా మంచి ఫలితాన్ని పొందుతారు. ఉదాహరణకు తనువు, మనస్సు, ధనం లౌకిక కార్యంతో పాటు అలౌకిక కార్యాలకు ఎక్కువగా ఉపయోగించుకోవాలి. ఇలా అంతిమ శ్వాస వరకు సమయాన్ని, ధనాన్ని అన్నింటినీ సఫలం చేసుకోవాలి.

**31-12-2002**

280 జ్ఞానం అంటే తెలివి. రాయల్ ఫ్యామిలోకి వచ్చేవారు రాజ్య సింహాసనంపై కూర్చోరు కానీ, వారి కర్తవ్యం చాలా శ్రేష్ఠంగా ఉంటుంది. మాతలు ఏ సెంటరులో ఉంటే ఆ సెంటరు ఫలీభూతం అవుతుంది. ఎందుకంటే, వారి హృదయం చాలా విశాలంగా ఉంటుంది.

## ---2003---

**18-01-2003**

281 ప్రతీరోజూ మీ మనస్సు ద్వారా కానీ, వాచా ద్వారా కానీ సంబంధ సంప్రదింపుల ద్వారా



Created by Universal Document Converter

కానీ, సాధనాల ద్వారా కానీ, ఏదొక విధి ద్వారా ఎక్కువలో ఎక్కువ ఆత్మలకు శివబాబా సందేశాన్ని తప్పకుండా ఇవ్వాలి. అప్పుడు సందేశం అందలేదనే నింద తొలగిపోతుంది. ఒకవేళ ఇప్పుడు ఈ విధి ద్వారా నిందను తొలగించుకోలేకపోతే, ముందుముందు అనగా కష్టాలు అతిగా చుట్టుముట్టినప్పుడు మీపై చాలా నిందలు వేస్తారు. చేస్తే మీకు పుణ్యం, చేయకపోతే పాపం తయారవుతుంది.

**13-03-2002**

282 ఎప్పుడు కూడా ఫలానాది ఉంటే నేను సేవ చేస్తాను అని అనకండి. (ధనం, స్థానం మరియు సంగరన). దాత యొక్క సంస్కారం ఉన్నవారికి అన్నివైపుల నుండి స్వతహాగానే సహయోగం తప్పక లభిస్తుంది. కేవలం ఆత్మ ద్వారానే కాదు, ప్రకృతి కూడా సమయానికి సహయోగి అయిపోతుంది. ఎవరైతే దాతగా అవుతారో ఆ పుణ్యానికి ఫలంగా ఆ ఆత్మకి సమయానికి సహయోగం మరియు సఫలత లభిస్తాయి. ఇది డ్రామాలో అతి సూక్ష్మ రహస్యం. ఈ జన్మలో ఎంత పుణ్యం జమ చేసుకుంటే అర్ధకల్పం ఆ పుణ్యం యొక్క ఫలం భుజిస్తూ ఉంటారు.

**28-02-2003**

283 కేవలం బ్రహ్మచర్య వ్రతమే సంపూర్ణ పవిత్రత కాదు. బ్రహ్మచర్యమనేది కేవలం పునాది. పునాది ఒకటే చాలదు కదా, భవనం కూడా నిర్మించాలి కదా! అలాగే కేవలం కామం ఒక్కటే జయించటం కాదు, మిగిలిన వికారాలు అనగా క్రోధం, లోభం, మోహం, అహంకారం, ఈర్ష్య, పగ, ద్వేషం, నిర్లక్ష్యం, సోమరితనం, భయం వీటిని కూడా వదలాలి. అదే సంపూర్ణ పవిత్రత అవుతుంది. మీ పవిత్రతకు, ధర్మపితల పవిత్రతకు తేడా ఉంది. మీ శరీరం, ఆత్మ పవిత్రంగా ఉంటుంది. మరియు ప్రతీకల్పం, బాబా యొక్క పాలన, చదువు మీకే లభిస్తుంది.

**17-03-2003**

284 దాతగా అయ్యి ఇతరులకు సహయోగం ఇవ్వండి. బలహీన విషయాలు చూడకండి, సహయోగం ఇవ్వండి, స్వమానంలో ఉండండి. ఎందుకంటే ఏ ఆత్మకైనా మీరు మనస్సుతో గౌరవం ఇవ్వడం అనేది చాలా చాలా గొప్ప పుణ్యం, ఎందుకంటే బలహీన ఆత్మను ఉత్సాహ ఉల్లాసాలలోనికి తీసుకువచ్చారు, ఇది గొప్ప పుణ్యం. పడిపోయిన వారిని పడవేయకూడదు, దగ్గరకు తీసుకోవాలి అంటే శారీరకంగా కాదు. దగ్గరకు తీసుకోవడం అంటే శక్తిశాలిగా, బాబా సమానంగా తయారుచేయడం.

285 వర్తకులు సేవ ఈవిధంగా చేయాలి – మీ దగ్గరకు కొనుగోలుదారులు వచ్చినప్పుడు ఏదొక చిన్న కార్డు ద్వారా అయినా భగవంతుని సందేశాన్ని ఇవ్వండి. ఆ కార్డు చెత్త దబ్బాలో పడవేయకుండా జ్ఞాన సువర్ణాక్షరాలతో ముద్రించి వారికి పంచిపెట్టండి. ఈవిధంగా లౌకిక వ్యాపారాన్ని అలౌకిక వ్యాపారంగా మార్చుకుంటే చాలా పుణ్యం లభిస్తుంది.



Created by Universal Document Converter

**17-10-2003**

ఏ విషయం మీ ఎదురుగా వచ్చినా మనస్సుతో బాబా; నా శివబాబా అనండి. బాబా వెంటనే హాజరై మీ సమస్యను పరిష్కరిస్తారు. కానీ మనస్సుతో అనాలి, పెదవులతో కాదు.

**15-11-2003**

286 కుమారులకి స్వప్నంలో కూడా అపవిత్రత ఉండకూడదు. మాతలలో కూడా మోహం ఉంటే అపవిత్రత ఉన్నట్లే. మాతలలో, కుమారీలలో, కుమారులలో అధర్ కుమారీ కుమారులలో ఎవ్వరిలో అపవిత్రత ఉండకూడదు. బ్రాహ్మణులు అంటేనే పవిత్రాత్మలు. ఒకవేళ ఏదైనా అపవిత్ర కార్యం జరిగితే ఇది చాలా పాపం. ఈ పాపం యొక్క శిక్ష కూడా చాలా కఠినంగా ఉంటుంది. ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది అని అనుకోకండి. కొద్దిగా అయితే ఉంటుంది పర్వాలేదు అనుకోకండి. ఇది మొదటి సబ్జక్టు. నవీనత కూడా పవిత్రతయే. బ్రహ్మాబాబా కూడా పవిత్రత విషయం గురించే నిందలు పడ్డారు. అయిపోయింది పర్వాలేదు అనుకోకండి. ఇలా వదిలేది లేదు. దీనిలో సోమరిగా కాకండి. ఏ బ్రాహ్మణాత్మ అయినా అనగా సమర్పణ అయిన వారైనా, సేవాధారులైనా, కుటుంబంలో ఉండేవారైనా, ఈవిషయంలో తేడా వస్తే ధర్మరాజు కూడా వదిలేది లేదు. బ్రహ్మాబాబా కూడా ధర్మరాజుకి తోడు వస్తారు. కుమారీలు ఎక్కడ ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా, మధువనంలో ఉంటున్నా కానీ సంకల్పమాత్రంగా గాయం అయినా కానీ చాలా పెద్దది. మనస్సుని పవిత్రంగా ఉంచుకోండి. తనువుని పవిత్రంగా ఉంచుకోండి అని పాట పాడతారు కదా. పాట ఉంది కదా! మనస్సు పవిత్రంగా ఉంటే జీవితం కూడా పవిత్రంగా ఉంటుంది. కనుక మనస్సులో అయినా తేలికగా అవ్వండి. కొంచెమే కదా జరిగింది, ఏముందిలే అని అనుకోకండి. కొంచెం అయినా కానీ ఎక్కువే. బాప్‌దాదా అఫీషియల్‌గా (అధికారికంగా) సైగ చేస్తున్నారు. ఈ విషయంలో తేడా ఉంటే రక్షించుకోలేరు. ఈ విషయం యొక్క లెక్కాచారాన్ని బాబా మంచిగా తీస్తారు, ఎవరైనా కానీ. అందువలన జాగ్రత్తగా, ధ్యాసతో వినండి. అందరు ధ్యాసతో విన్నారా, రెండు చెవులతో వినండి. వృత్తిలో కూడా టచ్ అవ్వకూడదు. దృష్టిలో కూడా టచ్ అవ్వకూడదు. సంకల్పంలోనే లేకపోతే వృత్తి, దృష్టిలో ఎలా వస్తుంది? ఎందుకంటే సమయం యొక్క సంపన్నత సమీపంగా వస్తుంది. కనుక పూర్తిగా పవిత్రంగా అవ్వాలి. ఆ లెక్కతో చూస్తే ఇలాంటి విషయాలు తెల్లకాగితంపై నల్లని మచ్చ వంటివి.

**30-11-2003**

287 వాణీ వినడంలో, ఆలోచండంలో మంచిగా ఉన్నారు. అనుభవీ స్వరూపంగా అవ్వడం అనేది బ్రాహ్మణ జీవితం యొక్క శ్రేష్ఠ స్థితి. భక్తిలో కూడా వినేటటువంటి ఆనందంలో చాలామంది లీనం అవుతారు. కానీ మీరు జ్ఞాని భక్తులుగా అవ్వకూడదు. భగవంతుడైన బాబా ద్వారా ఏదైతే విషయం విన్నారో, విన్నటువంటి ప్రతీ విషయాన్ని జీవితంలో ధారణ చేస్తే అనుభవీ మూర్తిగా అవుతారు. అనుభవమైన విషయాన్ని, వేలాది మంది కలసి తొలగించాలన్నా తొలగదు. ఇదే జ్ఞానానికి - భక్తికి తేడా.



Created by Universal Document Converter

పాండవుల విజయానికి కారణం - నషా మరియు నిశ్చయం.

**15-12-2003**

లౌకిక జీవితంలో ప్రతీ ఒక్కరికి తల్లి, తండ్రి, టీచర్ వేర్వేరుగా ఉంటారు. కానీ అలౌకిక జీవితంలో మూడు సంబంధాలు ఒక్క శివపరమాత్మతో ఉంటాయి. కావున ప్రతీ ఒక్కరు మూడు సంబంధాలను ఒక్కనితోనే అనుభవం చేసుకుంటే సంపూర్ణ ఫల ప్రాప్తిని పొందుతారు. అలౌకిక జీవితంలో నాది అనే భావన దర్శనీయమూర్తిగా అవ్వనివ్వదు. బాబా దగ్గర మనస్సును చూసే టి.వి ఉంది. స్థూలమైన టి.వి అయితే స్థూల రూపాన్ని చూపిస్తుంది.

గుండె జబ్బులు కూడా యోగం ద్వారా సమాప్తి అవుతాయని వైద్యులకు కూడా తెలియజేయండి. మున్ముందు ఆధ్యాత్మిక శక్తి ప్రత్యక్షం అవుతుంది. కావున వారిని ఆధ్యాత్మికత వైపుకు తీసుకురండి.

**31-12-2003**

ఎవరైతే సత్యాన్ని బాబాకి చెప్తారో వారి యొక్క పొరపాటు సగం క్షమించబడుతుంది. ఎవరైతే అసత్యం మాట్లాడుతారో వారి లోపల మనస్సు తినేస్తూ ఉంటుంది, ఏదొక సమస్య వస్తూనే ఉంటుంది.

## ---2004---

**02-02-2004**

288 పరచింతన, పరదర్శనం, పరమతం - ఈ మూడు విషయాలని సంకల్పమాత్రంగా కూడా ధారణ చేయకూడదు. పరోపకారం చేయాలి.

289 **05-03-04**

ప్రపంచ పరిస్థితులన్నీ సంగమయుగంలో మీ సంస్కారాల ద్వారానే తయారవుతుంది. సంగమయుగం యొక్క ప్రతీ రోజూ చాలా విశేషమైన రోజు. మీరు చెడు సంకల్పాలు చేస్తే, అది కూడా కొద్దిమందికి టచ్ అయ్యి కలియుగంలో ఆ టచ్ అయిన ఆత్మల ద్వారా అరాచకం సృష్టించబడుతుంది. ఇది కేవలం మనసా సేవ ద్వారానే తొలగిపోతుంది. అందువలనే కలియుగంలో ఆత్మల యొక్క కష్టాల ఆర్తనాధాలు శివబాబాకు అందినప్పటికి, పాడుచేసిన మన ద్వారానే మనసాసేవ చేయించి తద్వారా వారిని సరిదిద్దేలా చేయిస్తారు.

**20-03-2004**

290 16,108 మాలలో పాతవారే రావలసి ఉంటుంది. అనగా ఎక్కువ సమయం అభ్యాసంలో ఉన్నవారు. క్రొత్తవారు చాలా కొద్దిమంది చివర్లో వచ్చి తీవ్రపురుషార్ధం చేసి మాలలో పూసలుగా అవుతారు. ఎవరికైతే చాలా సమయం యొక్క పక్కా నిశ్చయం ఉంటుందో వారే ఈ మాలలోనికి వస్తారు.



Created by Universal Document Converter

## ---2005---

**07-03-2005**

**291** వీరి విశేషత బాగున్నది, వీరు మంచి సహయోగులు... ఇలా అంటున్నారు. కానీ అ విశేషత ప్రభువు యొక్క వరదానం. బ్రాహ్మణ జీవితంలో లభించే ఏ ప్రాప్తి లేదా ఏ విశేషత అయినా కానీ అన్నీ ప్రభువు యొక్క ప్రసాదం, ప్రభువు యొక్క వరదానం. కనుక దాతను మర్చిపోయి దాత నుండి తీసుకున్నవారిని జ్ఞాపకం చేస్తే... ప్రసాదం ఎవరి వ్యక్తిగతమైనది కాదు కదా! దేవుని ప్రసాదం అంటారు. ఫలానా వారి ప్రసాదం అనరు కదా! అదేవిధంగా సహయోగం లభిస్తుంది అనేది మంచి విషయమే కానీ సహయోగాన్ని ఇప్పించే దాతను మర్చిపోకూడదు.

**292** అన్నింటికంటే సహజ పురుషార్థం - ఆశీర్వాదాలు ఇవ్వటం, ఆశీర్వాదాలు తీసుకోవడం. దీనిలో యోగం, ధారణ, సేవ వచ్చేస్తాయి. ఈ చిన్న విధి ద్వారా నాలుగు సబ్జక్టులలో పూర్తి మార్కులు పొందుతారు. ఏవిధంగానైతే ధనం ఎక్కువగా సంపాదించినప్పుడు, ఆ ధనమనే ఖజానా ద్వారా జీవితంలో అన్ని సదుపాయాలు సమకూరుతాయి.

## ---2006---

**03-02-2006**

**293** ఇంతవరకు మీరు చేసిన మెగా ప్రోగ్రామ్స్‌లో బ్రహ్మాకుమారీలు మంచి కార్యం చేస్తున్నారు అనే పేరు వచ్చింది. కానీ ఇది పరమాత్మ జ్ఞానం, పరమాత్మ నడిపిస్తున్నారు అనే మాట రావాలి. అప్పుడే ప్రత్యక్షత యొక్క నగాడా మ్రోగుతుంది.

**28-03-2006**

మనసా, వాచా, కర్మణా మూడింటికీ వంద మార్కులు ఉంటాయి. కావున సేవలో మూడింటినీ ఉపయోగించాలి.

స్థూలమైన కన్ను ఒకే స్థానంలో ఉంటూ దూరం వరకు చూడగలదు. అదేవిధంగా ఆత్మలోనున్న సూక్ష్మశక్తియైన మనస్సు (మూడవ నేత్రం) ద్వారా వరదాత విధాతయై దూరంగా ఉన్న ఆత్మలకు దివ్యదృష్టిని ప్రసాదించాలి.

సాధనాలు సేవకోసం ఉపయోగించండి కానీ మీ జీవితం యొక్క వృద్ధికళకు ఉపయోగించకండి. ఎందుకంటే సాధనాలు వినాశి మరియు సాధన అవినాశి.

**294** సద్గురువు యొక్క పాత్ర నడిస్తే డ్రామా సమాప్తి అయిపోతుంది. సద్గురువు అనగా భగవంతుని యొక్క అఫీషియల్ పాత్ర. భగవంతుడు ఆ పాత్ర అభినయిస్తున్నప్పుడు శిక్షించి అయినా, శిక్షణ ఇచ్చి అయినా ఆత్మలను పావనం చేసి పరంధామం తీసుకు వెళతారు. ఆ సమయంలో క్షమ లేదా దయ నామమాత్రంగా కూడా ఉండదు.

ఇప్పటివరకు పిల్లలు పరివర్తన కానందువల్లనే విశ్వపరివర్తన కూడా ఆలస్యం అవుతుంది.



Created by Universal Document Converter

## ---2007---

**18-01-2007**

**295** కర్మణాసేవలో నెంబర్ తీసుకోవడం అనగా మీతోపాటు వున్న ప్రతీ ఒక్కరు; వారు బ్రాహ్మణులైనా లేక సేవకు నిమిత్తమైన బయటివారైనా, ఎవరైనా కానీ వారికి స్నేహంతో సహయోగం ఇవ్వాలి. బాప్‌దాదా యొక్క టి.వి చాలా పెద్దది. ఒకేసారిగా ప్రపంచం అంతా కనిపిస్తుంది. నలువైపుల ఉన్న తన పిల్లల యొక్క ఆటలు సమయ ప్రమాణంగా బాబా చూస్తూ ఉంటారు. బాబా దగ్గరకు అశాంతి, దు:ఖంతో ఉన్న ఆత్మల యొక్క ధ్వని కూడా చేరుకుంటుంది.

**02-02-2007**

మీరందరూ కూడా ప్రతీ సమయం యొక్క జమాఖాతాను పరిశీలించుకోండి. ఏ కర్మ చేసినా ఆ కర్మలో స్వయానికి సంతుష్టత కలగాలి ఎవరితో కర్మ చేసారో వారిలో కూడా సంతుష్టత కలగాలి. అప్పుడే అ కర్మ యొక్క పుణ్యఖాతా జమ అయినట్లు. సంతోషాన్ని పెంచుతూ ఉంటే, పుణ్యఖాతా పెరుగుతూ ఉంటుంది.

**15-02-2007**

**296** కొద్దిమంది ఆత్మలు మహారథీల యొక్క పొరపాట్లను చూస్తున్నారు. వారే అలా చేస్తున్నారు అని వీరు బలహీనం అయిపోతున్నారు. వాస్తవానికి, మహారథీ ఆత్మ ఆ సమయంలో పరవశమై ద్వాపర-కలియుగీ సంస్కారాలను నింపుకుంటుంది. కావున వారిని చూసి మీరు బలహీనం అవ్వకండి. ఎందుకంటే, మీరు ఒక్కొక్కరు ఒకరు కాదు, మీ ప్రతీ ఒక్కరి వెనుక మీ రాజ్యంలో, మీ ఉన్నత కుటుంబంలో, ఉన్నత ప్రజలు, ద్వాపర యుగం నుండి వచ్చే భక్తులు ఉంటారు.

**17-03-2007**

**297** ప్రతీ ఒక్కరిలో విశేషతను గమనించాలి.వారు చివరి నంబర్ అయినా కానీ, వారిలో 99 పొరపాట్లు ఉన్నా కానీ బాబాను తెలుసుకోవడం ద్వారా విశేష ఆత్మగా అయ్యారు. మీ వృత్తిలో ఏ ఆత్మపట్ల అయినా కొద్దిగా అయినా అశుద్ధత ఉంటే ఆ తరంగాలు ఇతర ఆత్మలను బలహీనం చేసేస్తాయి. కావున ప్రతీ ఆత్మను విశేష ఆత్మగా చూడండి.

## ---2008---

**16-02-2008**

**298** పరంధామం శాంతిధామం కనుక ఏదైనా విషయంలో లేదా సేవలో మీరు స్థూలంగా లేదా సూక్ష్మంగా అలసిపోయినప్పుడు కొన్ని నిమిషాలు శాంతిధామంలో ఉన్నట్లు అనుభవం చేసుకుంటే, వెంటనే శాంతి యొక్క అనుభూతి పొందుతారు. ఎండ ప్రదేశం నుండి శీతల ప్రదేశానికి వెళ్ళినప్పుడు శీతలత అనుభవం అవుతుంది కదా! అలా అశాంతి పోయి శాంతి అనుభవమవుతుంది.



Created by Universal Document Converter

**05-03-2008**

విజ్ఞానశక్తి కూడా అతిలోకి వెళ్ళిపోతుంది. ఎప్పుడైతే మీ శాంతిశక్తి నిండుగా ఉంటుందో అప్పుడు విజ్ఞానశక్తి సమాప్తి అయిపోతుంది. శాంతిశక్తి యొక్క సంకల్పం చేయగానే వాయుమండలంలో శాంతి అనుభవం అవ్వాలి.

**18-03-2008**

నిస్వార్థంగా మరియు బేహద్ వృత్తి ద్వారా సేవ చేస్తే పుణ్యఖాతా జమ అయిపోతుంది.

**15-12-2008**

299 సమయం కొద్దిగా ఉంది మరియు అతిలోకి వెళ్ళిపోతుంది కదా, అప్పుడు వైరాగ్యం వచ్చేస్తుంది, వైరాగ్య సమయంలో దానంతట అదే పురుషార్థం యొక్క వేగం పెరుగుతుంది అని అనుకుంటున్నారు కొంతమంది పిల్లలు. కానీ బాప్‌దాదా చెప్పారు కదా - చాలా సమయం యొక్క పురుషార్థం ఉండాలి. ఒకవేళ కొద్ది సమయమే పురుషార్థం ఉంటే ప్రాలబ్ధం కూడా కొద్ది సమయమే లభిస్తుంది. 21 జన్మల ప్రాలబ్ధం తయారవ్వదు. బాప్‌దాదా చెప్పిన మూడు మాటలు సదా జ్ఞాపకం ఉంచుకోండి. (1) అకస్మాత్తు (2) ఎవరెడీ (3) చాలాకాలం యొక్క అభ్యాసం. ఈ మూడు మాటలు సదా బుద్ధిలో ఉంచుకోండి. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా అంతిమ సమయం రావచ్చు. చూడండి ఎంతమంది బ్రాహ్మణాత్మలు శరీరాన్ని వదిలేస్తున్నారు. వీరికి తెలుసా ఏమిటి? అందువలనే చాలా సమయం యొక్క పురుషార్థం ద్వారా పూర్తిగా 21 జన్మల వారసత్వం పొందవలసిందే! ఈ తీవ్ర పురుషార్థాన్ని స్మృతిలో ఉంచుకోండి. మొదటి నంబర్, మొదటి జన్మ, మీ రాజ్యం యొక్క స్మృతి ఉంచుకోండి.

**15-12-2008**

ఆదిలో శివబాబా బ్రహ్మలో ప్రవేశించిన తర్వాత, ఇంట్లో కూర్చుని ఉండగానే కొంతమందికి సాక్షాత్కారాలు జరిగాయి. కొంతమందికి ఫలానా స్థానానికి వెళ్ళండి అనే మాటలు వినిపించేవి. కొంతమందికి ప్రేరణ వచ్చి వెళ్ళి వినేవారు. ఆదిలో ఏదైతే జరిగిందో తిరిగి అదే అంతిమంలో జరుగుతుంది. కాబట్టి మనసా సేవను తీవ్రంగా పెంచుకోండి, తీవ్రతరం చేయండి.

**31-12-2008**

300 కొంతమంది అక్కయ్యలు అన్నయ్యలు కొన్ని సంఘటనలలో ఆవేశపూరితంగా మాట్లాడకపోతే వీరు అర్థం చేసుకోవడం లేదు, వారు మారరు అంటారు. మొదట మీరు వారు మారరు అనే భావన (శాపం) యొక్క సంకల్ప తరంగాలు మీ వాక్కు కంటే ముందుగానే వారికి చేరిపోతాయి. వాస్తవానికి మీరు శాపం ఇచ్చిన కారణంగా వారు మారరు. తద్వారా వారు శాపగ్రస్తులుగా అవుతున్నారు. కావున సంకల్పంలో ఏ ఆత్మపట్ల అసహ్య భావన, వ్యతిరేక భావన గానీ ఉండకూడదు. మురికి ఉన్న వారి హృదయంలో శివబాబా ఉండరు. మనస్ఫూర్వకమైన స్నేహం లేకపోతే ఫలం రాదు.



Created by Universal Document Converter

## ---2009---

**09-03-2009**

**301** అమృతవేళ అడ్వాన్సుపార్టీ ఆత్మలు సూక్ష్మవతనంలోకి పిలువబడతారు. అప్పుడు ఆ ఆత్మలు ఫరిస్తా శరీరంతో విశ్వసేవ చేస్తారు.

**25-10-2009**

**302** ప్రతీరోజు రాత్రి మీ రోజంతటి చార్ట్ చెప్పి తర్వాత మీ బుద్ధిని ఖాళీ చేసుకుని నిద్రించటం ద్వారా నిద్ర కూడా బాగా వస్తుంది మరియు రోజూ సమాచారాన్ని ఇవ్వటం ద్వారా మరుసటి రోజు, బాబాకి నేను నా గురించి చెప్పాను అనే స్మృతి సహయోగాన్నిస్తుంది. ధర్మరాజుపురికి వెళ్ళవలసిన అవసరం లేదు.

**15-11-2009**

**303** సమయప్రమాణంగా ముమ్ముందు పరిస్థితులు మరింత ప్రమాదకరం అయిపోతాయి. అందువలన బాప్‌దాదాకి ఉన్న సంకల్పం ఏమిటంటే ఏ గ్రామం నుండి అయినా, ఏ చోట నుండి అయినా నింద రాకూడదు. మన తండ్రి వచ్చేశారు, కానీ మాకు సందేశం ఇవ్వలేదు అని. ఏ మూల కూడా సందేశం అందకుండా మిగిలిపోకూడదు. దీనిలో మీ పురుషార్థం కూడా బాగుంటుంది మరియు ఆత్మల కళ్యాణం కూడా జరుగుతుంది.

**15- 12-2009**

**304** ప్రతీ జ్ఞానీ ఆత్మలో మూడు నిశ్చయాలు ఉండాలి. (1) డ్రామాపై నిశ్చయం అనగా డ్రామాలో ఏది జరిగినా ప్రతీ కల్పం జరిగిందే జరుగుతుంది అని నిశ్చయం పెట్టుకోవాలి. (2) పరివారంపై నిశ్చయం అనగా పరివారం మధ్యలో అనేక స్వభావ సంస్కారాలు వస్తుంటాయి. సాక్షి స్థితిలో చూస్తూ స్నేహంతో అందరూ కలసి సేవలో పురుషార్థంలో ముందుకు సాగిపోవాలి. ఎందుకంటే డ్రామాలో కొందరికి విశ్వమహారాజు పాత్ర, కొందరికి ప్రజా పదవి, కొందరికి దాస-దాసీల పదవి ఉంటుంది. కావున ఏ ఆత్మ భవిష్యత్తులో ఏ పదవి పొందుతుందో పరిశీలించి, దయా హృదయంతో సంస్కారాలు కలుపుకుంటూ, మనస్ఫూర్వక స్నేహాన్ని ఇస్తూ ముందుకు సాగిపోవాలి. ఎందుకంటే తండ్రి శివబాబా వస్తూనే పరివారాన్ని సమకూర్చారు. ధర్మపితలైతే ధర్మాన్ని స్థాపన చేస్తారు కానీ, రాజ్యాన్ని స్థాపన చేయలేరు. పరమపిత శివపరమాత్మ మనకు ధర్మాన్ని, రాజ్యాన్ని స్థాపన చేసి మనకు బహుమతిగా ఇస్తున్నారు. (3) శివబాబాపై నిశ్చయం అనగా శివబాబా ఎలాంటివారు, పిల్లలకు ఎటువంటి అవినాశి ప్రాప్తులను, శక్తులను, భాగ్యాన్ని ఇస్తున్నారో గ్రహించి, శివబాబాపై అంకుతిత, అంగదుని సమాన నిశ్చయం ఉంచుకోవాలి.

## ---2010---

**30-01-2010**

**305** ఏ విషయంలోనైనా ప్రేమ ఉంటే శ్రమ అనిపించదు. వర్తమాన సమయంలో భూకంపాలు,



Created by Universal Document Converter

అక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటికారణంగా లక్షలాది ఆత్మలు శరీరాలను వదిలివేస్తున్నాయి. కావున, జ్ఞానీ ఆత్మలు ప్రతీరోజు అంతిమరోజుగా బావించి, పురుషార్థం యొక్క తీవ్రతను పెంచుకోవాలి.

306 బ్రాహ్మణ పరివారంలో ఎవరైనా అన్నయ్య లేదా అక్కయ్య కొద్దిగా అమాయకంగా ఉన్నారు, పురుషార్థంలో బలహీనంగా ఉన్నారనుకోండి లేదా ఏదైనా సంస్కారానికి వశమై ఉన్నారు. మీరు అటువంటి ఆత్మకి ఉత్సాహ ఉల్లాసాలు ఇచ్చారు, సహయోగం ఇచ్చారు, స్నేహం ఇచ్చారనుకోండి అ సేవ యొక్క పుణ్యం మీకు జమా అవుతుంది. పడిపోయినవారిని లేవనెత్తటం పుణ్యం అని అంటారు. సంబంధ సంప్రదింపుల్లో కూడా సేవ చేయటం సత్యమైన సేవాధారి యొక్క కర్తవ్యం. పిల్లల స్వభావ సంస్కారాలు ఎలావున్నా కానీ, వీరు ఇలాగే ఉంటారు, వీరు మారరు, వీరికి సేవ చేయటం వలన సమయం వ్యర్థం అని అనకూడదు. ఇది సూక్ష్మ అసహ్య భావన. సత్యమైన సేవాధారి పడిపోయే ఆత్మను కూడా లేవదీస్తుంది. వారి సంస్కారాలు బలహీనమైనవే అయినప్పటికీ, వారు ఎంత శక్తిశాలీ అంటే మీ శుభ భావనను కూడా తగ్గించేశారు. అప్పుడు వారు విజయం పొందారా లేక మీరు విజయం పొందారా? అని పరిశీలించుకోండి.

**15-03-2010**

307 ప్రతీరోజు నిద్ర నుండి లేవగానే కళ్ళు తెరుస్తూనే శివబాబాకు గుడ్‌మార్నింగ్ చెప్పండి. తిరిగి రాత్రి నిద్రకు ఉపక్రమిస్తూ శివబాబాకు గుడ్‌నైట్ చెప్పండి. అప్పుడు మొత్తం రోజంతా బాగుంటుంది.

## ---2011---

**18-01-2011**

308 మురళీపై ప్రతీ ఒక్కరికీ చాలా సంలగ్నత ఉండాలి. ఒక్కొక్క మహావాఖ్యం 2500 సం!!లు (సత్య, త్రేతా యుగాలు) మరియు 63 జన్మలకు (ద్వాపర కలియుగాలలో) ప్రాలబ్ధ జీవితాన్ని ప్రసాదిస్తుంది. కావున ఒక్క మహావాక్యం కూడా చదువుకోవటంలో కానీ, వినడంలో కానీ అర్థం చేసుకోవటంలో కానీ ఎటువంటి అశ్రద్ధ, లోపం ఉండకూడదు. బ్రహ్మాబాబా ఒక్కరోజు కూడా మురళీని వదలలేదు. ఏదొక కారణంగా, బొంబాయి వెళ్తున్నప్పుడు కూడా, మురళీ వ్రాసి, మమ్మాను చదువమని చెప్పేవారు. చివరకు ఆఖరు రోజున కూడా ఆరోగ్యం సరిగా లేనప్పటికీ, ఉదయం క్లాసు చేయనప్పటికీ, కానీ సాయంత్రం క్లాస్ చేసిన తర్వాత అవ్యక్తమయ్యారు. అంటే అంతిమ శ్వాస వదిలే సమయంలో కూడా మురళీపై ప్రేమ, సంలగ్నత కలిగివున్నారు.

**02-03-2011**

ద్వాపరయుగంలో మీ మొట్టమొదటి జన్మ సతోప్రధానంగా ఉంటుంది. అదేవిధంగా మీ భక్తులు కూడా మీ స్మృతిచిహ్నం యొక్క పూజ కూడా సతోప్రధానంగా ఉంటుంది. మీరు జన్మలు తీసుకుంటూ రజో, తమోలోనికి వచ్చినప్పుడు, వారి భక్తి యొక్క కార్యాలు కూడా అదేవిధంగా ఉంటాయి.



Created by Universal Document Converter

**13-04-2011**

309 మధువనంలో ఉండే ప్రతీ బిడ్డపై బాప్‌దాదాకి విశేష ప్రేమ ఉంటుంది. ఎందువలన? బాబా స్థాపన చేసిన యజ్ఞం యొక్క సేవలో స్వయాన్ని సమర్పితం చేసుకున్నారు. మధువనం వారికి (1) తమ పురుషార్థం యొక్క ఫలం లభిస్తూ వుంది మరియు (2) మధువనానికి వచ్చే బ్రాహ్మణులు లేదా క్రొత్త ఆత్మలకి సేవ చేస్తారు, యజ్ఞసేవ ఇది. సాధారణ సేవ కాదు కనుక ఆ యజ్ఞసేవకు కూడా అదనపు పుణ్యం లభిస్తుంది. ఏ మధువన నివాసి అయినా కానీ అమృతవేళ నుండి రాత్రి వరకు బాప్‌దాదా యొక్క శ్రీమతానుసారంగా నడిస్తే దానికి అదనపు పుణ్యం లభిస్తుంది. అది వారికి తెలిసినా తెలియకపోయినా, ఈ విషయంలో సోమరిగా ఉన్నా కానీ మధువన సేవ యొక్క పుణ్యం తప్పక లభిస్తుంది. మధువన నివాసి అవ్వటం సాధారణ విషయం కాదు. ఎవరు ఏ పని చేస్తున్నా కానీ, శుభ్రం చేయిస్తున్నా కానీ ఆ సాధారణ పని యొక్క పుణ్యం కూడా ఎక్కువే లభిస్తుంది. ఎందుకంటే స్వయంగా బాబా రచించిన యజ్ఞం కనుక. ఈ యజ్ఞం ద్వారానే మధువనంలో అందరికీ పరమాత్మ ప్రేమ ప్రాప్తిస్తుంది. అందువలన మధువనంలో తప్ప బాబా మరెక్కడా రారు. బాబా రావటం, కలుసుకోవటం అనే పాత్ర మధువనానికే నిర్ణయం అయి వుంది. బాప్‌దాదా వచ్చినప్పుడు మధువనంలో వాయుమండలం అవ్యక్తంగా మారిపోతుంది కదా! అదేవిధంగా ప్రతీ సేవాకేంద్రంలో ప్రతీ బిడ్డ అవ్యక్త వాయుమండలాన్ని తయారుచేసినప్పుడే విశ్వం యొక్క వాయుమండలంలో మార్పు వస్తుంది. కౌరవులు అక్షౌహిణి సైన్యం కలిగినవారు అయినప్పటికీ, పాండవులు ఐదుగురే. సంఖ్యాపరంగా తక్కువైనప్పటికీ పరమాత్మ తోడుతో, వాయుమండలాన్ని తయారుచేసిన కారణంగా, విజయం పాండవులకు లభించింది మరియు విశ్వంలో అధర్మం నశించింది.

## ---2012---

**05-03-2012**

విశ్వకళ్యాణంలో తనువు, మనస్సు, ధనం ఏ ఒక్కటి ఉపయోగించినా, స్వకళ్యాణం సహజంగా జరుగుతుంది.

**20-03-2012**

310 అమృతవేళ తప్పక లేవవలెను. ఎందుకంటే ప్రతీరోజుకు అమృతవేళ ఆది సమయం. దీని కారణంగా రోజంతా మాయనుండి రక్షించబడతారు. ఆ సమయంలో ముఖ్య పురుషార్థం అశరీరీ అభ్యాసం. రానున్న సమయంలో అంతిమ పరీక్షలో ఒక్క సెకను యొక్క అశరీరీ అభ్యాసమే మిమ్మల్ని పాస్-విత్-అనర్ చేస్తుంది.

**30-11-2012**

మీరు ఎలా వున్నా కానీ, శరీరఖాతా శరీరానికే తెలుసు. కానీ మీ మనస్సు సదా నిశ్చింతా చక్రవర్తిగా ఉండాలి. అప్పుడే శరీరానికి ఆరోగ్యం కలుగుతుంది.



Created by Universal Document Converter

## ---2013---

**18-01-2013**

ఎంతటి అనారోగ్యం అయినా కానీ శివబాబా గుర్తుంటే అనారోగ్యం తగ్గిపోతుంది. ఎంతెంత మీరు ప్రయత్నించి శివబాబా స్మృతిలో ఉంటారో అంతంత మీ అనారోగ్యం సగం లేదా ఇంకా ఎక్కువే తగ్గిపోతుంది.

311 మీరు ఏ స్థానంలో ఉన్నా (అనగా గృహస్థిగా ఉన్నా) నిమిత్తంగా అయ్యి యజ్ఞాన్ని నడిపిస్తే శివబాబా నుండి విశేషమైన స్పెషల్ ఆశీర్వాదాలు లభిస్తాయి.

**03-03-2013**

312 నా బాబా అనే వజ్రం వంటి మాటను అందరూ గుర్తుంచుకోండి. ఏమి జరిగినా కానీ నా బాబా, నా మధురమైన బాబా, నా ప్రియమైన బాబా అని గుర్తు వస్తే, దు:ఖాలన్నీ సుఖాలుగా మారిపోతాయి. వెంటనే మీ ముఖకవళికలు సంతోషంలోకి మారిపోతాయి. ఇతరులు కూడా ఆ సమయంలో మిమ్మల్ని చూసి సంతోషవంతులౌతారు. ఏవిధంగానైతే అకస్మాత్తుగా ప్రియమైన బంధువులు ఇంటికి వచ్చినప్పుడు, ఆశ్చర్యచకితులై ఆనందంతో ఆహ్వానిస్తాము కదా! అదేవిధంగా కష్టాలలో శివబాబా స్మృతి ద్వారా మీ మనస్సు ఆనందానుభూతితో పరవశిస్తుంది.

శివబాబా ఈ సమయంలో ఇదే కోరకుంటున్నారు – నా బాబా అనే అనుభవాన్ని ఇతరులకు కూడా చేయించండి. వారిని కూడా వారసత్వానికి అధికారిగా చేయండి. ఈనాటి ప్రపంచంలో దు:ఖం అశాంతి వ్యాపించి ఉన్నాయి. సుఖం మాత్రం అల్పకాలికంగా ఉంది. అటువంటి ఆత్మలకి సుఖశాంతులు కొంచెమైనా అనుభవం చేయించండి. శివపరమాత్మను కలుసుకునే వరదానం ఆ సమయానికే ఉంది. దేశంలోనైనా విదేశంలోనైనా ఏ ఆత్మ పరిచయం నుండి వంచితం కాకూడదు... అనే దయ మీ హృదయం నుండి రావాలి. మీ విశేష కార్యం ఇదే. ఏరకంగానైనా ఏ స్థానం పరిచయం అందకుండా వంచితం కాకూడదు. మా తండ్రి వచ్చేశారు మాకు తెలియదు అనే నింద రాకూడదు. మీ చుట్టుప్రక్కల గ్రామాలు పరిచయం అందిందా లేదా పరిశీలించుకోండి. భాగ్యం అనేది ఎవరిది వారిదే. కానీ సందేశం ఇవ్వటం భాగ్యశాలి ఆత్మలైన మీ కర్తవ్యం. ఎక్కడైనా ఎవరైనా సేవ చేయకపోతే అక్కడ బాబా సందేశం ఇవ్వటం మీ కర్తవ్యం. చిన్న చిన్న ఊళ్ళ వాళ్ళు కూడా మిమ్మల్ని నిందించకూడదు. ఎవరొకరిని పంపించి కార్యం పూర్తి చేయండి. ఎందుకంటే సమయం అనేది అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. ఒకవేళ మీ స్థానంలో చేయవలసిన సేవ ఏదీ లేదనుకోండి మీ తోటి స్థానాల వారు ఉంటారు కదా వారికి చెప్పి వారిని నిమిత్తం చేయండి. ఇది చిన్న సందు, వీరు సామాన్య ప్రజలు అనకండి ఎందుకంటే వారు కూడా బాబాకి పిల్లలే కదా! ప్రతీ ఒక్కరు చూసుకోవాలి – మీ ఏరియాలో మాకు సందేశం లభించలేదు అనేవారు ఎవరూ మిగలలేదు కదా! అని. ఎందుకంటే కొంతమంది పిల్లలు తమ దగ్గర స్థానాల భాద్యతను



Created by Universal Document Converter

కూడా పూర్తి చేయలేదు. సేవతో పాటు మరో సూచన ఏమిటంటే స్వయాన్ని సంపన్నం చేసుకునేటందుకు అంతరంగిక శక్తి కావాలి. అకస్మాత్తుగా ఏదైనా జరిగితే ఎదుర్కోవాలంటే ఈ శక్తి అవసరం. కనుక తీవ్ర పురుషార్థం చేయాలి. అకస్మాత్తుగా ఏదైనా జరిగితే, అలజడి జరిగితే స్వయాన్ని రక్షించుకునేటంత మరియు వాయుమండలంలో ప్రభావం వేసేటంత ఇతరులకు కూడా సహాయకారులు అయ్యేటంత శక్తి నాలో ఉందా అని పరిశీలించుకోండి. కనుక స్వయం మరియు సేవ రెండింటి సమానత అవసరం.

## కొన్ని ముఖ్య పాయింట్లు
## ముఖ్యమైన అవ్యక్తవాణి

ఏ పతిత ఆత్మ యొక్క ప్రభావం మీ మీద పడకూడదు.
ఏ ఆత్మ పట్ల అయినా దయా భావన ఉంటే ఎవరినీ తిరస్కరించరు. ఎవరి చేత తిరస్కరించపబడరు. దయాద్రహృదయులు అయ్యే చోట అహంకారులు కాకూడదు. దేశానికి సేవాధారి కావాలి. కానీ ఏ ఆత్మ నుంచి సేవ తీసుకోకూడదు. నేనింత చేశాను. ఇంత గౌరవం ఇంత పేరు కావాలని సంకల్పం ఉన్నా కానీ ఇది కూడా తీసుకునే సంకల్పంలో జమ అయిపోతుంది. దాత పిల్లలైన మీరు ఈ తీసుకునే సంకల్పం ఉన్నా కానీ దాత కానట్లే. ఈ తీసుకోవడం ఇచ్చేవారికి శోభించదు. దీనినే బేహద్ వైరాగ్య వృత్తి అంటారు. అప్పుడే దేశ పదవి నుంచి బేహద్ మహారాజ పదవి పొందుతారు. అల్పకాలిక ప్రాప్తుల వెనుక పడకండి. అల్పకాలిక ప్రాప్తులు సదా కాలిక ప్రాప్తులను సమాప్తి చేస్తాయి.

తపస్సు యొక్క అర్థం. ధృఢ సంకల్పం ద్వారా ఏ కార్యమైనా చేయాలి ఎక్కడ యథార్థ సేవా భావం ఉంటుందో అక్కడ తపస్యా భావం వేరుగా ఉండదు. త్యాగం, తపస్యా, సేవ ఈ మూడు కలిసిన రూపమే సత్యమైన సేవ. ఏ సేవలో త్యాగము. తపస్సు ఉండదో అది నామధారి సేవ. దీని ఫలం చాలా అల్పకాలికంగా ఉంటుంది. అది అల్పకాలికంలో సమాప్తి అయిపోతుంది. అల్పకాలిక ప్రభావం అనగా ఇతరులు వీరు చాలా మంచి ఉపన్యాసం చెప్పారు. వీరు చాలా మంచిగా కోర్సు చెప్పారు. ఇలా మంచిగా అనడం కూడా అల్పకాలిక ఫలం. అనుభూతి చేయించడం అంటే బాబాతో సంబంధం జోడించి శక్తిశాలిగా చేయాలి. ఇదే సత్యమైన సేవ. ఇది సదాకాలిక ఫలితాన్ని ఇస్తుంది.



Created by Universal Document Converter

**అకస్మాత్తు కంటే ముందుగా సంసిద్ధంగా ఉండి స్వయాన్ని శక్తిశాలిగా తయారుచేస్కోండి, సంతోషవంతంగా ఉంటూ సంతుష్టత యొక్క వాయుమండలాన్ని తయారుచేయండి, వెనువెంట ప్రతీ చోట సందేశాన్ని ఇచ్చే కార్యాన్ని పూర్తి చేయండి, ఇప్పుడు ఎవరి నింద మిగలకూడదు....31-1-14**

ఈనాటి ఈ సభ స్నేహి మరియు స్మృతి స్వరూపం యొక్క స్థితిలో స్థితులై కనిపిస్తున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సులో విశ్వ కళ్యాణం యొక్క ఉత్సాహ ఉల్లాసాలు నిండి ఉన్నాయి. ఎదురుగా ఉన్నా కానీ, దూరంగా ఉన్నా కానీ మొత్తం బ్రాహ్మణ పరివారం అందరి మనస్సులో స్నేహం నిండి ఉంది. ఇది ఆత్మ మరియు పరమాత్మల కలయిక యొక్క స్నేహం, ఇది చాలా అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరినీ సమర్ధ స్వరూపంలో చూస్తున్నారు. ఎక్కడ సమర్ధం ఉంటుందో అక్కడ వ్యర్ధం స్వతహాగానే సమాప్తమవుతుంది. సమర్ధ తండ్రి మరియు సమర్ధ పిల్లలు, ఇది సమర్ధమైన ఆత్మ మరియు పరమాత్మల మిలనం, ఇది అతి ప్రియమైనది మరియు అతీతమైనది. ఈ మిలనం (కలయిక) కేవలం సంగమయుగంలోనే జరుగుతుంది. పరమాత్మ మరియు ఆత్మల యొక్క ఈ సాకార మిలనం కోట్లలో కొద్దిమంది ఆత్మలకే అనుభవమౌతుంది. పరమాత్మ మరియు ఆత్మల యొక్క ఈ మిలనం కల్పమంతటిలో ఇప్పుడే సంగమయుగంలోనే జరుగుతుంది. సౌభాగ్యశాలియే కాదు, పదమాపద భాగ్యశాలి ఆత్మలైన మీరు ఎదురుగా కలుసుకుంటున్నారు. ఈ సమయంలోనే అందరి మనస్సులకు ఈ మిలనం యొక్క భాగ్యం ప్రాప్తిస్తుంది. అందరి మనస్సులో నా బాబా, నా అనే అధికారం ఉంది.

బాప్‌దాదా ఈ సమయంలో ఇదే కోరుకుంటున్నారు - " నా బాబా " అనే అనుభవాన్ని ఇతరులకు కూడా చేయించండి, వారిని కూడా వారసత్వానికి అధికారులుగా చేయండి. ఈనాటి ప్రపంచంలో దు:ఖం అశాంతి వ్యాపించి ఉన్నాయి. సుఖం అల్పకాలికంగా ఉంది. అటువంటి ఆత్మలకు సదాకాలిక సుఖ శాంతులను కొంచెమైనా అనుభవం చేయించండి. ఎందుకంటే ఈ సమయంలోనే



Created by Universal Document Converter

అనుభవం చేయించగలరు. ఆత్మలు పరమాత్మను కలుసుకునే వరదానం ఈ సమయానికే ఉంది. కల్పమంతటిలో ఆత్మ పరమాత్మల కలయిక, పరిచయం, సంబంధం, వారసత్వం ఈ సమయంలోనే ప్రాప్తిస్తాయి. కనుక ఇప్పుడు పిల్లలైన మీ ప్రతీ ఒక్కరికీ, మీరు అధికారులు కనుక ఆ ఆత్మలపై అనగా దేశంలోనైనా, విదేశంలోనైనా ఏ ఆత్మ వంచితం కాకూడదు అనే దయ మీకు సదా రావాలి. మీ విశేష కార్యం ఇదే - ఏ రకంగానైనా ఏ స్థానం పరిచయం అందకుండా వంచితం కాకూడదు, వారి నుండి నింద రాకూడదు. సేవ అయితే నలువైపుల చేస్తున్నారు కానీ మీ చుట్టుప్రక్కల ఏ స్థానం మిగిలకూడదు. మా తండ్రి వచ్చారు కానీ మాకు తెలియలేదు అనే నింద రాకూడదు. ఈ ఖాధ్యత నిమిత్త పిల్లలైన మీదే. ఎంత వీలైతే అంత సందేశాన్ని తప్పక ఇవ్వండి. ఏ స్థానం మిగిలిపోయింది అనేది వ్రాయండి. మాకు తెలయలేదు అనే నింద రాకూడదు. తెలియజేయటం మీ కర్తవ్యం, తెలుసుకున్నా తెలుసుకోకపోయినా అది వారిది. ప్రతీ ఒక్కరు మీ చుట్టుప్రక్కల స్థానాలను పరిశీలించండి ఏ గ్రామం అయినా సందేశం అందకుండా మిగిలిందా? భాగ్యం అనేది ఎవరిది వారిది కానీ సందేశమివ్వటం భాగ్యశాలి ఆత్మలైన మీ కర్తవ్యం. ప్రతీ ఒక్కరు మీ స్థానాన్ని లేదా చుట్టుప్రక్కల స్థానాలను పరిశీలించండి మీ స్థానం నుండి, తెలియలేదు అనే నింద రాకూడదు. చిన్న గ్రామం అయినా, పెద్ద గ్రామం అయినా, పట్టణం అయినా కానీ సందేశం ఇవ్వటం భాగ్యవంత ఆత్మలైన మీ కర్తవ్యం. మా చుట్టుప్రక్కల స్థానాలన్నింటికీ సందేశం అందిందా అని పరిశీలించండి. ఏ స్థానం నుండి నింద రాకూడదు. మా తండ్రి వచ్చారు కానీ మా తెలియజేయలేదు అని వారు అనకూడదు. పరిశీలించుకుంటున్నారు, బాప్‌దాదా చూస్తున్నారు అయినా కానీ మరలా మీ మీ స్థానాలలో ఎంత చేయగలిగితే అంత చేయండి. ఎక్కడైనా ఎవరూ చేయకపోతే అక్కడ సందేశం ఇవ్వటం మీ కర్తవ్యం. చిన్న ఊరు అయినా కానీ మీరు ఉండే చోటుకి దగ్గర అయితే దానిని మీరు వ్రాసుకుని ఆ ఊరుకి సందేశం ఇవ్వండి. చిన్న చిన్న ఊరి వారు కూడా మిమ్మల్ని నిందించవచ్చు. మా తండ్రి వచ్చారు మాకు తెలిసింది అనాలి. మా తండ్రి అని అనాలి ఎందుకంటే అందరికీ తండ్రి కదా! మీరు మాకు ఎందుకు చెప్పలేదు అంటారు. అందువలన పరిశీలించుకోండి



Created by Universal Document Converter

- మా స్థానం యొక్క నలువైపుల సందేశం అందిందా? అప్పుడిక మీ భాద్యత పూర్తవుతుంది. చిన్న ఊరు అని అనకండి ఎందుకంటే ఆ స్థానంలో ఉన్నవారు కూడా పిల్లలే కదా! ఎవరినైనా పంపించి తక్కువలో తక్కువ, మనందరి తండ్రి వచ్చేశారు అనేది అయినా వారికి తెలియాలి. ఏ కార్యక్రమం ద్వారానైనా మీ స్థానం అంతటినీ పూర్తి చేయండి. చిన్న ఊరే అయితే ఎవరినైనా పంపించి చేయించండి అంతే కానీ వంచితంగా మాత్రం మిగలకూడదు ఎందుకంటే సమయం అనేది అకస్మాత్తుగా రానున్నది, చెప్పి రాదు. మీ నలువైపుల సందేశం ఇచ్చే కర్తవ్యం తప్పకుండా చేయండి. ఒకవేళ మీ స్థానంలో చేయాల్సిన సేవ ఏమీ లేదనుకోండి మీ తోటి స్థానాల వారు ఉంటారు కదా వారికి చెప్పి వారిని నిమిత్తం చేయండి. ఏ ఆత్మ మిగలకూడదు. సందేశం లభించాలి, ఆ తర్వాత వారి భాగ్యం. కనుక ప్రతీ ఒక్కరు మీ స్థానాలను చూస్కోండి. ఇది చిన్న సందు, వీరు సామాన్య ప్రజలు అనకండి ఎందుకంటే వారు కూడా పిల్లలే కదా తండ్రి వచ్చారు అనేది వారికి కూడా తెలియాలి కదా! మీరు ఏ రకంగానైనా చేయండి కానీ మాకు తెలియలేదు అని మాత్రం అనకూడదు. ఇది మీ యొక్క భాద్యత ఎందుకంటే ఎలాంటి పరిస్థితులైనా ఏ సమయంలోనైనా రావచ్చు. మీ భాద్యతను మీరు పూర్తి చేయండి. ఎవరినైనా పంపించండి కానీ నింద రాకూడదు. మాకు తెలియదు అనకూడదు. ఎందుకంటే అకస్మాత్తుగా ఎలాంటి గొడవలైనా మొదలవుతాయి. కనుక మీ భాద్యతానుసారంగా మీ చుట్టుప్రక్కల గ్రామాలేవో చూసుకుని ఏవీ మిగిలిపోలేదు కదా అని చూడండి. ఒకవేళ ఇతరుల స్థానం అయితే వారిని సంప్రదించండి. సంప్రదించకుండా చేయకండి. సంప్రదించండి మరియు పూర్తి చేయండి. ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా కాగలదు. కనుక ఈరోజు బాప్‌దాదా దేశి, విదేశీ పిల్లలందరికీ సూచన ఇస్తున్నారు మీ స్థానాన్ని పరిశీలించుకోండి పెద్దవారిని సంప్రదించి వారి ద్వారా చేయించండి అంతే కానీ మిగలకూడదు. మీటింగ్ పెట్టుకుంటున్నారు కదా! దాంట్లో ఒకరికొకరు సలహాలు ఇచ్చిపుచ్చుకోవచ్చు. సమయం అనేది అకస్మాత్తుగా రానున్నదని బాప్‌దాదా చెప్తున్నారు కనుక చేస్తాం, అయిపోతుంది ఇలా అనకండి. ఇలాంటి సంస్కారం కొందరికి ఉంటుంది కానీ ఏ స్థానం మిగలకూడదు. బాప్‌దాదా అందరికీ ఇదే



Created by Universal Document Converter

సూచన ఇస్తున్నారు. మీ స్థానాన్ని పరిశీలించుకోండి. ఒకవేళ ఇతరులు ఎవరైనా చేయాలి అనుకుంటున్నట్లయితే వారిచేత కూడా చేయించండి ఎందుకంటే సమయంపై ఎలాంటి నమ్మకం లేదు. చిన్న చిన్న విషయాలు అకస్మాత్తుగా జరిగిపోతాయి. మీరు మీ స్థానాన్ని చూస్కోండి. చుట్టుప్రక్కల ఎంత ఏరియా మీకు ఉందో ఆ ఏరియా సందేశం అందకుండా లేదు కదా! నింద రాదు కదా!

ఇక మీరందరు బాబాకి గారాభమైన పిల్లలు, బాబా వారిగా అయ్యారు కదా కనుక ఎంతో గారాభమైనవారు. గారాల పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఓహో పిల్లలూ! ఓహో!! పురుషార్థంలో అలసిపోకూడదు, ఏవొక చిన్న పెద్ద విషయాలు వస్తుంటాయి, ఎవరొకరి సహాయం తీస్కోండి. ఎవరి సహాయం తీసుకోకూడదు అనుకుంటే యోగబలంతో పరిశీలించుకుని దానికి ఏదొక సహాయోగాన్ని వెతకండి.

ప్రతీ ఒక్కరు చూస్కోవాలి మా ఏరియాలో మాకు సందేశం లభించలేదు అని ఎవరూ మిగలలేదు కదా! మీరనుకుంటున్నారు, ఈరోజు బాప్‌దాదా ఇలా ఎందుకు చెప్తున్నారు? అని. ఎందుకంటే బాప్‌దాదా చూశారు, కొంతమంది పిల్లలు తమ దగ్గర స్థానాల భాద్యత కూడా పూర్తి చేయలేదు. అందువలన బాప్‌దాదా సూచన ఇస్తున్నారు కారణంగానైనా, అకారణంగానైనా ఎవరి స్థానాలు అయినా మిగిలిపోతే దానికి పరిష్కారం ఆలోచించి సందేశం తప్పక ఇవ్వండి. ఈరోజు బాప్‌దాదా సూచన ఇస్తున్నారు – ఏ నింద రాకూడదు, మీరు చూస్తారు, వారి స్థానాన్ని పరిశీలిస్తారు, వారితో పురుషార్థం చేయిస్తారు, దీనికి కూడా సమయం పడుతుంది కదా! కనుక ఇప్పుడు మీ మీ స్థానాలను పరిశీలించండి. ఒకవేళ సేవ చేసేవారి సహాయం కావాలంటే మీ జోన్ వారికి చెప్పండి, వారు సహాయం చేస్తారు. కనుక ఈరోజు బాప్‌దాదా సేవా సూచన ఇస్తున్నారు. సేవతో పాటు మరో సూచన ఏమిటి? స్వయాన్ని సంపన్నం చేసుకునేటందుకు. స్వయాన్ని చూసుకునే తీరిక లేనంతగా సేవలో బిజీ అయిపోకండి. స్వయాన్ని చూసుకోండి మరియు సమయాన్ని కూడా చూడండి. ఇక అందరూ సంతోషచక్రవర్తులుగా ఉంటున్నారా? ఒకవేళ సంతోషంగా లేనట్లయితే మీకు ఎవరిపై నమ్మకం ఉందో, భావన ఉందో వారి నుండి సహయోగం తీస్కోండి ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు, చిన్న చిన్న విషయాలు ఏ సమయంలోనైనా వస్తాయి అందువలన స్వయాన్ని సంసిద్ధంగా ఉంచుకోవాలి, ఇది



Created by Universal Document Converter

మీ భాధ్యత. ఎవరు ఎంత చెప్పినా కానీ స్వయాన్ని స్వయం సంసిద్ధులుగా చేసుకోవాలి.

ఈరోజు బాప్‌దాదా సేవ మరియు స్వయం రెండింటిలో ఎవరెడీగా చేసేటందుకు సూచన ఇస్తున్నారు. ప్రతీ స్థానంలో సంతుష్టత యొక్క వాయుమండలం ఉండాలి. ఒకవేళ అసంతుష్టంగా ఉంటే ఎవరి సహయోగం ద్వారానైనా, ఎందుకంటే అవ్వటానికి అవి చిన్న చిన్నవే అయినా లేదా పెద్దవి అయినా కానీ తప్పకుండా స్వయం శక్తిశాలిగా అవ్వాలి. ఈరోజు బాప్‌దాదా ఈ విషయం గురించి సూచన ఇస్తున్నారు – అకస్మాత్తు కోసం తయారుగా ఉండండి. ఇలాగని నాకు తెలియదు అనకండి మరలా, జరగవలసిందే, అకస్మాత్తుగా జరుగుతుంది. మీరందరు మనస్సుతో తేలిక అయిపోయినప్పుడు అవుతుంది అందువలన బాప్‌దాదా సైగ చేస్తున్నారు – మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. బాబా కోరుకున్నవిధంగా బాబా సమానంగా, తెలుసుకోవటంలో అయితే అందరు తెలివైనవారు, బాబా కోరుకున్నవిధంగా మనసా – వాచా – కర్మణా, సంబంధ సంప్రదింపులు ఈ అన్ని విషయాలలో ఎలాంటి స్థితి ఉండాలంటే, ఒకవేళ అకస్మాత్తుగా ఏదైనా జరిగినా కానీ ఎదుర్కోగలరా? ఆంతరంగిక శక్తి కావాలి, ఆత్మ సదా ధ్యాసలో ఉండాలి, తీవ్ర పురుషార్థిగా ఉండాలి. స్వ పరివర్తన అవ్వటంలో మరియు నలువైపుల పరివర్తనలో కూడా సహయోగి అవ్వటంలో రెండింటిలో పరిశీలించుకోవాలి.

ఇక అందరు ఓ.కె. కదా, చేయి ఎత్తండి. ఓ.కె., ఓ.కె., ఓ.కె. కదా? మంచిది బాప్‌దాదా ముందువారి చేతులను చూస్తున్నారు, వెనుక ఉన్న వారివి కనిపించటం లేదు, ఇప్పుడు వెనుక ఉన్నవారు ఎత్తండి. మంచిది – అందరికీ చాలా చాలా బాప్‌దాదా యొక్క దయ మరియు ప్రేమ సహిత ప్రియస్మృతులు, స్వీకరించండి. మాకు బాబా ప్రేమ తెలియదు అనుకునేవారు ఎవరూ లేరు, ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? లేరు కదా, తెలుసు కదా. పరమాత్మ ప్రేమ ఎలా ఉంటుందో, తెలుసా మీకు! తెలుసు అనేవారు చేతులెత్తండి. అందరు ఎత్తుతున్నారు ఇంకా పైకి ఎత్తండి. దించండి. చూడండి, బాప్‌దాదా చూశారు, చేతులైతే ఎక్కువ మంది ఎత్తుతున్నారు, మధ్యలో కొందరు మిగిలిపోయారు కానీ చాలామంది ఎత్తారు. ఒకవేళ ఎవరికైనా లోపల ఏదైనా అనుకుంటుంటే, చేయి ఎత్తటంలో సిగ్గుగా అనిపిస్తే, ఏదైనా విఘ్నం ఉంటే లేదా లోపల ఏదైనా అలజడి ఉంటే మీ దాదీలకు లేదా మీకు ఎవరిపై నమ్మకం ఉందో వారికి, పెద్ద దాదీకి లేదా దాదీలలో ఎవరికైనా చెప్పండి. మీలో ఉంచుకోకండి.



Created by Universal Document Converter

ఏదొక విధంగా వైద్యం (పరిష్కారం) చేసుకుని వెళ్ళండి. ఎందుకంటే జరగాల్సింది అకస్మాత్తుగా జరుగుతుంది. ఆ సమయంలో పురుషార్ధం చేయలేరు. ఇప్పుడు చూస్కోండి, అకస్మాత్తుగా ఏదైనా జరిగితే, అలజడి జరిగితే స్వయాన్ని రక్షించుకునేటంత మరియు వాయుమండలంలో ప్రభావం వేసేటంత, ఇతరులకు కూడా సహాయకారులు అయ్యేటంత శక్తి ఉందా? ఇది పరిశీలించుకోవాలి. అర్ధమైంది కదా అందరికీ. అర్ధమైంది. చాలా తెలివైనవారు. బాప్‌దాదాకి మంచిగా అనిపిస్తుంది. ఇలా అనటం లేదు. తెలివైనవారే కానీ అప్పుడప్పుడు సమయానికి కాస్త సమయం తీసుకుంటున్నారు.

మంచిది, నలువైపుల ఉన్న పిల్లలకు దూరంలోని వారైనా మరియు దగ్గరలోని వారైనా తమపై తాము ధ్యాస పెట్టుకున్నవారికి చాలా చాలా శుభాకాంక్షలు. మోసపోకూడదు, ధ్యాస పెట్టండి, పెడుతున్నారు మరియు పెడుతూ ఉండండి. ఏదైనా సహాయం కావలసి వస్తే నిమిత్తమైన వారి నుండి తీసుకోగలరు. ఎవరి నుండి తీసుకోవాలి అని అనరు కదా, నిమిత్తమైన వారు తెలుసు కదా, దాదీలు ఉన్నారు కదా! దాదాలు (పెద్ద అన్నయ్యలు) ఉన్నారు, దాదీలు (పెద్ద అక్కయ్యలు) ఉన్నారు. ఏ పొరపాటు మీలో ఉంచుకోవద్దు, ఒకవేళ పొరపాటు జరిగినా కానీ బాప్‌దాదా ముందు మనస్సుతో పశ్చాత్తాపపడి దానిని సమాప్తి చేయండి. మీలో దాచుకోకండి. బాప్‌దాదా ప్రతీ ఒక్కరి ఖాతా చూస్తే ఎలా ఉండాలి? ఓ.కె. వెరీగుడ్. ఇలా ఉన్నారు కదా? మంచిది, దీనికి చేతులెత్తండి. చేతులైతే అందరు ఎత్తుతున్నారు. చూడండి, దాదీ రండి, చేతులు చూడండి. చేతులెత్తండి, అందరు ఇలా ఉన్నారా? అందరు బావున్నారు, అవును కదా! రండి దాదీ, దాదీని తీసుకురండి. ఈరోజు మోహినీ రాలేదా? మంచిది, వచ్చేశారు.



Created by Universal Document Converter

Created by Universal Document Converter